ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

fb.com/vaartha Digital


Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 63 పేజీలు: 12 వెల: 6.50

నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి

బావిలో విషవాయువు: 8మంది దుర్మరణం 9లో

## ప్రవాసాంధ్రుల కోసం 33 అంతస్తుల ఐకానిక్ భవనం




ఐకానిక్ భవనం నమూనా

### అమరావతిలో నిర్మాణానికి ప్రణాళిక

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయిలో నిలిపేందుకు ప్రభుత్వ అడుగులు ముందుకు వేస్తోంది. అందులో భాగంగాపరిపాలన నగరంలో ప్రవాసాంధ్రుల ఐకానిక్ భవన నిర్మాణంలో మొదటి దశకు ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ (ఆంధ్రప్రదేశ్ నాన్‌రెసిడెంట్ తెలుగు సొసైటీ ఐకాన్ టవర్) టెండర్లు పిలిచింది. టెండరు దాఖలుకు ఈ నెల 10వ తేదీ వరకు గడువిచ్చింది. రూ.600 కోట్ల వ్యయపుటంచనాతోఅమరావతిలో జగన్ పక్కనబెట్టిన ఒక్కో కీలకప్రాజెక్టు కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టాలెక్కుతోంది. 2014-19 మధ్య ఎన్ఆర్‌టీ ఐకాన్ భవనానికి నాటి సీఎం చంద్రబాబు శంకుస్థాపన కూడా చేశారు. ఐకాన్ భవనంలో ఫ్లాట్ల కొనుగోలుకు 104 మంది ప్రవాసాంధ్రులు 33కోట్ల రూపాయల డబ్బు కూడా చెల్లించారు. భవన నిర్మాణం వేగం పుంజుకుంటున్న దశలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అమరావతిపై కత్తిగట్టిన జగన్ APNRT భవనాన్నీ మూలన పడేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో న్యాయపరమైన సమస్యలన్నీ అధిగమించి ఈ భవన నిర్మాణానికి మార్గం సుగమం చేసింది. ఎన్ఆర్‌టీఐకాన్ పేరుతో ఐదెకరాల్లో నిర్మించే భారీ భవనానికి సంబంధించి ఫౌండేషన్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ టెండర్లు పిలిచింది. పోడియంతో కలిపి 36 అంతస్తుల ఎన్ఆర్‌టీ ఐకాన్ భవనాన్ని 3 దశల్లో నిర్మిస్తారు. మొదటి దశలో నిర్మించే ఫౌండేషన్‌కు ఇప్పుడు టెండర్లు పిలిచారు. తదుపరి బిల్డింగ్ సూపర్ స్ట్రక్చర్‌కు, ఆ తర్వాత బయటకు కనిపించే భాగానికి టెండర్లు పిలిచి నిర్మాణం చేపట్టనున్నారు. దాదాపురూ.600 కోట్ల అంచనా >>2

## ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు

**అమరావతి, ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100పడకల నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు స్థాపించేలా కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మొత్తం 175 నియోజకవర్గాలకుగాను 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయని, మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మాణం జరిగేలా త్వరితిగతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని, ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృత పరచాలని చెప్పారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. గ్రామీణ స్థాయి నుంచి వైద్య ఆరోగ్యసేవలను విస్తృతంగా పెంచుతామన్నారు. తరుణవ్యాధుల సమయంలో స్థానికంగా వైద్యసేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.



అవసరాన్ని బట్టి పిహెచ్‌సి, సిహెచ్‌సిలో వైద్యసేవలు

అమరావతిలో మెగా గ్లోబల్‌మెడిసిటీ ప్రాజెక్టు

కేన్సర్‌స్క్రీనింగ్ ప్రక్రియ మెరుగుపరచాలి


వైద్యఆరోగ్యశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

ఎక్కడా వైద్య సేవలు అందుబాటులో లేక రోగులు ఇబ్బంది పడ్డారనే సమస్య రాకూడదన్నారు. క్షేత్ర స్థాయిలోనే క్యాన్సర్ స్క్రీనింగ్ నుంచి కీలకమైన వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు. కీలకంగా ఆస్పత్రుల్లో అన్ని విభాగాల్లో వైద్యులు, పారా వైద్యసిబ్బంది అందుబాటులో ఉంచడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృత పరచాలని చెప్పారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూతో ఒక బాలిక మరణించిన సందర్భంలో వైద్యశాఖ అప్రమత్తం కావాలని, ఈ వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. **వర్చువల్ వైద్య సేవలు:** విద్యవైద్య రంగాలు తమ ప్రాధామ్యాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో >>2

## పట్టాల పంపిణీ తొలి అడుగు

### మంగళగిరిని అన్ని రంగాల్లో నం-1 చేస్తా: మంత్రి లోకేష్

**మంగళగిరి,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమే అని, అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్ పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో నీరుకొండ గ్రామం, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్లపట్టాలను మంత్రి లోకేష్ బట్టలు పెట్టి స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నీరుకొండకు చెందిన 99మంది, మంగళగిరి రత్నాల చెరువుకు చెందిన 199మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుంది. 2019లో మంగళగిరిలో పోటీచేయాలనే ఐడియా వచ్చిందన్నారు. నాకు పరిచయంలేని నియోజకవర్గం ఇది. 21రోజుల ముందునాకు మంగళగిరి టికెట్ ఇచ్చారని చెప్పారు. నేనేంటో మీకు తెలియదు, మీ సమస్యలేంటో నాకు అర్థంకాలేదు 2019ఎన్నికల్లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయా. దాంతో మరింతకసి పెరిగిందన్నారు. ఓడిపోయిన రెండోరోజు నుంచే కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడే నిశ్చయించుకున్నానని స్పష్టంచేశారు. ప్రతిపక్షంలో ఉన్నఐదేళ్లు మీకోసమే అహర్నిశలు కష్టపడ్డా. 26సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. **మంగళగిరి ప్రజలు చరిత్ర తిరగరాశారు:** 2024 ఎన్నికల సందర్భంగా రచ్చబండ నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నా. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఆనాడు ప్రజలు నన్ను కోరారు. మేం నివసిస్తున్న ఇళ్లకే పట్టాలు ఇవ్వాలని కోరారు. దూరంగా ఇస్తే పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడతామని తనకు చెప్పారు. 53వేల మెజార్టీతో నన్ను గెలిపించాలని అప్పుడు కోరా. ఎన్నికల సమయంలో సర్వేలు చేస్తారు. ఆ సర్వేల్లో కుప్పం, మంగళగిరిని చూస్తే మన మెజార్టీ తక్కువగా కనపడేది. నేను చంద్రబాబుతో పోటీ పడేందుకు ప్రయత్నిస్తా. ఇంతచేసినా తక్కువ మెజార్టీ ఏంటని అనుకున్నాం. ఎన్నికల తర్వాత కుటుంబ సభ్యులం బయట దేశానికి వెళ్లాం. అప్పుడు కుప్పం కంటే ఒక్కఓట్టైనా నాకు ఎక్కువగా వస్తుందని బాబుతో చెప్పా. కుర్రోళ్లు స్పీడ్ కాబట్టి అంత సీన్ లేదన్నారని, మంగళగిరి ప్రజలు చరిత్ర తిరగరాశారని సంతోషం వ్యక్తం చేశారు. గౌరవంగా బట్టలు పెట్టి, పసుపు, కుంకుమతో పట్టాలు ఇస్తానని చెప్పా, 3వేలు పట్టాలు ఇచ్చేందుకు 6 రోజులు పడుతోంది. ఇచ్చిన హామీ నిలబెట్టుకునేందుకే ఈ రోజు లోకేష్ మీ ముందుకు వచ్చాడు. మీరు ఏ బాధ్యత అయితే నాపై పెట్టారో ఆ బాధ్యతను నా భుజస్కంధాలపై మోస్తున్నా. మీరు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడేచెప్పా. అప్పుడే బాబుతో, పవనన్నతో పోరాడి నిధులు తెచ్చేందుకు బలమొస్తుందని చెప్పా. ఈ రోజు నాకు ఆబలం, శక్తిఇచ్చారు. అందుకే కేబినెట్‌లో మంగళగిరికి వంద పడకలఆసుపత్రి గురించి అడిగితే ఎవరూ కాదనలేదనీ >>2



శుక్రవారం మంగళగిరిలో లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న మంత్రి లోకేష్




శుక్రవారం బిమ్‌స్టెక్ దేశాల నేతలతో ప్రధాని మోదీ

## బిమ్‌స్టెక్ దేశాల్లో యుపిఐ అమలు

### ప్రధానిమోడీ పిలుపు

**బ్యాంకాక్,ఏప్రిల్ 4:** బిమ్‌స్టెక్‌సదస్సు కోసం థాయి లాండ్ పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ ఈదేశాల మధ్య చెల్లింపు వ్యవస్థలతో యుపిఐని అనుసంధానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ చర్యతో సభ్య దేశాల మధ్య వ్యాపారం వాణిజ్యం, పర్యాటకం కూడా అభివృద్ధిచెందుతాయన్నారు. అలాగే బిమ్‌స్టెక్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటుచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆరవ బిమ్‌స్టెక్ >>2

## 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లు

### ఎఎంసి ఛైర్మన్ పదవుల్లో టిడిపి-31, జనసేన-6, బిజెపి-1

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు కొనసాగుతోంది. అందులో భాగంగా 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఈ ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 31 టీడీపీ, 6 జనసేన, 1 బీజేపీ నేతలకు కేటాయించిందీ ప్రభుత్వం. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకోసం కసరత్తు జరుగుతోందని పేర్కొంది. నామినేట్ అయిన ఎఎంసీ ఛైర్మన్లల్లో తుని అక్కమరెడ్డి సత్యవెంకట సూర్యనారాయణ రెడ్డి, రాప్తాడుకు సుధాకర్ చౌదరి, పత్తిపాడు బడ్డి మణి, పెడన బిమిని అనంత లక్ష్మి(జెఎస్పీ), గుడివాడ చాత్రగడ్డ రవికుమార్, పొత్తూరు డిఎస్ గణేష్, దర్శి దారం నాగవేణి, పాయకరావుపేట దేవర సత్యనారాయణ, గన్నవరం గరికపాటి శివశంకర్(జెస్పీ) వేమూరు గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారి, పర్చూరు గుంజి వెంకటేశ్వరరావు, ఐపూర్ జరపాల రాములుబాయి, ఉండి జగ్గుతా నాగరాజు,(జెఎస్పీ) విజ యనగరం కర్రోతు వెంకట, పాలకోలేకు కోడివిజయభాస్కర్, ఆలమూరుకు కొత్తపల్లి >>2

## లైంగిక వేధింపులతో మహిళ ఆత్మహత్య




నాగాంజలి(ఫైల్)

**రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 4ప్రభాతవార్త:** లైంగిక వేదింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి పన్నిండు రోజులు మృత్యువుతో పోరాడి శుక్రవారం మరణించింది. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఆమె మరణంపై ఆసుపత్రి తీరుపట్ల విమర్శలు వస్తున్నాయి. రాజమహేంద్రవరం బొల్లినేని ఆసు పత్రిలో పని చేస్తున్న ఎంజిఎం దీపక్ ఉద్యోగి లైంగిక వేదింపులు తట్టుకోలేక గత నెలలో ఫార్మసీ విద్యార్థిని సూసైడ్‌నోట్ రాసి మత్తు ఇంజెక్షన్ తో ఆత్మహత్య ప్రయత్నంచేసింది. ఇది రాష్ట్రంలో సంచలనంగా మారింది. బాధితురాలు తల్లిదండ్రులు, >>2

## సచివాలయంలో అగ్నిప్రమాదం

### పూర్తిస్థాయి విచారణకు హోంమంత్రి అనిత ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. రెండో బ్లాక్ లో ఉన్న బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సచివాలయ సిబ్బంది వెంటనే ఫైర్ సేఫ్టీ, ఎస్పీఎఫ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన చేరుకున్న ఫైర్ సేఫ్టీ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. సచివాలయం అగ్ని ప్రమాద ఘటనపై తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేయాల్సిందిగా హోం మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు. అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న బ్యాటరీ, యూపీ ఎస్ రూంలో ఫైర్ అలారం లేకపోవడంపై హోం మంత్రి ఆరా తీశారు. సచివాలయంలో అన్ని బ్లాక్ లలో ఫైర్ అలారంలను తనిఖీ చేయాలని హోం మంత్రి సూచించారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లుగా ప్రాథమికంగా గుర్తించినట్లు అధికారులు వివరించారు. అగ్ని ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫైర్ అడిట్ చేయించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఫోరెన్సిక్ విభాగం కూడా ఈ ఆధారాలు సేకరిస్తుందన్నారు. సచివాలయంలోని రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పేషీలు ఉన్నాయి.




శుక్రవారం సచివాలయంలో అగ్ని ప్రమాద దృశ్యం

అగ్నిప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు 2లో

## బర్డ్‌ఫ్లూపై ఆందోళన అవసరం లేదు:సిఎం

**విజయవాడ, ఏప్రిల్ 4.ప్రభాతవార్తప్రతినిధి:** బర్డ్ ఫ్లూపై ప్రజలు ఆందోళన అవసరం లేదని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. నరసరావుపేటలో బర్డ్ ఫ్లూ వైరస్ (బీ5వి1) లక్షణాలతో ఇటీవల బాలిక మృతి చెందిన ఘటనపై అధ్యయనం కోసం రాష్ట్రానికి వచ్చిన ఐసీఎంఆర్(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. నరసరావుపేటలో పర్యటన అనంతరం తనను కలిసిన ఐసీఎంఆర్ బృందంతో బాలిక మృతికి గల కారణాలను చర్చించారు. బాలిక నుంచి సేకరించిన నమూనాలలో బీ5వి1 లక్షణాలు బయటపడినప్పటికీ, ఇతర అనారోగ్య కారణాలు కూడా బాలిక మృతి చెందడానికి దారితీశాయని బృందం సభ్యులు చెప్పారు. ఉడికించని మాంసంతినడం, చిన్నారి కావడంతో వ్యాధి నిరోధకశక్తి లేకపోవడం, లెప్టోస్పిరోసిస్(ఎలుకల విసర్జనవల్ల వ్యాపించే వ్యాధి), అపరిశుభ్ర వాతావరణం కూడా మృతికి కారణాలుగా తమ అధ్యయనంలో తేలిందన్నారు. ప్రస్తుతం ఆ పరిసర ప్రాంతంలో ఎలాంటి బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని, 8 బృందాలతో సర్వే చేపట్టామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. చిన్నారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్థానికుల నమూనాలు పరీక్షించామని ఎవరికీ బర్డ్ ఫ్లూ లక్ష ణాలు లేవని చెప్పారు. దీనిపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని చెప్పారు. >>2

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్‌బుకింగ్‌లు

### ప్రస్తుతం 26 జిల్లా కేంద్రాల్లో ఆరంభం, 296 సబ్ రిజస్ట్రార్ కార్యాలయాల్లో దశల వారీగా అమలు: మంత్రి అనగాని




శుక్రవారం సచివాలయంలో స్లాట్ బుకింగ్ అవగాహన కరప్రతాన్ని, పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, అధికారులు

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ సేవలను శుక్రవారం అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్‌స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా, రిజిస్ట్రేషన్స్ అండ్‌స్టాంప్స్ ఐజీ హరి నారాయణ, అడిషనల్ ఐజీ ఉదయ భాస్కర్, జాయింట్ ఐజీలు రవికుమార్, సరోజలతో కలిసి స్లాట్ బుకింగ్ అవగాహన కరప్రతాన్ని, పోస్టర్‌ను మంత్రి సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సులభతరంగా సేవలు అందించాలనే సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ >>2

5-4pg2exHMNWJQE.qxd:5-4pg2exHMNWJQE.qxd 01/01/01 9:48 AM Page 1





శుక్రవారం మంగళగిరిలో లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న మంత్రి లోకేష్

# పట్టాల పంపిణీ తొలి అడుగు

>> చెప్పారు. పార్కులు, చెరువులు అభివృద్ధి చేస్తున్నాం. కల్యాణ మండపాలు కడుతున్నాం. డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం కోసం భూగర్భ డ్రైనేజీ, నీరు, భూగర్భ గ్యాస్ అందిస్తాం. భూగర్భ కరెంట్ కూడా అందిస్తాం. మీరు పవిత్రమైన కార్యక్రమం కోసం వచ్చారు. దశాబ్దాలుగా అనేకమందికి శాశ్వత పట్టాల కోసం విజ్ఞాపనలు అందించారు. జిరాక్స్ ల కోసమే వేల రూపాయలు ఖర్చుపెట్టారు. ఎవరూ న్యాయం చేయలేదు. వేదికపై ఉన్న జనసేన, బీజేపీ, తెలుగుదేశం కలిసికట్టుగా మీ ఇంటికి వచ్చి కచ్చితమైన కొలతలు తీశారు. మీవద్ద నుంచి టీ కూడా తాగకుండా పారదర్శకంగా పట్టాలు అందజేస్తున్నాం. 3వేల కుటుంబాలకు వెయ్యి కోట్ల రూపాయల విలువైన పట్టాలు ఎన్డీయే ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. ఇది తొలిఅడుగు మాత్రమే. చరిత్ర రాసేం దుకు వచ్చా. మీ అందరి ఆశీస్సులతో అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. స్వచ్ఛ భారత్ లో మంగళగిరిని నెం.1గా చేయడమే నా లక్ష్యం స్వచ్ఛ మంగళగిరికోసం అధికారులు బాగా కష్టపడుతున్నారు. పూడిక, చెత్తను తొలగి స్తు న్నారు. 30రోజుల్లో వెయ్యిటన్నుల చెత్త బయటపడింది. స్వచ్ఛభారత్‌లో మంగళగిరిని నెం.1గా చేయ దమే నాలక్ష్యం. అధికారులు, ప్రజాప్రతినిధులుగా మేము కష్టపడతాం. ప్రతిరోజు చెత్త ఎత్తే కార్యక్రమం తీసుకుంటాం. పారిశుద్ధ్యకార్మికులు బాగా కష్టపడుతున్నారు. దయచేసి తిరిగి చెత్తవే యవద్దని కోరు తున్నా. చెత్తనురోడ్లపై వేయకుండా డస్ట్ బిన్‌లలో వేయాలని కోరుతున్నా. సంవత్సరం ఓపిక పడతా. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తా. రెండోఏడాది కర్రపట్టుకుని తిరుగుతత. ఎవరి ఇంటి ముందైనా చెత్త కన పడితే మిమ్మల్నేనిలదీస్తా. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.మనలో కూడా మార్పు రావాలి. నాపై పెద్దబాధ్యత పెట్టారు. ఎన్నో ఆశలతో నన్ను గెలిపిం చారు. మొదటి పదినెలల్లోనే శాశ్వతపట్టాలు అందిస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు, నేను వ్యక్తిగతంగా ఇచ్చి న హామీలు నెరవేరుస్తా. వందపడకల ఆసుపత్రిని కార్పోరేట్ స్థాయిలో నిర్మిస్తాం. అందుకు మీ అందరి సహకారాలుకావాలి. నేను ఎక్కడికి వెళ్లినా మంగళగిరి నా గుండెల్లో ఉంటుందని చెప్పారు.

# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్‌బుకింగ్‌లు

>> డిపార్ట్‌మెంట్ అధికారిక వెబ్ సైట్ లో స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏ రోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి కొచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుక్ చేసు కోవచ్చని తెలిపారు. దీని ద్వారా ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకు నేందుకు వేచి ఉండాల్సిన అవసరం లేదన్నారు. అమ్మకందారులు, కొనుగోలుదారులు, సాక్షులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు తమకు కుదిరిన సమయాల్లో వచ్చి పని పూర్తి చేసుకోవచ్చన్నారు. స్లాట్ ఆధారిత అపాయింట్మెంట్లు మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గిస్తాయన్నారు. ఈరోజున మొత్తం 26 జిల్లా ప్రధాన కార్యాల యాల రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, మొత్తం 296 సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో ఈ స్లాట్ బుకింగ్ సిస్టమ్ దశలవారీగా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ఇప్పటికే గాంధీనగర్, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామని, ప్రజల నుండి సానుకూల స్పందన వస్తోందని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి డాక్యుమెంట్ ప్రిపేర్ చేసుకొని ఫీజు కూడా కట్టేసి ఆ తర్వాత స్లాట్ బుక్ చేసుకుంటే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వచ్చిన 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయిపోతుందన్నారు. ఒక వేళ స్లాట్ బుకింగ్ చేసుకోలేకపోయిన వారు సబ్ రిజిస్టార్ ఆఫీసుకు వస్తే సాయంత్రం ఐదు గంటల తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా రూ. ఐదు వేల రూపాయల ప్రత్యేక ఫీజు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేస్తామని చెప్పారు. ఉగాది,రంజాన్ పండుగల సందర్భంగా వరుసగా వచ్చిన మూడు రోజుల సెలవుల్లో దాదాపు రూ.74 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ ఆదాయం లభించిందన్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత ఆటోమ్యూటేషన్ను సులభతరం చేయడం కోసం రిజిస్ట్రేషన్ సాఫ్ట్ వేర్ ను రెవెన్యూ డేటాబేస్ తో అనుసంధానం చేశామన్నారు. ఇతర శాఖలతోనూ అనుసంధానం ప్రారంభించామన్నారు. ఈ ప్రక్రియ 2025 ఏప్రిల్ 15వ తేదీ నాటికి పూర్తవుతుందని తెలిపారు. ఈ అనుసంధానంతో ఆస్తిపై యాజమాన్యం ఉన్న వ్యక్తి మాత్రమే రిజిస్ట్రేషన్ చేయగలుగుతారని చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్, నకిలీ డాక్యుమెంట్ల సృష్టి లాంటి రియల్ ఎస్టేట్ మోసాలను నివారించేందుకు శాఖ అనేక చర్యలు తీసుకుందన్నారు. ఆధార్ సేవలను రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. డాక్యుమెంట్లను సమర్పించినప్పుడు పార్టీల డిజిటల్ సంతకాలు కూడా తీసుకోబడతాయని, పేద ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో రెవెన్యూ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న, భూ యజమానులకు ఇబ్బందిగా ఉన్న నాలా యాక్ట్ ను రద్దు చేస్తున్నామన్నారు. 2024-25 ఏడాదికి రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గిందని అవినీతి పుత్రికగా ఉన్న ఒక పత్రిక వార్తలు రాసిందని, డబ్బు కోసం గడ్డితినే ప్రభుత్వం మాది కాదని అన్నారు. పేదల అభ్యున్నతి తోపాటు, అభివృద్ధిని కూడా సాధిస్తూ ఆదాయాన్ని పెంచుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం భూ అరచాకాలు చేసిందని, ఫ్రీ హోల్డ్ పేరుతో పెద్ద కుంభకోణానికి పాల్పడిందని విమర్శించారు.ంవెన్యూ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోదియా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల శాఖలో వరుసగా తీసుకొస్తున్న సంస్కరణల కారణంగా అవినీతి తగ్గిపోయి పారదర్శకత పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఫేస్ లెస్, పేపర్ లెస్, క్యాష్ లెస్ గా రిజిస్ట్రేషన్లు జరపాలనేది తమ లక్ష్యమని చెప్పారు.

# ముంబయి ఇండియన్స్ ఆశలు చిత్తుచేసిన లక్నో సూపర్ జెయింట్స్

## 12 పరుగుల తేడాతో ముంబయి జట్టు ఓటమి

**లక్నో, ఏప్రిల్ 4:** ఐపిఎల్ 2025 సీజన్‌లో 15వ మ్యాచ్‌గా జరిగిన లక్నోసూపర్‌జెయింట్స్, ముంబయి ఇండియన్స్ జట్ల మధ్యజరిగిన శుక్రవారం మ్యాచ్ చివరివరకూ ముంబయి ఇండియన్స్ గెలుస్తుందన్న ధీమాను లక్నోజట్టు పటాపంచలుచేసింది. 12 పరుగులతేడాతో ముంబయిపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నోసూపర్‌జెయింట్స్ 20 ఓవర్లలో 203 పరుగులుచేసి ముంబయికి 204 పరుగుల లక్ష్యం విధించింది. అయితే కేవలం 191 పరుగులుమాత్రమే చేసిన ముంబయి చేతులెత్తేసింది. ముంబయి స్టార్‌ప్లేయర్ సూర్యకుమార్‌యాదవ్ ఒక్కటే అద్భుత బ్యాటింగ్‌చూపించాడు. 43 బంతుల్లో 67 పరుగులుచేసారు. ఇందులో తొమ్మిది ఫోర్లు ఒక సిక్స్ బాదాడు.చివరి ఓవర్‌లో ముంబయి గెలవడానికి 22 పరుగులు అవసరం అయింది. మొదటి బంతికి సిక్స్‌కొట్టిన కెప్టెన్ హార్ధిక్‌పాండ్యా రెండో బంతికి 2 పరుగులుతీసాడు. మూడో బాల్ డాట్ అవ్వగా నాలుగోబాల్‌కూడా డాట్‌చేసాడు. బౌలర్ ఆవేశ్‌ఖాన్ ఇక ఐదో బంతికి కేవలం సింగిల్ మాత్రమే వచ్చింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఎల్‌ఎస్‌జి 20 ఓవర్లలో 8 వికెట్లనష్టంతో 203 పరుగులుచేసింది. ఓపెనర్లు మిచెల్‌మార్ష్,మార్క్‌రమ్‌లు అద్భుత ఓపెనింగ్ అందించారు. మార్ష్‌కేవలం 31 బంతుల్లో 60 పరుగులుచేసాడు. ఇందులో రెండు సిక్స్‌లు తొమ్మిది ఫోర్లు ఉన్నాయి.

# 100 పడకల ఆసుపత్రులు

>> అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధి కారులకు చెప్పారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చు వల్ విధానంలో ప్రాథమిక సేవలు అందేలా చూడాల న్నారు. అన్యారోగ్యం బారిన పడిన తర్వాత వైద్యసేవలు అందించే పరిస్థితి నుంచి ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకునేలా అవగాహన కల్పించాల న్నారు. ఆహారపు అలవాట్లను, జీవన విధానాన్ని మార్చు కోవడం ద్వారా హైపర్ టెన్షన్, డయాబెటిస్ వంటి వ్యాధు ల నుంచి చాలావరకు బయటపడవచ్చన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. గతం లో ఎన్నడులేని రీతిలో ఈ టెస్టులు ప్రజలకు అందుబా టులోకి తీసుకుని వస్తామన్నారు.రాష్ట్రంలో వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. త్వరలో భారీ స్థాయిలో పెట్టుబడులు రానున్నాయి. పలు మెడికల్ కాలేజీలు ఏర్పాటు కాబోతున్నాయి. వీటికి సంబంధించి ఇప్పటికే ఒప్పందాలు జరిగాయ్యి అని తెలిపారు. ఉద్యోగులు, జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు ఇచ్చామని, సంచార వైద్యం కింద 200కి పైగా వాహనాలు ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్ లాంటి కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృత పరచాలని చెప్పారు. అమరా వతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు చెప్పారు.

**కొత్తగా 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లు :** రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయడంతో పాటు, కొత్తగా మరో 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్‌సీల్లో వైద్య ఖాళీల భర్తీ, విజయ నగరంలో కొత్తగా 8డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్లు పెంచడం, కొవ్వూరునిడదవోలు సీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేయడం తదితర అంశాలపైన మార్గదర్శకాలు జారీ చేశారు.

**కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్:** కుప్పంలో అమలు చేస్తున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన వినూత్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం డిజిటల్ నెర్వ్ సెంటర్ (డీవిది) పురోగతి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ అందించడానికి డిజిటల్ నెర్వ్ సెంటర్ దోహదపడుతుంది. దేశంలోనే అత్యధికంగా 4.47 కోట్ల (88 శాతం) మందికి రాష్ట్రంలో అభా కార్డులు జారీ అయ్యాయి. అలాగే, పీఎం జన్మాన్‌లో భాగంగా టీబీ ఎలిమినేషన్ కింద 82,693 గిరిజనులకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ చేయగా 5,072 మందికి పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 10,11,461 మంది గిరిజనులకు స్క్రీనింగ్ చేయగా 1,977 మందికి సికిల్ సెల్ ఎనీమియా పాజిటివ్‌గా తేలింది.రాష్ట్రంలో 95.60శాతం జనన, మరణాల నమోదు జరిగింది. 13,26,621 శిశుఆధార్‌లు జారీఅయ్యాయి.?వ్యాధులను గుర్తించే దిశలో ఆరోగ్యకార్యకర్తలు విస్తృతంగా సర్వేలు నిర్వహించాలన్నారు. ఆరోగ్య శ్రీసేవలు విస్తృతంగా అందాలన్నారు.ఆరోగ్యబీమాపై అందరికి అవగాహన కలగాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దా తిరుమల కృష్ణబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిమ్‌స్టెక్ దేశాల్లో యుపిఐ అమలు

>> సదస్సులో ప్రధాని మోడీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో స్థానిక కరెన్సీలో వ్యాపారాన్ని ప్రోత్సహించే మార్గాలను అన్వేషించాలనిసూచించారు. విపత్తు సంసిద్ధత పునరావాసంపై ఒకరికొకరు సహకరించుకునేందుకు భారత్‌లో బిమ్‌స్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ఫర్ డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ ఏర్పాటుగురించి ప్రస్తావించారు. ఇటీవలే మైన్మార్, థాయిలాండ్‌లో భూకంపం సంభవించింది. థాయిలాండ్‌లో ఈ విపత్తు తీవ్రత స్వల్పంగానే ఉన్నా మైన్మార్‌లో తీవ్ర ప్రాణ ఆస్తినష్టాన్ని చవిచూసింది. ఈ క్రమంలోమోడీనుంచి ఈ ప్రతిపాదన వచ్చింది. సదస్సులో బ్యాంకాక్ విజన్ 2030కి ఆమోదం లభించింది. బంగాళాఖాతంలో ఉమ్మడిశ్రేయస్సు భద్రతకు పరస్పరం కట్టుబడి ఉంటామని సభ్యదేశాలు అందులో స్పష్టంచేసాయి. బంగ్లా కేర్‌టేకర్ చీఫ్ మహ్మద్‌యూనస్‌తోప్రధాని భేటీ అయ్యారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా బ్యాంకాక్‌లో బంగ్లా చీఫ్‌తోపాటు మైన్మార్‌చీఫ్ మిన్ ఆంగ్ హ్లైయిర్‌తో కూడా భేటీ అయ్యారు. యూనస్ బాధ్యతలుచేపట్టాక భారత ప్రధానితో తొలిభేటీ ఇదే కావడం గమనార్హం. థాయిలాండ్‌నుంచి శ్రీలంకకు బయలుదేరిన మోడీ ఆదేశంలో మూడు రోజులపాటు పర్యటిస్తారు.

# అమరావతికి రండి:సీఎం చంద్రబాబు

**విజయవాడ ఏప్రిల్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** కృత్రిమ మేధలోనే కాదు క్వాంటమ్ టెక్నాలజీ రంగంలోనూ ముందంజలో ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్దంగా ఉందని ఓపెన్ ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.తదుపరి భారత్ పర్యటన సందర్భంగా అమరావతికి ఆహ్వానిస్తున్నామని,మా లక్ష్యాలను మీతో పంచుకుని భాగస్వాములమవుతాం అని ఓపెన్ ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మన్‌ను ఉద్దేశించి అన్నారు. ఏఐ ఇతర సాంకేతికతలను వినియోగించే విషయంలో భారత్‌లో చూపిస్తున్న సృజనాత్మకత ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. ప్రపంచాన్ని భారత్ అధిగమిస్తోందంటూ సామ్ ఆల్ట్‌మన్ చేసిన ట్వీట్‌పై సీఎం చంద్రబాబు రీట్వీట్ చేశారు. భారత్ ఇప్పుడే తన ప్రయత్నాన్ని ప్రారంభిస్తోంది. ఏఐ టెక్నాలజీలో ప్రధా కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ సిద్దంగా ఉంది అని పేర్కొన్నారు.

# విడదల రజనీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి విడదల రజనీ ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఏపీ హైకోర్టులో విచారణ వాయిదాపడింది.ఈ కేసును నేడు విచారించిన ఏపీ హైకోరువచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.విడదల రజని తరఫున న్యాయవాది తన వాదనల్లో రాజకీయ కక్షతో రజని పై కేసు నమోదు చేశారని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.

2021లో ఘటన జరిగిందంటూ ఇప్పుడు కేసు నమోదు చేశారుఈ కేసులో ఏ2గా ఉన్న ఐపీఎస్ జాషువా ఇచ్చిన స్టేట్మెంట్ ను ప్రస్తుత ఎంపీ లావు శ్రీకృష్ణదే వరాయలు సోషల్ మీడియా లో పోస్ట్ చేశారు లావు శ్రీకృష్ణదేవరాయలు గత ప్రభుత్వంలో రజనీతో పాటు ఒకే పార్టీలో అదే జిల్లాలో ఎంపీ గా ఉన్నారు ఇప్పుడు అధికార పార్టీలో ఉన్నారు. విజిలెన్స్ కు విచారణ లో ఏ2 ఇచ్చిన స్టేట్మెంట్ కి సంబంధించిన నివేదిక లావు శ్రీకృష్ణదేవ రాయలు బయట పెట్టరంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చుప్రభుత్వం సమయం కొరటంతో తదుపరి విచారణ వచ్చే మంగళ వారానికి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

# కోలుకుంటున్న కొడాలి నాని

## బైపాస్ సర్జరీ సక్సెస్

**విజయవాడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా గుడిగాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు కు ముంబయిలోని ఏషియన్ హార్ట్ కేర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ నెల 2న నిర్వహించిన బైపాస్ సర్జరీ విజయవంతమైనట్లు వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతురావు తెలిపారు. గురువారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ ఆసుపత్రి చీఫ్ సర్జన్ రమాకాంత్ పాండే సుమారు 8 నుంచి 10 గంటల పాటు శస్త్ర చికిత్స చేశారు. కొన్ని రోజులపాటు నాని ఐసీయూలో వైద్యుల పర్యవేక్షణలో ఉంటారు. ఆయన అవయవాలన్నీ బాగా స్పందిస్తున్నాయని వైద్యులు ధ్రువీకరించారు. మరో నెల రోజులపాటు నాని ముంబయిలోనే ఉంటారు. వీలైనంత త్వరగా ఆయన కోలుకుని తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు.

# కసిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మద్యంకుంభకోణం కేసులో సాక్షిగా తమ ముందు హాజరుకావాలని కసిరెడ్డికి సీఐడీ) నోటీసులు (సీఆర్పీసీ సెక్షన్ 160) ఇచ్చింది. అయితే సీఐడీ నోటీసులను కొట్టివేయాలని కోరుతూ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. సీఐడీ ఇచ్చిన నోటీసులపై జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి నోటీసు జారీ చేసి విచారణకు పిలిచే ముందు సహేతుకమైన సమయం ఇవ్వాలని సీఐడీకి హైకోర్టుఆదేశాలు జారీ చేసింది. మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై నిన్న హైకోర్టులో విచారణ జరిగింది. అయితే మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది .

# ప్రవాసాంధ్రుల కోసం 33 అంతస్తుల ఐకానిక్ భవనం

>> వ్యయంతో జంట టవర్లుగా దీన్ని నిర్మించనున్నారు. 2028 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కేవలం ప్రవాసాం ధ్రుల కోసం, వారి నిధులతోనే ఈ భవనం నిర్మించనున్నారు.

ఇందులో నివాస ఫ్లాట్లను, కార్యాలయ ప్రాంతాన్నీ వారికే విక్రయిస్తారు. పార్కింగ్ కోసం రెండంతస్తుల సెల్లార్, దానిపై మూడంతస్తుల పోడియం ఉంటుంది. దానిపై 33 అంతస్తుల్లో భవనం నిర్మిస్తారు. రెండు టవర్లలోనూ ఒక్కోదానిలో 29 అంతస్తులు ఉంటాయి. మొదటి టవర్‌లోని 29 అంతస్తుల్లో ఒక్కో అంతస్తుకు 2 చొప్పున రెసిడెన్షియల్ ఫ్లాట్లు ఉంటాయి. రెండో టవర్‌లో కార్యాల యాలు ఏర్పాటవుతాయి. ఈ కార్యాలయాల్లో ఏర్పాటయ్యే కంపెనీలతో 30 వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించే అవకాశముంది.

**360 డిగ్రీల్లో అమరావతిని వీక్షించవచ్చు :** రెండు టవర్లను కలుపుతూ పైన నాలుగంతస్తులు నిర్మిస్తారు. దీన్ని పూర్తిగా వాణిజ్య అవసరాలకే కేటాయిస్తారు. రెండు టవర్ల మధ్యలో ఏర్పాటు చేసే గ్లోబ్ ఈ భవనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

అందులో కూర్చుంటే 360 డిగ్రీల్లో అమరావతి నగరం మొత్తాన్ని వీక్షించవచ్చు. గ్లోబ్‌లో 10 నుంచి 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రెస్టారెంట్లు, కిచెన్, ఎగ్జిక్యూటివ్ డైనింగ్ హాల్, లాంజ్ వంటివి ఏర్పాటు చేస్తారు. ప్రత్యేకంగా ఎన్ఆర్‌టీ క్లబ్ హౌస్ ఉంటుంది. సదస్సులు, సమావేశాల నిర్వహణకు 2 వేల సీట్ల ఆడిటోరియం, 1500 సీట్ల యాంఫీ థియేటర్ ఏర్పాటు చేస్తారు.



బొడ్డపాడు గ్రామం నుంచి డోలీలో రోగిని తరలిస్తున్న దృశ్యం

# గిరిజన మంత్రి ఇలాకాలో గిరిపుత్రులకు తప్పని డోలీ మోతలు

**సాలూరు, ఏప్రిల్ 4(పార్వతీపురం మన్యం జిల్లా) ప్రభాతవార్త :** ఎవరో వస్తారని ఏదో చేస్తారని మొదటి నుండి మోస పోతున్న గిరిజనుల తలరాతలు మారడం లేదు. తమ డోలి కష్టాలకు తెరపడటం లేదు. సాక్షాత్తు గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఇలాకాలో సైతం డోలిమోతలు తప్పడం లేదు. మంత్రి సంధ్యారాణి స్వంత నియోజకవర్గం, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం జిల్లేడు వలస పంచాయతీలో ఉన్న బొడ్డపాడు గ్రామంలో ఉంటున్న సీదరపు నాగేశ్వరరావు అనే గిరిజనుడి ఆరోగ్యం చావుబతుకుల మధ్య ప్రమాదకరమైన పరిస్థితిలో ఉండగా ఆ గ్రామస్తులు డోలికట్టి ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లే ఘటన చోటు చేసుకుంది. మండుటెండలు ఆ గ్రామం నుండి అనారో గ్యంతో ఉన్న ఆ గిరిజనుడ్ని డోలి సాయంతో కాలినడక న సుమారు మూడు కిలోమీటర్లు భుజాలపై మోసుకొని జిల్లేడువలస తీసుకువచ్చారు. అక్కడ నుండి ఆటోలో తరలించి సాలూరు ఏరియా ఆసు పత్రికి వైద్యం కోసం చేరుకున్నారు. వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నాగేశ్వరరావును విజయనగరం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సంఘటన ఒక ఉదాహరణ మాత్రమే. ఈతరహా క్లిష్టమైన, కష్టతరమైన గిరిజనుల ప్రయాణాలు ఈ ప్రాంతంలో నిత్య కృత్యమయ్యాయి. దీనిపై ఆదివాసి గిరిజనసంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సీదరపు అప్పారావు తీవ్రంగా స్పందించారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్ళు గడిచిన గిరిజనులకు ఈ డోలిమోత కష్టాలు తీరండం లేదని ఆవేదన చెందారు. అంతేకాకుండా గిరిజనశాఖమంత్రి ప్రకటనలు చేస్తున్నారే తప్ప సమస్యలు పరిష్క రించడంలేదని ఆరోపించారు.ఇప్పటికైనా గిరిశిఖ గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించి డోలి మోతలు లేకుండా చేయాలని కోరారు.నాయకులు రాంబాబు సీదరపు బాలకృష్ణ వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



సచివాలయం దగ్గర జరిగిన అగ్ని ప్రమాద ప్రాంతాన్ని పరిశీలిస్తున్నచంద్రబాబు

# సచివాలయంలో అగ్నిప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 4 :** వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో తెల్లవారుజామున చోటు చేసుకున్న అగ్నిప్రమాద ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంమంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందని, ఏ సమ యంలో చోటు చేసుకుందని సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రతిచోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్ బృందం ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అవసరమైన ఆధారాలను సేకరించిందీ లేనిది అడిగారు. సచివాలయంలో అన్ని చోట్లా భద్రతా ప్రమాణాలన్నీ పాటిస్తున్నారా లేదా అన్నది ఆడిట్ చేయాలని సూచించారు. అనంతరం మొదటి బ్లాక్‌లోని బ్యాటరీ రూమ్‌ను కూడా సీఎం పరిశీలించారు. ఇటువంటి బ్యాటరీ గ్యాలరీనే రెండవ బ్లాక్‌లో అగ్నిప్రమాదానికి గురైందని సీఎంకు సీఎస్ వివరించారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ విభాగాన్ని పరిశీలించారు. అక్కడి అపరిశుభ్రతపై అసంతృప్తిని వ్యక్తం చేసిన సీఎం, 24 గంటల్లో చెత్తనంతా క్లీన్ చేయాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో ఎక్కడా తాత్కాలికంగా కూడా చెత్త కనబడటానికి వీల్లేదని అన్నారు.

# 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లు

>> వెంకటలక్ష్మి(జెఎస్పీ),చీరాలకు కౌతారపు జనార్ధనరావు,బీమునిపట్టణంకు కురిమిన రామస్వామి నాయుడు,మద్దిపాడు మన్నం రాజేశ్వరి,రెపల్లే మత్తి అనురాధ,వినుకొండ మీసాల మురళీకృష్ణ,రోంపిచర్ల మొండితోక రాణి,పెద్దాపురం నూనె మంగాలక్ష్మి,కూచినపూడి ఓజిగిబోయిన వెంకటేశ్వరరావు,గజపతినగరం పీవీవీ గోపాలరాజు,నరసన్నపెట పొగాటి ఉమామహేశ్వరి,రాజం పొగిరి కృష్ణవేణి(జెఎస్పీ), కంభం పోనూరు భూపాల్‌రెడ్డి, యర్రగుంట్ల రామిరెడ్డిపల్లి నాగరాజు(బిజెపి) తిరువూరు రెగళ్ళ లక్ష్మీఅనిత,కమలపాలెం సిరిగిరెడ్డి రాఘవరెడ్డి, జములూరు తర్ర బలరామ్, సంతమగులూరు తేలప్రోలు రమేష్, రాయదుర్గం ఉండాల హనుమంతరెడ్డి,దుగ్గిరాల ఉన్నం ఝాన్సీరాణి, నంది కోట్కూరు వీరం ప్రసాదరెడ్డి,గోపాలపురం యద్దనపూడి బ్రహ్మరాజు, కనిగిరి యర్ర రమాదేవిలు ఉన్నారు.

# బర్డ్‌ఫ్లూపై ఆందోళన అవసరం లేదు: సిఎం

>>భవిష్యత్‌లో ఇలాంటి కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో యాంటీవైరల్ డ్రగ్స్ సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. ఈ విషయంలో వైద్యాధికారులు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆదేశించారు.ప్రజారోగ్య సిబ్బంది చికెన్ దుకాణాల దగ్గర పారిశుద్ధ్యం తదితరంశాలపై దృష్టి పెట్టాలన్నారు.

# లైంగిక వేధింపులతో మహిళ ఆత్మహత్య

>> రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు నిందితుడు దీపక్‌ను కఠి నంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనిపై పోలీసులు నిందితుడుని అరెస్టు చేసి జైలుకు పంపారు. మృత్యువుతో పోరాడి మరణించిన నాగాంజలికి మాత్రం న్యాయం జరగలేదు. ఆసుపత్రి యాజమాన్యం నిరక్ష్యం వలన ఆత్మహత్యకు కారణం అని ప్రజా సం ఘాలు ఆరోపిస్తున్నారు. లైంగికంగా వేధిస్తు న్నాడని యాజమాన్యానికి తెలిసినా పట్టించుకోలేదు. సరైన సమయంలో స్పందించి ఉంటే నాగాంజలి ఆత్మహత్య చేసుకునే కాదు అని అంటున్నారు. నాటకీయంగా ఆసుపత్రి యాజమాన్యం శుక్రవారం ఉదయం మరణించినట్లు ప్రకటించారు. ఇది అంతా ముందుగా ప్రణాళిక ప్రకారం జరిగిందని పలువురు నాయకులు తెలుపుతున్నారు. బాధితురాలు కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు, అధికారులు చేతులు దులుపుకున్నారు. బాధితురాలు కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఆర్థిక భరోసా లేక ఆసుపత్రి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసిన నాయకులు లేకపోవడం దురదృష్టకరం.

## వారం - వర్జ్యం

తేది : 05-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల అష్టమి రా.7.32
పునర్వసు తె.5.32
వర్జ్యం మ.1.49 - మ.3.29
దు.ఉ.6.00-ఉ.7.37
శుభసమయం : లేదు
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. కుటుంబంలో ఏర్పడిన తగాదాలు పరిష్కారం.

**వృషభం :**దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మిథునం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారికి విదేశీపర్యటన అవకాశాలు పొందుతారు.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. జీవితభాగస్వామి నుండి ధనలాభం.

**సింహం:**వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :**సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా సాగుతాయి.

**తుల :**వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. విలువైన పత్రాలు జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్దిపొందుతారు.

**ధనుస్సు:** మీ అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తుసేకరణ.

**మకరం:** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:**దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. అనుకోని అతిథులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మీనం :** ఋణ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. గృహ నిర్మాణం ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## కోకోకు అంతర్జాతీయ ధరలపై 10% అధికంగా ఇవ్వాలి

- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ ఏప్రిల్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** కోకో గింజలను స్థానిక రైతుల నుంచి నాణ్యమైన అంతర్జాతీయ మార్కెట్ ధరల కంటే 5% నుంచి 10% అధికంగా చెల్లించి కొనాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రాసెసింగ్ సంస్థలను ఆదేశించారు. ఆఫ్ సీజన్ కోకో బీన్స్‌కు ఎంత చెల్లిస్తారో కూడా ముందే తెలియజేయాలని సూచించారు. ప్రాసెసింగ్ సంస్థలు దీనిపై సోమవారం లోపు తమ నిర్ణయాన్ని చెప్పాలన్నారు. కోకో రైతులు, ప్రాసెసింగ్ సంస్థల ప్రతినిధులు, ఉద్యానశాఖ అధికారులతో గురువారం ఆయన సచివాలయంలో సమావేశమయ్యారు. 700 టన్నుల ఆఫ్ సీజన్ కోకో బీన్స్ నిల్వలున్నాయని, వాటిని ముందు కొనుగోలు చేసేలా చూడాలని రైతులు మంత్రిని కోరారు. నాణ్యత పేరుతో ధర తగ్గిస్తున్నారని వాపోయారు. అంతర్జాతీయ మార్కెట్లో వీటి ధర కిలో రూ.680-720 ఉండగా, రాష్ట్రంలో రూ.550 మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. రైతుల సమస్యలపై ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రతినిధులతో మంత్రి మాట్లాడారు. 25 ఏళ్లుగా లేని నాణ్యత, గ్రేడింగ్ సమస్య ఇప్పుడే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. కోకోలో నాణ్యతా ప్రమాణాలు పెంచేలా రైతులకు శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు.

## ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ చరిత్రలో మిగిలిపోతారు: వైఎస్ షర్మిల

**విజయవాడ ఏప్రిల్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై వైకాపా అధ్యక్షుడు జగన్ స్వయంగా సంతకం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఆస్తి కూడా జగన్ తనకు ఇవ్వలేదని చెప్పారు. విజయమ్మకు సర్సవతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్‌డీడ్ కింద ఇచ్చారు. ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని ఆయన కోర్టుకు వెళ్లారు. స్వయంగా తల్లినే జగన్ మోసం చేస్తున్నారు. తల్లిపై కేసు వేసిన కుమారుడిగా మేనల్లుడు, మేనకోడలి, ఆస్తులు కాజేసిన మేనమామగా ఆయన చరిత్రలో మిగిలిపోతారు. జగన్‌కు విశ్వసనీయత ఉందో లేదో వైకాపా వారే ఆలోచించాలి అని షర్మిల వ్యాఖ్యానించారు.

## రికార్డు స్థాయిలో రైలు బోగీల ఉత్పత్తి



రైలు బోగీల ఇమేజ్

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 4,ప్రభాతవార్త** రాబోయే భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ రైలు బోగీలను ఉత్పత్తి చేయడంలో అభివృద్ధి పథం వైపు పయనిస్తోంది. 2024-25ఆర్థిక సంవత్సరంలో అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో 7,134రైలు బోగీలను ఉత్పత్తి చేసి రికార్డు నెలకొల్పింది. చెన్నైలోని ఇంటగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ(ఐసిఎఫ్) 3,007రైలు బోగీలను ఉత్పత్తి చేయగా, కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)-2,102 బోగీలను, రాయ్ బరెలీలోని మోడ్రన్ కోచ్ ఫ్యాక్టరీ (ఎంసిఎఫ్) 2,025బోగీలను వెరసి మొత్తం 7,134రైలు బోగీలను అందుబాటులో తెచ్చింది.

# వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం ప్రజాస్వామ్య విజయం కంటే ఎక్కువ : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం ప్రజాస్వామ్య విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ "ఎక్స్" ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు.



బాధ్యతాయుతమైన, రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వం ఇలా పని చేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశ పెట్టడంలో.. మార్గనిర్దేశం చేయ డంలో నాయకత్వం వహించి నందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సంస్కరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఎంపీకి, అలాగే వారి మద్దతుకు ముస్లిం సమాజానికి కూడా తాను కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు. 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కొత్త ఖిగిలీనినిదిఖి చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని,

న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288-232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది. వక్ఫ్ సవరణ బిల్లు(యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్‌మెంట్ (యూఎంఈఈడీ- ఉమీద్)కు లోక్‌సభ ఆమోదం తెలపడంతో కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# సచివాలయంలో అగ్ని ప్రమాదంపై విచారణ చేస్తాం : హోంమంత్రి అనిత

**సచివాలయం,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** సచివాల యంలోని రెండో బ్లాక్‌లో జరిగిన అగ్ని ప్రమా దం ఘటనపై విచారణకు ఆదేశించామని రాష్ట్ర హోం,విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి ఘటన పూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉదయం 6.30గంటల సమయంలో రెండో బ్లాక్‌లోని బ్యాటరీల నుంచి పొగలు రావడాన్ని ఎస్పిఎఫ్ సిబ్బంది గమనిచి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారన్నారు.కేవలం 10నిమిషాల్లోపై అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారన్నారు.జిఎడి,సీఆర్డీఎ శాఖాధికారులు షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమని ప్రాథమిక అంచనాకు వచ్చారని పేర్కొన్నారు.ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామనాన్నరు.ప్రమాదంలో కేవలం బ్యాటరీలు మాత్రమే దగ్ధమయ్యాయని, అంతకు మించి ప్రమాదం ఏమి లేదని స్పష్టం చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, లక్ష్మి అవెన్యూ బిల్డింగ్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ, ఏపీ-520008. ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. మెస్సర్స్. విజయ దుర్గా పాలిమర్స్, ఫ్లాట్ నెం. 20బి, ఐడిఎ కొండపల్లి, ఇబ్రహీంపట్నం, ఎన్‌టిఆర్ జిల్లా - 521228.
2. శ్రీ దొడ్డా దుర్గా ప్రసాద్, తండ్రి: శ్రీ వెంకట రామారావు, డోర్ నెం. 4-4-83/2/202, క్రిస్టల్ క్లాసిక్ అపార్ట్‌మెంట్స్, వీరా రెడ్డి కాలనీ, నాచారం, తెలంగాణ-500076. మరియొక చిరునామా: డి.నెం. 1-276, నల్లమోతువారిపాలెం, బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలం, ఆంధ్రప్రదేశ్ -522111.
3. శ్రీ. తాండ్ర సత్యనారాయణ, తండ్రి: పెద్ద వెంకయ్య, హెచ్.నెం. 1-280/1, నల్లమోతువారిపాలెం, బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలం, ఆంధ్రప్రదేశ్ - 522111.
4. శ్రీమతి. పూజ సింఘి, భర్త: గోపాల్ కుమార్ సింఘి, డి.నెం. 20-195/12, ఫ్లాట్ నెం.304, టివిఆర్ఎం టవర్స్, బైపాస్ రోడ్, గొల్లపూడి, విజయవాడ-521225.
5. శ్రీమతి తాండ్ర గాయత్రీ దేవి, భర్త: తాండ్ర సత్యనారాయణ, హెచ్.నెం. 1-280/1, నల్లమోతువారిపాలెం, బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలం, ఆంధ్రప్రదేశ్ - 522111.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత మెస్సర్స్. విజయ దుర్గా పాలిమర్స్ వారిని బకాయి రూ.8,15,35,398.03 (అక్షరాల ఎనిమిది కోట్ల పదిహేను లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు మూడు పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 06.01.2025వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.27.03.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును సాక్షి (తెలుగు) & హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.30.03.2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 01.04.2025 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 8,47,63,089.03 (అక్షరాల ఎనిమిది కోట్ల నలభై ఏడు లక్షలు అరవై మూడు వేల ఎనభై తొమ్మిది రూపాయలు మరియు మూడు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన ఆస్తి వివరములు
చరాస్తి: హైపోథికేషన్ ఆఫ్ i) స్టాక్ & బుక్ డెట్స్, ii) ప్లాంట్ & మెషినరీ, టైటిల్ హోల్డర్: మెస్సర్స్. విజయ దుర్గా పాలిమర్స్.
స్థిరాస్తి: (సేల్ డీడ్ 3819/2008, రెక్టిఫికేషన్ డీడ్ నెం. 7836/2011) గుంటూరు జిల్లా (ప్రస్తుతం బాపట్ల జిల్లా), కర్లపాలెం మండలం, కర్లపాలెం గ్రామం, వెల్లటూరు రోడ్, లలితమ్మవారి ఆలయం పక్కన, డోర్ నెం. 1-555-1 ఎదురుగా, ఆర్.యస్. నెం. 357/1, 357/2 మరియు 357/4, తాండ్ర సత్యనారాయణ పేరున గల ఎ. 1.05 సెంట్లు కన్వర్టెడ్ ఖాళీ భూమి. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్: శ్రీ తాండ్ర సత్యనారాయణ.

తేది: 01.04.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.40.00 లక్షల విలువ గల పనికి అనగా నిట్ నెం.1/ఇ.ఇ/ఆర్&బి/నరసరావుపేట/2025-26, తేది: 01.04.2025 ద్వారా ఆహ్వానించబడుచున్నవి. వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in 08.04.2025, మ.3.00గం. నుండి 22.04.2025, మ.3.00గం. వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజన్, నరసరావుపేట.
DIPR.NO. 16043/CL/ADVT/1/1/2022-23 తేది: 04.04.2025



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.3.60 లక్షల విలువ గల (1) ఒక పనికి నిట్ నెం.256/TO/Tenders/2024-25, తేది: 28.03.2025 ద్వారా టెండర్లు ఆహ్వానించటమైనది. పూర్తి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 11.04.2025 వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) విభాగము, బాపట్ల.
DIPR.NO. 16051/CL/ADVT/1/1/2022-23 తేది: 04.04.2025


## ఘనంగా అమరావతి చిత్రకళా ప్రదర్శన

### సిఎం స్వీయ చిత్రం రూ.1,01,116లకు కొన్న డిప్యూటీ స్పీకర్

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ఏప్రిల్ 4 ప్రభాతవార్త** రాష్ట్రంలో కళలకి, కళాకారులకి పూర్వ వైభవం ఖచ్చితంగా వస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో కళకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. స్థానిక సెంట్రల్ జైలు ప్రధాన రహదారిపై అమరావతి చిత్రకళ



ప్రదర్శను ముఖ్య అతిథిగా పాల్గొని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రియేటీవ్ అండ్ కల్చరల్ కమీషన్ చైర్మన్ తేజస్వి పొడపాటి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లుగా రాజమహేంద్రవరం లో ఈ ప్రదర్శన నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శన చూడడంతో పాటు కళలు, కళాకారులను ప్రోత్సహిస్తూ చిత్రాలను కొనుగోలు చేయాలని కోరారు. కళ ప్రదర్శనకు అమరావతి పేరు పెట్టారు, అమరావతి లోనే ఇది నిర్వహిస్తే బాగుంటుంది అని నేను చెబితే, సాంస్కృతిక రాజధాని లో రాజమహేంద్రవరం లో పెట్టడం సముచితం అని మంత్రి దుర్గేష్ సూచించడం జరిగిందన్నారు. మరో ముఖ్య అతిథి మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇక్కడ కు అనేక మంది కళాకారులు గీసిన చిత్ర పటాలు చూసి ప్రతిభను గుర్తించి కొనుగోలు చేస్తే కళాకారులకి ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ కూచిపూడి నృత్యం, కర్ణాటక సంగీతం అంటే గుర్తుకు వచ్చేలా .. కళలకి కణాచికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్నీ తీర్చి దిద్దేలా వుందన్నారు.శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామ కృష్ణ లు మాట్లాడుతూ, రాజమహేంద్రవరంలో గత ప్రభుత్వం హయంలో కళకి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వీయ చిత్రాన్ని ఉప సభాపతి కె. రఘు రామకృష్ణంరాజు రూ.1,01,116/ లకు కొనుగోలు చేశార. దీనిలో రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైను, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, సాంస్కృతిక శాఖ సంచాలకులు డి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. చిత్ర కళా ప్రదర్శనతో ట్రాఫిక్ ఇక్కట్లు.. రాష్ట్ర ప్రభుత్వం సృజనాత్మక సాంస్కృతి సమితి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు ప్రధాన రహదారిపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చిత్ర కళా మహోత్సవంలో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. జైలు రోడ్డు పూర్తిగా మూసి వేశారు.

## ఫార్మసి విద్యార్థిని నాగ అంజలి మృతి బాధాకరం

- హోంమంత్రి వంగలపూడి అనిత...

**విజయవాడ ఏప్రిల్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** నిండు ప్రాణం కాపాడడానికి వైద్యులు చివరివరకూ ప్రయత్నం చేశారు. బతికించుకోవాలనే తపన మాది. శవరాజకీయం చేయాలనే ఆతృత విపక్షాలది. ఘటన తెలిసిన వెంటనే స్పందించాం. మెరుగైన వైద్యసేవలకు ఆదేశించాం. నాగ అంజలికి, బాధిత కుటుంబానికి అండగా ఉంటాం, న్యాయం చేస్తాం. విద్యార్థిని తండ్రి, పెదనాన్నతో నేరుగా ఫోన్ చేసి మాట్లాడి ధైర్యం చెప్పాం. ప్రాణం కాపాడుకోవాలనే విద్యార్థిని చికిత్సకు ప్రత్యేక వైద్యబృందం ఏర్పాటు. రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు చెందిన జనరల్ మెడిసిన్, న్యూరాలజీ, అనస్థిషియా డాక్టర్లతో కమిటీ వేశాం. హెల్త్ బులెటిన్‌ను విడుదల చేయడమే కాకుండా కలెక్టర్ ద్వారా నివేదికలు తీసుకున్నాం. స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాం. నిష్పక్షపాతంగా ఫార్మా విద్యార్థిని కేసు విచారణ. అబద్దాలతో విషప్రచారం చేయడం తగదు. అనుమానాలు, అపోహలకు తావులేకుండా పాదర్శకంగా విచారణ. నిందితుడిని గాలించి పట్టుకున్నాం. దర్యాప్తు పూర్తికాగానే కఠిన చర్యలు. విపక్షాల విమర్శల్లో వాస్తవం లేదు. ఆడబిడ్డల రక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. చిన్నారులు, మహిళల రక్షణకోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

# అన్న కర్మకాండ కార్యక్రమానికి వెళ్తూ సోదరులు మృతి

**అంబాజీపేట,ఏప్రిల్ 4, ప్రభాతవార్త..** మండలంలోని గంగలకుర్రు గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు సోదరులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.బంధువులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంగలకుర్రుకు చెందిన మంగిపూడి సూర్యనారాయణ, రామచంద్రరావు, నాగరాజులు సోదరులు. కాగా ముగ్గురులో పెద్దవాడైన సూర్యనారాయణ మార్చి 24న మృతి చెందారు. సూర్యనారాయణ కర్మకాండల కార్యక్రమంలో భాగంగా వారి ఇంటికి కొంత దూరంలో ఉన్న కౌశిక పాయకు తమ మోటార్ సైకిల్ పై రామచంద్రరావు, నాగరాజులు శుక్రవారం ఉదయం వెళ్తున్నారు. వారి ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న నాలుగు రోడ్ల సెంటర్ కు వచ్చేసరికి ముక్కామల, ఇరుసుమండ మీదుగా అంబాజీపేట వైపు వస్తున్న లారీ వీరి మోటార్ సైకిల్ ను బలంగా ఢీ కొట్టి, కొంత దూరం ఈడ్చుకి వెళ్ళింది. ఈ ప్రమాదంలో ఇరువురు సోదరులకీ తీవ్ర గాయాలు కావడంతో 108 లో అమలాపురం ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. మార్గమధ్యంలో నాగరాజు (64) మృతి చెందగా,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామచంద్రరావు(67) కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. 11రోజుల వ్యవధిలో ముగ్గురు సోదరులు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు భీతిల్లిపోయారు. రామచంద్ర రావు అవివాహితుడు కాగా నాగరాజుకు భార్య, కుమార్తు ఉన్నారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ కె.చిరంజీవి చేరుకుని ప్రమాదం జరిగిన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్ అక్కడ నుండి జారుకుని పోలీస్ స్టేషన్ కి వచ్చాడని ఎస్ఐ తెలిపారు. ఈ కేసును పి. గన్నవరం సిఐ రుద్రరాజు భీమరాజు దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక సర్పంచి కాండ్రేగుల శ్రీనివాసరావు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించేందుకు సహకరించారు.

## కన్నులపండువగా ముగిసిన కోదండరాముని బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధీనంలోని తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో తొమ్మిదిరోజులు అత్యంత వైభవంగా జరిగిన కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయంతో ముగిశాయి. ఉదయం కోదండరాముని ఉత్సవమూర్తులను ఆలయం నుండి ఊరేగింపుగా కపిలతీర్థంలోని పుష్కరిణి వద్దకు మంగళవాయిద్యాల నడుమ తీసుకెళ్ళారు. అక్కడ సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి శ్రీరామచంద్రమూర్తి ఉత్సవమూర్తులకు శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరు మంజనం వేదోక్తంగా నిర్వహించారు. ఇందులో ముందుగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ,ముఖప్రక్షాళన, దూపదీప నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు.


ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)
NIT No. 04/CRDA-14023(34)/1/2025-ESM, Dated:03.04.2025
E Procurement Tender Notice
Name of Work :APCRDA-"Expression of Interest for Establishment and Operation of Construction and Demolition (C & D) Waste Recycling Plant of 50 TPD capacity in Amaravati capital city.
The bid can be downloaded on AP e-procurement portal from 07.04.2025 to 22.04.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 22.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 22.04.2025 @16.00Hrs.For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada.



MUNICIPAL CORPORATION :TIRUPATI

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-procurement platform from the " eligible contractors" for the following works.

| IFB Nos | Name of the works | No of works | ECV amount in Rs. in Lakhs |
|---|---|---|---|
| IFB No: (Recalls RFP.03) & 01 to 03/ TPT/2025-26/GEN/T, Dated: -04-2025 | Providing Third Party Quality Assurance for the Works taken, Extension of VC Hall on 1st Floor of Temporary Municipal Office Building, Arrangement of shade by Providing Pre-painted Galvalune Trapexoidal Profile Roofing Sheets. | 4 works | 12.52 lakhs |
| Total | | 4 works | 12.52 lakhs |

For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-procurement market place: https://tender.apeprocurement.gov.in
Commissioner, Municipal Corporation, Tirupati


# తిరుపతి ఐఐటి పదేళ్ల ప్రస్థానం: ఎన్నో విజయాలు

**ప్రభాతవార్తతో డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ సత్యనారాయణ మాటామంతి**
**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)**

**తిరుపతి ఐఐటి కేంద్ర విద్యాసంస్థను 2014లో అప్పటి పాలకులు ప్రకటించారు.ఈ కేంద్ర విద్యాసంస్థను ఏర్పేడులో సుమారు 540 ఎకరాల్లో నిర్మించారు.శుక్రవారం పదవ వార్షికోత్సవం జరుపుకో నుంది. ఈ సందర్భంగా ప్రభాతవార్త డైరెక్టర్ ప్రొఫేసర్ ఎస్‌సత్యనారాయణను కలసినపుడు ఆయన పదేళ్ళ ప్రస్థానం ఓడుదుడుకులను పంచుకున్నారు. ఆయనతో సాగిన మాటా మంతిని యధాతథంగా అందిస్తున్నాము.**

**ప్రభాతవార్త: తిరుపతి పేరుతో స్థాపించిన ఐఐటి ఏర్పేడులో నిర్వహించటం పట్ల మీ అనుభూతి ఏమిటి?**

**డైరెక్టర్** : తిరుపతి,శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలు మధ్యలో ఏర్పేడులో మళయాళ సద్గురు ఆశ్రమం ఇక్కడ ఐఐటి ఏర్పాటు చేయటం ప్రశాంత వాతావరణంలో 2022 నుంచి పూర్తి స్థాయిలో నిర్వహించటం చక్కటి కాంపస్‌ను ఏర్పాటు చేసుకోవటం మరపు రాని అనుభూతి

**ప్రభాతవార్త:** పదేళ్ళ ప్రస్థానంలో మీరు ఎలా ఫీలౌతున్నారు?

**డైరెక్టర్** : 2015 స్థాపించినప్పటికి దశాబ్ద కాలంలో విద్యానైపుణ్యం,మౌళిక సదుపాయాలు, శాశ్వత కాంపస్,పరిశోధనలు, అవిష్కరణల ,పరివర్తన ప్రభావాన్ని సాధించటంలో ఎంతో సంతృప్తి చెందాను

**ప్రభాతవార్త** : కళాశాల అభివృద్ధి మాటేమిటి?

**డైరెక్టర్** : పదేళ్ళుగా తమ కృషి ఫలించిందని భావిస్తున్నాను.జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రముఖ సంస్థగా తీర్చి దిద్దటంలో తమ కృషి ఫలించిదని భావిస్తున్నాను. భవిష్యత్ విద్యార్థి నాయకులుగా తీర్చి దిద్దటంలో తమ వంతు కృషి చేసాము. అత్యాధునిక పరిశోధనలు,పరిశ్రమల సహాకారంద్వారా విజ్ఞానాన్ని పెంపోందించటానికి అంకితం చేసాము.

**ప్రభాతవార్త :** మీరు సాధించిన విజయాలేమిటి?

**డైరెక్టర్** : 2014లో కేంద్ర ప్రభుత్వం ఐదు కొత్త ఐఐటిలను ప్రకటించింది. అందులో తిరుపతి ఐఐటి ఒకటి. 2015 మార్చి 28న పునాది రాయి వేసారు.2015 ఆగస్టు 5న తాత్కాలిక క్యాంపస్ నుంచి దాని మార్గదర్శక సంస్థ ఐఐటి మద్రాస్ మద్దతుతో కార్యక్రమాలను ప్రారంభించాము.ఒక పర్వతంలో శాశ్వత క్యాంపస్‌ను బహుళ దశల్లో ప్రణాళిక బద్ధంగా చేపట్టాము.12వేల మందికి అనుగుణంగా క్యాంపస్‌ను నిర్మించటానికిమాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసాము.విద్యార్థులకు సరైన ప్రయోగశాలలు, హస్టళ్ళు, తరగతి గదులు,క్రీడా సౌకర్యాలతో కూడిన దాదాపు 35 ఎకరాల సౌత్ క్యాంపస్ 2018 నాటికి ప్రీఫ్యాబ్ మరియు స్థిరమైన సాంకేతికలను ఉపయోగించి పూర్తి చేసాము. నాల్గవ సంవత్సరం శాశ్వత క్యాంపస్ నుంచి పాక్షికంగా పనిచేయించాము. మొదటి బ్యాచ్ విద్యార్థులు వారిచివరి సంవత్సరం శాశ్వత క్యాంపస్‌లో గడిచేలా ఏర్పాటు చేసామన్నారు.

**ప్రభాతవార్త : విద్యా కార్యక్రమాల మాటేమిటి?**

**డైరెక్టర్** : తిరుపతి ఐఐటిలో 2015 విద్యా సంవత్సరం బిటెక్ సివిల్,కంప్యూటర్,,ఎలక్ట్రికల్ ఇంజనీర్,మెకానికల్ ఇంజనీరింగ్‌తో ప్రస్తానం ప్రారంభించాము. 106 మంది విద్యార్థులతో ప్రస్థానం ప్రారంభించారు.2018లో కెమికల్ ఇంజనీరింగ్ బిటెక్‌లో ప్రారంభించారు. పరిశోధనల ద్వారా 2017లో ఎంఎస్,పిహెచ్‌డిల ద్వారా విద్యావ్యవస్థను విస్తరించుకున్నాము. 2018లో ఎంటెక్ ప్రారంభించాము. ఇప్పుడు 11 ప్రత్యేక రంగాల్లో అందుబాటులోకి తెచ్చాము. అదనంగా సైన్స్ విభాగాలు కెమిస్ట్రి, మ్యాథమ్యాటిక్స్‌మరియు స్టాటిస్టిక్స్,ఫిజిక్స్‌లో ఎంఎస్‌సి ప్రారంభించాము. 2022లో ఇన్‌స్టిట్యూట్ పబ్లిక్‌పాలసీలో మాస్టర్ ప్రోగ్రామ్స్‌ను ప్రవేశపెట్టడం ద్వారా పాఠ్యాంశాలను మరింత వైవిద్యపరిచింది. ఇలా అమలు చేసిన ఐఐటిల్లో భారత దేశంలో మూడవదిగా అనతి కాలంలోనే ఎదిగింది. సంస్థలో నేడు సుమారు 1700 మంది విద్యార్థుల భాగస్వామ్యం సాగుతుంది.47మంది ఎంఎస్ పరిశోధన విద్యార్థులు, 346మంది పిహెచ్‌టి పరిశోధన విద్యార్తులు ఉన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
గుంటూరు మెయిన్ బ్రాంచ్
హిందూ హెస్కూల్ క్యాంపస్ మెయిన్‌రోడ్, గుంటూరు-522003, ☎ 0863-2221751

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) మెస్సర్స్ విజయభువనేశ్వరి కాటన్ ఫ్రైబ్రెస్, ప్రొప్రయిటర్: శ్రీమతి కంచర్ల అరుణ కుమారి, డి.నెం. 4-5-27/11ఎ 4/2, రింగ్ రోడ్డు, గుంటూరు-522007. ఆంధ్రప్రదేశ్. (2) శ్రీమతి కంచర్ల అరుణ కుమారి, భర్త: కె. శంకర రావు, డి.నెం. 4-5-27/11ఎ 4/2, విద్యానగర్, గుంటూరు-522007. ఆంధ్రప్రదేశ్. (3) శ్రీ. కంచర్ల శంకర రావు, తండ్రి: పెద మల్లయ్య, డి.నెం. 4-5-27 4/2వ లేను, విద్యానగర్, గుంటూరు-522007. ఆంధ్రప్రదేశ్. (4) శ్రీ. గుండ పూర్ణ చంద్రరావు, తండ్రి: గాలేశ్వరరావు, డి.నెం. 4-5-29/38/48, 3/7, విద్యానగర్, గుంటూరు-522007. ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ మెస్సర్స్ విజయభువనేశ్వరి కాటన్ ఫ్రైబ్రెస్‌కు సంబంధించి బకాయి రూ. 9,83,91,308.50/- (అక్షరాల తొమ్మిది కోట్ల ఎనభై మూడు లక్షల తొంభై ఒక్క వేల మూడు వందల ఎనిమిది రూపాయలు మరియు యాభై పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచ్ అధీకృత అధికారి తేది 16.11.2016న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 09.01.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.14.01.2025 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 16.11.2016 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ. 9,83,91,308.50/- (అక్షరాల తొమ్మిది కోట్ల ఎనభై మూడు లక్షల తొంభై ఒక్క వేల మూడు వందల ఎనిమిది రూపాయలు మరియు యాభై పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారి నుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 04.04.2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



మిగిలిన షేర్‌హోల్డర్ల యొక్క గమనిక నిమిత్తం ఎగ్జిట్ ఆఫర్
స్కూటర్స్ ఇండియా లిమిటెడ్
(ఒక భారత ప్రభుత్వ సంస్థ)
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : L25111UP1972GOI003599
నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్పఖండ్
గోమ్తీ నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్, ఇండియా-226010: ఫోన్ నం: 0522-3119593
వెబ్‌సైట్ : www.scootersindialimited.com, ఇ-మెయిల్ ID : csscootersindia@gmail.com

ఈ ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన ("ఎగ్జిట్ ఆఫర్ PA") జారీ చేయబడుతూ తెలియచేయునది ఏమనగా, స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ ("కంపెనీ") BSE లిమిటెడ్ ("BSE") నుండి తదనంతరం డిలిస్టింగ్‌కు సంబంధించిన 2024, ఆగస్టు 17న మొదట్లో జారీచేసిన ప్రకటనకు కొనసాగింపుగా డిలిస్టింగ్ ఆఫర్ అనంతరం కూడా ఈక్విటీ షేర్లు కలిగి వుండి కొనసాగించే మరియు SEBI చే ("ఎగ్జిట్ విండో") చే జూన్ 20,2024 నుండి జూన్ 19, 2026కు లేదా అటువంటి మొదట్లోని తేదీ అనుమతి పొందిన, ఈక్విటీ షేర్ (ఎగ్జిట్ ధర) ఒక్కంటికి రూ.31.78/- యొక్క ఎగ్జిట్‌ధర వద్ద ఎక్వైరర్‌కు, వారి ఈక్విటీ షేర్లను ఇవ్వ కోర్యెగల మిగిలివున్న పబ్లిక్ షేర్ హోల్డర్లు ("రెసిడ్యుయల్ షేర్ హోల్డర్లు")కు ఇవ్వబడుతున్న ఎగ్జిట్ ఆఫర్ గురించి తెలియచేయడానికి ఇందుమూలముగా ప్రకటించడమైనది. ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, నవంబర్ 16, 2024న మరియు జనవరి 04, 2025న రెసిడ్యుయల్ షేర్‌హోల్డర్లకు పంపబడింది. మరియు రిమైండర్ నోటీస్ రెసిడ్యుయల్ షేర్ హోల్డర్లకు ఏప్రిల్ 05, 2025న పంపబడుతోంది. ఎక్వైరర్ నుండి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం స్వీకరించిన దానిలో సంబంధిత కేలండర్ నెల యొక్క ముగింపు నుండి పది పని రోజులలోపుగా ("నెలవారీ చెల్లింపు సైకిల్") నెలవారీ ప్రాతిపదికపై చెల్లింపు చేయవలసి వుంటుంది.
కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.scootersindialimited.com వద్ద, రిజిస్ట్రార్ యొక్క వెబ్‌సైట్ www.skylinerta.com వద్ద మరియు ఆఫర్‌కు మేనేజర్ యొక్క వెబ్‌సైట్ www.corporateprofessionals.com కు లేదా క్రింద ఇవ్వబడిన లింక్ స్కాన్ వలన దయచేసి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, అందుబాటులో పొందవలసినదిగా ఇందుమూలముగా ప్రకటించడమైనది లేదా క్రింది లింక్ స్కాన్ చేయండి.

(ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి) (ఎగ్జిట్ దరఖాస్తు ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి) (షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)

ప్రదేశం : లక్నో
తేదీ : ఏప్రిల్ 05, 2025
ఎక్వైరర్ తరఫున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత సంతకందారులు)


కృతజ్ఞత మూడు రూపాల్లో ఉంటుంది. అది గుర్తుంచుకోవడంలోనూ, మాటల వ్యక్తీకరణలోనూ, తిరిగి ఇవ్వడంలోనూ కనిపిస్తుంది.

-ఇ. గిబ్బన్

# కాలం కాని కాలంలో..

తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నిన్నటివరకు వడగాల్పులు నేటి నుంచి వడగళ్లు. ఏదిఏమైనా సామాన్యునికి సైతం 'వడ' దెబ్బ తప్పడం లేదు. వేసవి తాపాన్ని ముందుగానే చవిచూసిన వారు అకాలవర్షాలకు ఆశ్చర్య పోతున్నారు. కాలాలు, రుతువులు, కార్తెలు.. ఇవన్నీ ప్రాచీనకాలం నుంచి ఖగోళ శాస్త్రం నుంచి వచ్చినవే. ఉరుములు, మెరుపులు, పిడుగులు ఇవేమీ ఇప్పటివి కాదు. సృష్టితో పాటే పుట్టాయి. అయినా ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాభివృద్ధి జరిగాక ఏక్షణాన ఎక్కడ పిడుగులు పడతాయో చెప్పగలుగుతున్నారు. ఒకప్పుడైతే ఆకాశవాణి మాధ్యమంలో వర్షసూచన చెప్పిన సమయానికి వర్షంరాక, ఇక రాదనుకున్న సమయంలో వానచినుకుల గందరగోళం వలన రైతు దిగాలుపడేవాడు. పనల మీద నున్న పంటను జాగ్రతనతపరచుకునే సమయమూ ఉండేదికాదు. ఇప్పుడలాకాదు. చిరుజల్లుల సవ్వడిలు చిటపటలాడకుండానే వాతావరణ సూచన చెవిన పడుతుంది. ఇలా ఉంటే ఎల్‌నినో పుణ్యమా అని కాలంకాని కాలంలో వానలు,ఎండలు జనాన్ని ఇబ్బంది పెడుతున్నాయి.అకాల వర్షాలు వచ్చినప్పుడల్లా జనంపరుగులు తీస్తున్నారు. అయినా తమ పంట ఉత్పత్తులను కాపాడుకోలేకపోతున్నారు. ప్రధానంగా ఈ రోజుల్లో మామిడి తోటలకు బాగా నష్టం వాటిల్లుతోంది. పూత దశ దాటి కోత దశకు చేరుకునే సమయంలో వర్షాల ప్రభావం మామిడి దిగుబడిపై పడింది. అసలే మామిడి పూత ఆలస్యమైన కారణంగా మామిడి రైతులు లబోదిబోమంటున్నారు. రాబడి మీద ఆశ వదులుకున్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లే ఉంది వారి పరిస్థితి. తెలంగాణలో గురువారం నాడు ఉన్నట్టుండి వాతావరణ పరిస్థితులు మారిపోయాయి. సంగారెడ్డి జిల్లాలో ఒక్కసారిగా పిడుగులు పడి దాదాపు 20 మేకలు మృతిచెందాయి. పిడుగులపై హెచ్చరికలున్నా జీవాల మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం సాధ్యమైన పనికాదు. రెండు,మూడు రోజుల పాటు కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం ముందుగానే హెచ్చరించింది. అయినా హైదరాబాద్ నగరం తడిసి ముద్దయ్యింది. ప్రధాన రహదారులు నీటితో నిండిపోయాయి. పలు చోట్లవృక్షాలు సైతం నేలవాలాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలులతో వర్షానికి నేలకొరిగిన చెట్లను డిఆర్‌డిఎ బృందాలు తొలగిస్తే తప్ప ప్రయాణికులు గమ్యస్థానానికి చేరుకోలేకపోయారు. నగరంలోని భారీ సంపుల వద్ద చెత్తాచెదారం పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డుపడటంతో వరద నీటిలో జనావాసాలు మగ్గిపోయాయి. అటువైపుగా జనం కదలికలు ఆగిపోయాయి. జంట నగరం చాలాసేపు జల దిగ్బంధంలో ఉండిపోయింది. రోడ్లన్నీ ఏరులైపారింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపాటుకు నలుగురు రైతులు బలయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో చెట్లు కొమ్మలు విరిగి రహదారులను దిగ్బంధనం చేశాయి. కుండపోతవర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. సంగారెడ్డి, సిద్ధిపేట, నిజామాబాద్‌లోనూ కుంభవృష్టి కురిసింది. ద్రోణి ప్రభావంతో క్యుములో నింబస్ మేఘాలు ఏర్పడినందున వివిధ ప్రాంతాలలో భారీవర్షాలు కురిశాయి. ఈ విషయాన్ని వాతావరణశాఖ ముందుగా చెప్పినా అప్రమత్తమయ్యే అవకాశం లేని చోటల్లా పంటలు నాశనమయ్యాయి.కళ్లాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. మరో మూడు రోజులు ఇలాంటి పరిస్థితులే ఉన్న కారణంగా వాటిని సంరక్షించుకోవడం కష్టమే. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గురువారం గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ ఉష్ణోగ్రతల కంటే మూడు డిగ్రీలు సెల్సియస్ మేరతగ్గాయి. నేడో రేపో ఉత్పత్తులు చేతికంది మార్కెట్‌కు తోలితే రాబడి దొరకబుచ్చుకోగలమన్న కన్న ధాన్యం, మామిడి కాయలు నేలనంటాయి. వ్యవసాయ మార్కెట్‌లలో ఎండబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. ఒకవేళ ఎండకు ఎండే పరిస్థితి వచ్చినా మొలకలొచ్చేస్తాయి. కొనేవారెవరూ ఉండరు. ఆరబెట్టిన పొగాకు వానకు తడిసింది. రోడ్లపై ఆరబోసిన ధాన్యాలన్నీ పాడయ్యాయి. పసుపు,మక్కలు తడిసిపోయాయి. మిర్చిబస్తాలు తడిసాయి. టమోటో తోటల్లోకి చేరిన నీరు ఆ పంట ఉత్పత్తులకు ఏమేరకు నష్టం చేకూరుస్తాయో అప్పుడే చెప్పలేం. ఆంధ్రా ప్రాంతంలో శుక్ర, శనివారాలు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోస్తాజిల్లాలో పిడుగులు పడే అవకాశమున్నందున గాలివానకు తడిసి ఏ చెట్టు కిందకో చేరాలనేప్రయత్నం చేయవద్దని విపత్తు నిర్వహణ సంస్థ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. ఇలాంటి వర్షాలు పంటలకు ఎంత నష్టం కలిగిస్తాయో అంతేస్థాయి నష్టాలను భాగ్యనగర వాసులకు కలిగిస్తాయి. ట్రాఫిక్ రద్దీగా తయారై జనం ముందుకు కదిలేఆస్కారం కనిపించదు. నేలవాలిన చెట్లు, తెగిపడిన విద్యుత్ తీగలు ఇవన్నీ జనజీవనాన్ని స్తంభింపచేసే ఆటంకాలే! వరదనీటిలో మునిగిపోయిన వాహనాలకూ నష్టమే. నగరంలో తెరచి ఉన్నమ్యాన్‌హోళ్ల ఆచూకీ తెలియకపోతే ఆనక ఇబ్బంది పడాల్సిందే.ప్రజలు అందుచే వానాకాలంలో డీప్ మ్యాన్‌హోళ్ల దగ్గర ఖచ్చితంగా ఒక జవాబుదారీ వ్యక్తిని పురమాయించాలి. విశేషంగా చెప్పదగిన విషయం భారీ వర్షాల దెబ్బకు పెద్ద ప్రజలు ఎత్తున గాలి వీచి చార్మినార్ నిర్మాణం ఉంచి పెచ్చులు ఊడిపడ్డాయి. ఇలా జరగడం ఇదే మొదటిసారి కాకపోవడంతో ఆ ప్రాంతానికి వచ్చిన పర్యాటకులు భయభ్రాంతులయ్యారు.ఇలాంటి భారీవర్షాల వల్లదెబ్బతినకుండా జంట నగరాల్లోని చారిత్రిక కట్టడాలను సంరక్షించేందుకు ప్రత్యేక ఆర్కియాలజీ టీమ్‌ను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి.

మనుషులను వారి మిత్రుల్ని బట్టి, వారి స్వభావాన్ని బట్టి అంచనా వేయవచ్చు.



స్వీడెన్‌బర్గ్

వయస్సులో ఉన్నప్పుడే మంచి పనులు చేయి. ఆలస్యం అయితే కాలం నీ చేతిలో ఉండదు.



స్పెన్సర్

# ప్రజావాక్కు



### విద్యా హక్కులపై ముసురు

**భూములపై** వివాదం మళ్లీఒక్కసారిగా చర్చనీయాంశంగా మారింది. గచ్చిబౌలిప్రాంతంలోని విశ్వవిద్యాలయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభించడంతో విద్యార్థులు, అధ్యాపకులు, సామాజిక కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈభూములు మొదట విశ్వవిద్యాలయానికి ఎలా కేటాయించబడ్డాయి? ఇప్పుడు ప్రభుత్వంవాటినిస్వాధీనం చేసుకోవడాన్నిఎలా సమర్థించుకోవచ్చు? ఈ ప్రశ్నలు గంభీరంగా మారాయి. హైదరాబాద్‌విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూములు విద్య, పరిశోధన, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలి అనే నిబంధనలున్నాయి.తాజాగా సుప్రీంకోర్టు ఈ భూసేకరణవ్యవహారంపై కీలకతీర్పు వెలువరించింది. విశ్వవిద్యాలయ భూములను మౌలిక సదుపాయాల కోసం వినియోగించడంలో పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని, విద్యార్థులప్రయోజనాలను దృష్టిలోఉంచాలనికోర్టు స్పష్టంగా పేర్కొంది.అంతేకాక, ఈభూముల స్వాధీనంపై తక్షణ స్టేవిధిస్తూ, మరింత విచారణ అవసరమని ప్రకటించింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### కాలనీలలో ఇండ్ల స్థలాల కబ్జాలు?

**గతంలో** ప్రభుత్వ ఆర్థిక సహాయంతో పేద ప్రజలకు పంచిన ఇండ్లస్థలాలు కబ్జాలుచేస్తున్నారు.ఇంటి ప్రక్కవారు కొంత స్థలాలు ఆక్రమించుకొనికొన్ని గజాలస్థలాలలో మరుగుదొడ్డి స్నానం గదులను నిర్మించడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ తహసిల్దార్ కార్యాలయాలలో ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. వికలాంగులకు సంబంధించిన ఇండ్ల స్థలాలు ఈవిధంగా కబ్జాలకు జరుగుతున్నాయి. అడిగితే దాడులు దౌర్జన్యాలు గొడవలు దూషణలు చేస్తున్నారు. రెవిన్యూశాఖవికలాంగుల సంక్షేమశాఖ తప్పనిసరిగా కబ్జాలకు గురైన వికలాంగుల భూములను వారికి ఇప్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### ఉపాధ్యాయుల కొరత

తెలంగాణ ఆదర్శపాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. విద్యార్థులకు ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడు కూడాలేడు. ఉపాధ్యాయులను వలంటీర్లుగా నియమించుకుని అరకొరజీతాలతో నెట్టుకుస్తుంది ప్రభుత్వం. ఉపాధ్యాయులకొరతవలనవిద్యార్థులలోక్రమశిక్షణ లోపిస్తుంది.

-జి. ప్రశాంత్, గోధుర్, జగిత్యాల జిల్లా

### నేరాలు.. ఘోరాలు

**నవ మాసాలు** మోసి రక్తధారలతో కన్నతల్లికి తన బిడ్డల యోగక్షేమం కోసం ఎటువంటి త్యాగానికైనా తయారుగా ఉంటుందే. ఆ దేవుడు సృష్టించెను తనకు మారుగా అన్న కీర్తిని పొందినది మాత మాత్రమే.అమ్మ మొదటిగురువు, దైవం. తరువాత వరుసగా తండ్రి, విద్య నేర్పిన గురువు, నాలుగవ వారు దేముడు అని అన్ని శాస్త్రాలు విశదంగా చెప్పాయి. అటువంటి తల్లులు ఈ మధ్య తమ వివాహేతర సంబంధాలకు అడ్డు వస్తున్నారని తన పిల్లలను అతి క్రూరంగా చంపి, కట్టుకున్న భర్తను వదిలి లేదా అతన్నికూడా మట్టుబెట్టి పరపురుషుని చెంత చేరుతున్నారు.అలాగే భర్తలు కూడా భార్యలను పిల్లలను అంతమొందించి ప్రియురాళ్ల పాలన పడుతున్నారు. చివరకు జైళ్లకు చేరుతున్నారు. మరి వీళ్ల ఆశించినది దక్కినట్టా?

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### న్యాయ స్వతంత్రతే శ్రీరామరక్ష

**భారత** రాజ్యాంగ లక్షణాలలో ఒకటి న్యాయ స్వతంత్రత కూడా ఒక భాగం అయితే ఇప్పుడు అదే ప్రమాదంలో పడింది. ఎప్పుడెప్పుడు కొలీజియంలో తప్పులు దొరుకుతాయా అని ఎదురుచుస్తున్నట్టు ఉందిప్రభుత్వం పరిస్థితి.ఎందుకంటే జాతీయ న్యాయనియామకాల చట్టంతెచ్చి తలఉపేవాళ్లను నియమించుకోవాలి అని ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నది. తల ఊపి తీర్పులు చెబితే న్యాయమూర్తుల పదవీ విరమణ తరవాత పెద్దల సభకు పంపే ఏర్పాటుచేస్తుంది. ప్రభుత్వం లేదా గవర్నర్ గిరి అయిన ఇచ్చే సాంప్రదాయం ఉంది. ఇదే ఉదంతాలు జస్టిస్ రంజన్ గొగోయ్ కేస్‌లోను, జస్టిస్‌నజీర్ కేస్‌లోను చూడొచ్చు. రాజ్యాంగ సవరణ చట్టంను కొట్టివేస్తూ జస్టిస్ కెహార్ ఇచ్చిన తీర్పులో రాజ్యాంగం హామీపడిన హక్కులను రక్షించాలంటే న్యాయస్థానాల స్వతంత్రతను కాపాడడం ఒక్కటే మనం చేయాల్సింది.

-మిథునం, హైదరాబాద్

### ప్రమాదకరం !

ఈమధ్య కొందరు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డు దాటుతున్న పాదచారులని ఢీకొడుతూ వారి ప్రాణాలు పోవడానికి, అంగవైకల్యానికి కారణమవుతున్నారు. ట్రాఫిక్‌రూల్స్ పాటించమని, హెల్మెట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనం పైన ఇద్దరు కంటే ఎక్కువ మంది ప్రయాణించవద్దని, అతివేగం వద్దని జరిమానాలు విధిస్తున్నా కొందరు అసలు లెక్కచేయడం లేదు.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# శాస్త్రం ఒకటే.. భాష్యాలే వేరు!

*సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్టులైన మన పూర్వీకులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తత్వరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించి ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి కానీ పొగడ్తల్లో కాదు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, వైజ్ఞవిజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరూ పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతలకోసం కొందరు స్వామిజీలు శాస్త్రాలను వక్రీకరిస్తున్నారనే అనుమానాలకు బలం చేకూర్చేవిధంగా వ్యవహరించకూడదు. ఏదిఏమైనా పంచాంగశ్రవణ కర్తలు శతాబ్దాలతరబడి అనాదిగా వస్తున్న పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.*

**దామెర్ల సాయిబాబ**

ఏ శాస్త్రమైనా మధించే కొద్దీ కొత్త విషయాలను ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు స్వామిజీలు, పీఠాధిపతులు, ఇతర వైజ్ఞానిక సంపన్నులు వాటిలోని ఆంతర్యాన్ని, మారిన కాల,మాన పరిస్థితులకు అనుగుణంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో విషయాలు అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన, వాటిని బోధించే పెద్దలపైన వాటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసమే కాదు, ఆరాధన కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే పెద్దల పాత్రేకీలకం. అందుకే వారు ప్రవచించడం, ప్రబోధించడమేకాదు వీలైనంతవరకు ఆచరించి చూపించే విధంగా ఆదర్శప్రాయంగా వారి ప్రవర్తన, వ్యవహార శైలి, వేషభాషలు కూడా వారి గౌరవం పెంచేలా ఉండాలి. అందుకు భిన్నంగా ప్రవర్తన ఉన్నట్లు ప్రజలు గ్రహిస్తే వారి బోధనలకు ప్రవచనాలకు ఏమాత్రం విశ్వసనీయతఉండదు. అందుకే కొందరు మఠాధిపతులకు, స్వామిజీలకు, పీఠాధిపతులకు ఎక్కడలేని ప్రజాదరణ ఉండి, జనం వారి ప్రవచనాలు వినేందుకు తండోపతండాలుగా తరలివస్తుంటే మరికొందరు స్వామిజీల ప్రసంగాలకు, రాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలి జనాన్ని తరలించాల్సి వస్తుంది.వాస్తవంగా భారత్‌లో శాస్త్రాలకు కొరతలేదు. ఏదిఎప్పుడు ఎలా చేయాలో అనే వివరాలు చాలాస్పష్టంగా మన పూర్వీకులు శాస్త్రాల్లో స్పష్టంచేశారు. దాన్ని అర్థంచేసుకొని అన్వయించుకోవడంలోనే అసలు విషయం దాగిఉంది. తెలుగు ప్రజలకు ప్రధానమైన పండుగలలో పవిత్రమైనది తొలి పండుగ ఉగాది. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా ఈ పండుగకు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవాధారం. అవి నూతన ఉత్తేజాన్ని ఇస్తాయనే విషయాన్ని కాదనలేం. అన్నింటికంటే మించి పల్లె సీమలకు ముఖ్యంగా రైతుల జీవనంతో ఈపండుగ కొంతవరకు ముడి పడి ఉంది. వ్యవసాయానికి సంబంధించి రైతులు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసుకునేందుకు ఈ పండుగసందర్భంగా స్వామిజీలు, పీఠాధిపతులు, పండితులు చేసే పంచాంగ శ్రవణంపై ఆధారపడుతుంటారు. ఉగాదిరోజు తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామంలో సైతం రాబోయేకొత్త సంవత్సరంలో వర్షాలు ఎలాఉన్నాయి? ఏ పంటలకు అనుకూలం? ఆదాయ వ్యయాల పరిస్థితి, ప్రభుత్వాల పరిస్థితి కూడా పంచాంగ శ్రవణంలో పంచాంగం చూసి పండితులు వివరిస్తుంటారు. అందుకోసం గ్రామాల్లో ఉన్న రైతులు ఉగాది రోజు సాయంత్రానికి దేవాలయాల వద్దనో, లేక గ్రామపంచాయతీ కార్యాలయాల వద్దనో అవీఇవి కాకపోతే రచ్చబండల వద్ద సమావేశమై పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధాభక్తులతో ఆలకిస్తారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రభుత్వం అధికారికంగానే ఈ పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేయడం ఎంతోకాలంగా ఆనవాయితీగా వస్తున్నది. రాష్ట్రం విడిపోయిన తరువాత రెండు తెలుగురాష్ట్రాల్లోనూ ఈ పంచాంగ శ్రవణాలు జరుగుతున్నాయి. ఎందుకోఏమోకానీ రానురాను పంచాంగ శ్రవణాలు శాస్త్రానికి క్రమేపి దూరంఅవుతున్నా యోమోననే అనుమానాలు సామాన్యుల్లో సైతం రేకెత్తిస్తున్నాయి. పర్యావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. వరుణదేవుడి అడుగులు వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకే అందడంలేదు. ఇక పంచాంగాలు లెక్కకు మించి తయారు చేస్తున్నారు. కానీ ఒక్క విషయం ఎన్ని పంచాంగాలు వచ్చినా, ఎన్నిరకాలుగా అన్వయించినా శాస్త్రం మాత్రం ఒక్కటే. కానీ అన్వయించే శాస్త్రుల ఆలోచనలను, అవసరాలను బట్టి అవి మారిపోతున్నాయి.ఇందులో కూడా రాజకీయాలు ప్రవేశించాక పరిస్థితి మరింత దిగజారింది.


## ఒక్క మాట

ప్రతి యేడాది ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించి పార్టీ ఆఫీసుల్లో ఈ పంచాంగ శ్రవణం జరిపించుకుంటారు. కానీ ప్రతి పార్టీకి కొత్త సంవత్సరంలో ఎదురు ఉండదని, ముఖ్యంగా ఆపార్టీ నేత జాతకం ప్రకారం ఆయన మాటకు తిరుగు ఉండదని అధికారంలో ఉన్నవారైతే తిరిగి అఖండ విజయం సాధిస్తారని, ప్రతిపక్షంలో ఉన్నవారైతే అధికారంలోకి రావడం ఖాయమని చెబుతుంటారు. ఈసారి కూడా మొన్నటి విశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా ఆదివారం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి పంచామాది, సప్తమాధిపతి వెళ్లి బుధ మహాదశ మొన్ననే ప్రారంభమైందని ప్రముఖ పండింతులు తన పంచాంగ పఠనంలో వెల్లడించారు. రిజిస్ట్రేషన్లు పెరిగి రియల్ ఎస్టేట్‌రంగం పరుగులు పెడుతుందని చెప్పారు. రాజు ఒంటిచేత్తో బాధ్యతలు మోస్తారని, సేనాధిపతి శని అయ్యాడని, శాంతిభద్రతల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలు మెచ్చే విధంగా పాలన చేస్తారని వివరించారు. ఇక బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన పంచాంగ పఠనం కార్యక్రమంలో మరొక ప్రముఖ పండితులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదవీగండం ఉంటుందని చెప్పారు. కుజుడు నీచస్థానంలో ఉండటంతో ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు నామమాత్రంగానే అమలు అవుతాయని, రైతులను పట్టించుకునే పరిస్థితి ఉండదన్నారు. పాలకులు పదవులు కాపాడుకోవడమే ముఖ్యంగా పనిచేస్తారని, ప్రభుత్వం నడిపేందుకు ఇబ్బందులు ఎదురవుతాయని, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ప్రజాభీష్టం మేరకు ఈ యేడాది ఆయనకు ముఖ్యమంత్రిగా పట్టంకట్టే అవకాశం ఉందని చెప్పారు. ఇక కాంగ్రెస్ పార్టీ గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పంచాంగశ్రవణ కార్యక్రమంలో ఇంకొక ప్రముఖ పంచాంగ శ్రవణకర్త ఈసారి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, సంక్షేమపథకాలు బాగుగా అమలు అవుతాయని వెల్లడించారు.దేశమంతా గృహనిర్మాణపథకాలు అమల వుతాయన్నారు. ఇక బిజెపి రాష్ట్ర కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పంచాంగ పఠనం కార్యక్రమంలో పంచాంగ కర్త నరేంద్రమోడీ ఈయేడాది చండశాసనుడుగా ఉండబోతున్నారని ప్రపంచానికే దిశానిర్దేశనం చేయనున్నారనిచెప్పారు. భారతదేశ రాశి మకర రాశి. రామనామం దేశానికి అనుకూలమని, ఎంతమంది రామనామం జపిస్తే అంతమంచిదని సూచించారు. ఇక తెలంగాణ టిడిపి తన ప్రతిష్టను పెంచుకుంటుందని జ్యోతిష వాస్తు పండింతులు నాయకంటి మల్లిఖార్జున శర్మపంచాంగ శ్రవణంలో పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి ఆధ్వర్యంలో కూటమిగా ఏర్పడి తెలంగాణలో విజయం సాధిస్తుందని చెప్పారు. పంచాంగాలకుమూలమైన శాస్త్రం ఒక్కటే. శాస్త్రులే వేరు.కానీ వారివారిభాష్యాలు పూర్తిగా పరస్పర విరుద్ధంగా సాగాయి. ఇందులో ఏది నిజమో, ఏదికాదో కాలమే నిర్ణయించాలి. అందులో ఒక్కటి మాత్రమే వాస్తవరూపం దాల్చే అవకాశంఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పంచాంగ శ్రవణాలు ఇందుకు భిన్నంగా జరగలేదు. ఇలాంటి పంచాంగ శ్రవణాలవల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతున్నది. రాజకీయ నేతల కోసం కొందరు స్వామిజీలు, పంచాంగ శ్రవణకర్తలు శాస్త్రాలను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు జనంలో బలపడుతున్నాయి. ముఖ్యంగా హిందూమత సంప్రదాయాన్ని, దైవాలను విశ్వసించేవారిలో ఎలాంటి ప్రభావం చూపుతాయో పండితులు, స్వామిజీలు ఆలోచించాలి. సాంకేతిక పరిజ్ఞానం ఇంత పెరుగుతున్నా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి విజ్ఞానం అందుబాటులోకి వస్తున్నా అంతకు రెట్టింపు స్థాయిలో మానసిక ఒత్తిడి నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవంపట్ల మొగ్గుచూపేవారి సంఖ్య క్రమేపీ పెరుగుతున్నది. ఇక సంసారమగ్నుడైన మానవుడి మనోవ్యాకులతను పోగొట్టేందుకు సుఖ దుఃఖాలను సమానంగా చూసేందుకు, పాపపుణ్యాలను వివరించి వాటి వల్ల సంభవించే ఫలితాలు తెలిపిసన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్టులైన మన పూర్వీకులు ఎన్నోగ్రంథాలు రచించారు. సామాన్యలకు సైతం అర్థమయ్యే రీతిలో తత్వరహ స్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించి ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీ పడాలి కానీ పొగడ్తల్లో కాదు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, వైజ్ఞవిజ్ఞా నసంపన్నులు తదితర పెద్దలందరూ పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతల కోసం కొందరు స్వామిజీలు శాస్త్రాలను వక్రీకరిస్తున్నారనే అనుమానాలకు బలం చేకూర్చే విధంగా వ్యవహరించకూడదు. ఏదిఏమైనా పంచాంగ శ్రవణ కర్తలు శతాబ్దాల తరబడి అనాదిగా వస్తున్న పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడొద్దు

**డా.పోలం సైదులు**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలు ముగిశాయి. అతిత్వరలో పరీక్షా ఫలితాలు రాబోతున్నాయి. అందులో మొదటగా ఇంటర్మీడియట్ ఫలితాలు,ఆతర్వాత పదవ తరగతి పరీక్షల ఫలితాలు రాబోతున్నాయి. ఈ విద్యాసంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలలో స్వల్ప మార్పులో భాగంగా గ్రేడ్ సిస్టమ్ వదిలేసి మార్కులు ఇవ్వబోతున్నారన్న విషయం అందరికి తెలిసిందే. కావున విద్యార్థులు ప్రణాళికలు రూపొందించుకోని,రేయింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాశారు. తల్లిదండ్రులు సైతం ర్యాంక్‌లు, గ్రేడులు, మార్కులు అంటూపిల్లలపై ఒత్తిడిపెట్టి ఉంటారు.అలాగే కార్పొరేటు పాఠశాల పిల్లలపై వారి తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్యం ఒత్తిడిపెంచి చదివించి ఉంటారనడంలో ఎలాంటి అవాస్తవం లేదు. ఆయా పరీక్షలు ఫలితాలొచ్చాక పొరపాటున తమ హాల్ టికెట్ నంబర్ కనబడకపోయినా, అనుకున్నన్ని మార్కులు,గ్రేడులు రాకపోయినా కొంతమంది విద్యార్థులు క్షణికావేశంలో తమ ప్రాణాలను తీసుకుంటుంటారు. గతంలో ఇంటర్మీడియట్ బోర్డులో కంప్యూటర్‌లో వచ్చిన సాంకేతికలోపం వలన జరిగిన నష్టం ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యతో వారిప్రాణాలు తీసుకోవడం,ఆ తర్వాత సరిదిద్ది ఎన్నిమార్కులు వేసినా ఏం లాభం? పోయిన ప్రాణాలు తిరిగివచ్చాయా ?అందుకే అలాంటి సంఘటనలకు గురికాకుండా ముందుజాగ్రత్తతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చొరవతీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఎందుకంటే ప్రత్యేకంగా ఎక్కువ ఆత్మహత్యలు పదవతరగతి ఇంటర్మీడియట్ ఫలితాలతో ముడిపడి ఉంటాయి. కావున వీటిని శాశ్వతంగా ఆపుటకు ప్రతిఒక్కరు పాటుపడాలి. మరీముఖ్యంగా ప్రభుత్వంఎస్సెసి బోర్డు, ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాలను వెలువరించే సందర్భాలలో ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాలి.




ఎలాంటి సాంకేతికలోపాలు జరగకుండా ముందుజాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనాఉన్నది. కారణం ఎవరో ఒకరయ్యి,విద్యార్థుల మరణానికి కారకులయితే,ఆ తరవాత వారు ఎంత సరిదిద్దుకున్న వారిప్రాణాలను వెనక్కితీసుకు రావడం కుదరదు. విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి. తర్వాత ఎంతోజీవితం ఉంటుంది. ఒక్కసారి చరిత్రను తిరగేయండి! ప్రపంచంలో ఎవరైతే ఆవిష్కరణలు గావించారో,ప్రత్యేక ప్రాధాన్యత కలిగివున్నారో,నేడు మనం వారిని ఆదర్శంగా తీసుకుంటూ,మన పాఠ్యాంశాలలో వారిగురించి చదువుతున్నామో ..వారందరు ఒకేసారి హఠాత్తుగా విజయ తీరాలకు చేరుకోలేదు. ఎన్నో ఓటములు, ఎంతో కష్టంతో వారు ఆయాస్థానాలను అధిగమించారు. అంతెందుకు మన పాఠశాలలో,కళాశాలలో బోధించే ఉపాధ్యాయులలో కొందరు ఎస్సెసి,ఇంటర్ విద్యలో తప్పిన సబ్జక్ట్సులలోనే ప్రావీణ్యం గావించి, ఆ సబ్జెక్ట్‌నే బోధించి, ఉత్తమ ఉపాధ్యాయులని అనిపించుకుంటున్నారు. ఈ పోటీప్రపంచంలో ఏదో సాధించుకోవడానికి పరుగులు తీస్తుంటారు. ఆ క్రమంలోనే వివిధ కారణాలతో ఒత్తిడికి గురై ప్రాణం మీదికి తెచ్చుకుంటారు. మనం చదివే బట్టీ చదువుల వలన ఎలాంటి ప్రయోజనం చేకూరకపోగా, అనుకున్నది జరగకపోతే ప్రాణాలను తీసుకోవటానికి ప్రేరేపిస్తుంది. ఏ విషయానైనా విపులంగా అర్థం చేసుకొని చదవండి, పరిశీలన, అన్వేషణలతో పొందేజ్ఞానం మనకెంతో ఉపయోగపడుతుంది. ఇంకా మనకిష్టమైన రంగాన్ని ఎంచుకొని కష్టపడితే అనుకున్నది సాధించవచ్చు. అందులోసైతం మొదట ఓటములు ఉండవచ్చు.గానీ అలుపెరుగకుండా ఇష్టంతో ప్రయత్నమిస్తే గమ్యాన్నీ చేరుకోవచ్చు. జీవితమంటే అకాడమిక్ పరీక్షలలో పాస్,ఫెయిల్‌కాదు.ఎంతో భవిష్యత్తుతో కూడుకొని ఉండి,మీ అభీష్టం మేరకు మీకు, మీతల్లిదండ్రులకు, సమాజానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చిపలువురికి ఆదర్శంగా నిలవాల్సినఅవసరం ఉంటుంది. కావున ఏవిద్యార్థి కూడా క్షణికావేశానికి గురికాకూడదు. ●

# అసాంఘిక చర్యల కట్టడికి తీర రక్షణదళ సేవలు

**రామ కిష్టయ్య సంగన భట్ల**

భారత తీర రక్షణ దళం,నావికాదళం, మత్స్య శాఖ, రెవెన్యూ శాఖ (కస్టమ్స్), కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పనిచేస్తుంది. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి తీర గస్తీకి నౌకదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలింగ్ సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్ని పిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీరరక్షణ దళ స్థాపన కోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్ర సేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళం భాగస్వామ్యంతో నాగ్‌చౌధురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగష్టు 1971లో, భారతదేశంలోని విస్తారమైన తీరప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించడానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణ శక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు,మౌలిక సదుపాయాలు,సిబ్బందిసంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి, భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం, స్మగ్లింగ్ నిరోధక,చట్ట అమలు పనుల కోసం భారత నావికాదళానికి చెందిన సిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్ర నాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేసారు.రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ ఆవశ్యకతను, దాని స్థాపనలో నేవీ సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. అడ్మిరల్ కోహ్లీ సిఫారసుపై, రక్షణ కార్యదర్శి 1974 ఆగస్టు 31 న కేబినెట్ కార్యదర్శికి నోట్ సమర్పించారు. పర్యవసానంగా, 1974 సెప్టెంబరులో, భారత మంత్రివర్గం ఖుస్రో ఫరాముర్జ్ రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీ కమిటీని ఏర్పాటు చేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత చట్ట అమలులో అంతరాలను పరిశీలించడానికిభారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాలు,బొంబాయి హై నుండి చమురు ఆవిష్కరణ సముద్ర చట్ట అమలు రక్షణ సేవఅవసరాన్ని మరింత నొక్కి చెప్పింది. ఈ కమిటీ 31



జూలై 1975న రక్షణ మంత్రిత్వ శాఖలో ఇండియన్ కోస్ట్ గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈ సేవను హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ క్రింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరా గాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వశాఖ క్రింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫార్సును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు. 1 ఫిబ్రవరి 1977 న తాత్కాలిక ఇండియన్ కోస్ట్ గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదిలీ చేయబడ్డాయి. కోస్ట్ గార్డ్ చట్టంలో రక్షణదళం విధులు అధికారికంగా నిర్వచించబడ్డాయి. దీనిని భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికాదళానికి చెందిన వైస్ అడ్మిరల్ వి. ఎ. కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీ దేశాయ్ గార్డ్ ఆఫ్ ఆనర్‌ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయటానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు. కాని ఆర్థిక వనరుల సంక్షోభం కారణంగా ఈ ప్రణాళిక పూర్తి లక్ష్యం నెరవేరలేదు. ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారికంగా 18 ఆగస్టు 1978న భారత పార్లమెంట్ కోస్ట్‌గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించబడింది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసిజి) ఒక ప్రత్యేక సముద్ర నేవీచట్టం కలిగి ఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్‌అండ్ రెస్క్యూఏజెన్సీ. రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది. ఇది భారత దేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది, సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐ.సి.జి) ప్రపంచంలోని ఇతర కోస్ట్‌గార్డ్‌తో కలిసి సమన్వయంతో పని చేస్తుంది. మే 2005లో, పాకిస్థాన్ మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీ (పిఎంఎస్‌ఎ) తో సంబంధాలు ఏర్పరచుకోవడానికి ఐసిజి అంగీకరించింది. 2006లో, ఇండియన్ కోస్ట్ గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008 ముంబై దాడుల తరువాత, భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్, ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టర్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్ని విషయాలలో కేంద్ర రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. కృత్రిమ ద్వీపాల రక్షణ, సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరం గురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్ శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ, ప్రాదేశిక అంతర్జాతీయ జలాల్లో చట్ట అమలు, తదితర కార్య క్రమాలను నిర్వహిస్తుంది. ●

# గత ప్రభుత్వంలో పట్టించుకున్న వారులేరు

- మన ఇల్లుమన లోకేష్ కార్యక్రమంలో ఓ వృద్ధురాలి భావోద్వేగం
- నడవలేకపోతున్న వృద్ధురాలి వద్దకు స్వయంగా వెళ్లి ఇంటి పట్టా అందించిన మంత్రి లోకేష్

**మంగళగిరి,ఏప్రిల్4,ప్రభాతవార్త :** మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమంలో మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన అడిగొప్పల మల్లీశ్వరి



అనే వృద్ధురాలు భావోద్వేగానికి గురయ్యారు. దాదాపు పదేళ్ల నుంచి మంగళగిరి రత్నాలచెరువులో నివాసం ఉంటున్నాం. రహదారి సౌకర్యం, తాగునీరు లేక ఇబ్బందులు పడ్డాం. అద్దె ఇళ్లలో జీవనం సాగించాం. ఎన్నికల సమయంలో రోడ్లు నిర్మిస్తామని, పట్టాలు ఇస్తామని లోకేష్ గారు హామీ ఇచ్చారు. అన్నట్లుగానే రోడ్లు వేశారు, పట్టాలిచ్చారు. ఇబ్బందుల్లో ఉన్న మాలాంటి వారికి అండగా నిలిచిన ఆయన, ఆయన కుటుంబం చల్లగా ఉండాలి. ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. గత ప్రభుత్వంలో ఇళ్లలోకి నీరు వచ్చినా పట్టించుకున్న వారు లేరు. రత్నాలచెరువులో నివాసం ఉంటున్న వారికి లోకేష్ గారు చేసిన సాయం మరువలేనిదంటూ కన్నీటిపర్యంతమయ్యారు. ఇంటి పట్టా అందుకునేందుకు స్టేజి వద్దకు వచ్చిన వృద్ధురాలు నడవలేకపోవడంతో స్వయంగా మంత్రి లోకేష్.. మహిళ వద్దకు వెళ్లి ఇంటి పట్టా అందించారు. కన్నీటిపర్యంతమైన మహిళను ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# జిల్లా స్థాయి దివ్యాంగుల కమిటీ సమావేశం

**గుంటూరు,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** 2025 సంవత్సరానికి జిల్లాస్థాయి దివ్యాంగుల కమిటీ మొదటి సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ, దివ్యాంగుల సంక్షేమ అధికారిణి సువార్తలతో కలసి పాల్గొన్నారు. సమావేశంలో దివ్యాంగుల సంక్షేమం,ట్రాన్స్‌జెండర్స్,సీనియర్ సిటిజన్స్ సంక్షేమంపై తీసుకుంటున్న చర్యలపై




చర్చించారు.ఏజెండాలో పేర్కొన్న వికలాంగుల హక్కుల చట్టం 2016,వికలాంగుల సర్టిఫికేట్లు మరియు యుడిఐడి కార్డులు జారీ,పేదరిక నిర్మూన,వివిధ అభివృద్ధి పథకాలు,వికలాంగుల గుర్తింపు,ఆన్‌లైన్ మోడీ ద్వారా సహాయాలు, ఉపకరణాల సరఫరా,బ్యాంకు రుణాలు పైనసమావేశంలో పాల్గొన ఏన్‌జీవోలు, అసోసియేషన్ ప్రతినిధులు,కమిటీ మెంబర్స్ తో చర్చించి అభిప్రాయాలు సేకరించడం జరిగింది. సదరన్ సర్టిఫికేట్లు జిజిహెచ్‌లో రీ-వెరిపికేషన్ జరుగుతుందని స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. ప్రతినెల ఒక 2రోజు జిల్లాలో వికలాంగులకు స్పెషల్ గ్రీవెన్స్ జరిగేలా చూడాలని సంయుక్త కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.సబ్సిడీ లోన్స్ మంజూరు చేయడంలో గ్యారంటర్‌గా ప్రభుత్వ ఉద్యోగుల షూరిటీతోపాటు ఉద్యోగి పనిచేసే కార్యాలయపు డిడిఓ సంతకం అడుగుతున్నారని, ఈ విషయం బ్యాంక్‌వారి దృష్టికి తీసుకొచ్చి డిడిఓ సంతకాన్నిమినహాయించేలాచూడాలని కోరారు., వికలాంగులు సంక్షేమ అధికారిణి సువార్త మాట్లాడుతూ అంధులకు టచ్‌ఫోన్‌లు ఉన్నాయని వాటిని శాఖాపరంగా అందజేయడం జరుగుతుందని దానికి 18సంవత్సరాలు నిండి ఇంటర్ ఎడ్యూకేషన్ ఉండాలన్నారు.ఎవరైనా అలాంటి వారు ఉంటే టచ్ ఫోన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పి సిఈవో జ్యోతిబసు,జిల్లా పంచాయితీ అధికారి బివిఎన్ సాయికుమార్,డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మీ,డిసిహెచ్ఎస్ ఝాన్సీ లక్ష్మీ,ఎల్‌డిఎం మహిపాల్‌రెడ్డి,పంచాయతీ రాజ్ ఎస్ఈ గుర్రం బ్రహ్మయ్య,జిఎంసి డిసి శ్రీనివాసరావు,డిఎస్‌డిఓ కె.సంజీవరావు,ఏడి ఎడ్యుకేషన్ ఎస్.నిర్మలరాణి, వివిధ వికలాంగుల సంఘాల ప్రతినిధులు,స్వచ్ఛం సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ శాఖ మంత్రి జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

**బాపట్ల,ఏప్రిల్4,ప్రభాతవార్త:** బాపట్ల నియోజకవర్గంలోని రహదారల వెడల్పు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కోరారు.ఈ మేరకు తాడేపల్లిలోని సచివాలయంలో మంత్రిని కలిసి ఎమ్మెల్యే వెగేశన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వెగేశన



నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో రోడ్లు వెడల్పు చేయటంతో పాటు అభివృద్ధి చేయటంతో పాటు అభివృద్ధికి సహాయసహకారాలు అందించాలన్నారు.బాపట్ల నుండి పర్చూరు రోడ్డు, చందోలు నుండి తెనాలి రోడ్డు,కర్లపాలెం నుండి గణపవరం వయా పెద్దపులుగువారిపాలెం రోడ్డు,చందోలు వంతెన నుండి నిజాంపట్నం రోడ్డు,భవనంవారిపాలెం నుండి ఖాజీపాలెం మీదుగా దమ్మన్నవారి పాలెం వరకు ఉన్న రహదారిని వెడల్పు చేయాల్సిన అవసరం ఉందన్నారు.రోడ్లు వెడల్పు అభివృద్ధి జరిగితే నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన రవాణా అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ముస్లింల మనోభావాలను గౌరవించాలి

**-గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్**

**గుంటూరుతూర్పు,ఏప్రిల్4,ప్రభాతవార్త :** వక్ఫ్ బిల్లుకు మద్దతు విషయంలో వైసీపీది ద్వంద్వ వైఖరి అని, లోక్‌సభలో వ్యతిరేకించి,



రాజ్యసభలో అనుకూలంగా ఓటేశారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ మండిపడ్డారు. ఇదంతా జగన్ సూచనతోనే జరిగిందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు మద్దతు విషయంలో వైసీపీ వైఖరిని ఖండిస్తూ శుక్రవారం ఎమ్మెల్యే నసీర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యసభలో మద్దతుపై జగన్ నిజస్వరూపం మైనార్టీలకు అర్థమైందని చెప్పారు. వైసీపీ వెన్నుపోటు రాజకీయాలను చూసి ముస్లింలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. ముస్లిం మత ఆచారాలను తమ స్వార్థం కోసం పాతిపెట్టిన వైసీపీ గుంటూరు జిల్లా మైనారిటీ నాయకురాలు ముస్లింల గురించి మాట్లాడటం, వారిని సామాజిక మాధ్యమాల ద్వారా రెచ్చగొట్టే ప్రయత్నం వారి నీచ స్వభావానికి నిదర్శనమని చెప్పారు.వక్ఫ్ సవరణ బిల్లులోని కొన్ని అంశాలను టీడీపీ వ్యతిరేకించి, జాయింట్ పార్లమెంట్ యాక్షన్ కమిటి లకి ప్రస్థావించటమే కాకుండా, నిర్మొహమాటంగా పార్లమెంట్ లో తెలుగుదేశం పార్లమెంట్ సభ్యులు మాట్లాడారని, దానిపై చంద్రబాబు తన స్పష్టమైన వైఖరి తెలిపారని చెప్పారు. ముస్లిం సమాజం మనోభావాలను గౌరవించటంతోనే ఏ పార్టీ అయినా భారతదేశంలో మనుగడ సాధ్యమని పేర్కొన్నారు.

# పల్నాడు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ సురేష్‌కుమార్

నరసరావుపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఎన్ సురేష్‌కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు వారు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆ స్దానంలో ఉన్న డాక్టర్ రంగారావు గుంటూరుకు బదలీ కావటంతో ఆయన స్దానంలో డాక్టర్ సురేష్‌కుమార్ నియమాకానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. బాధ్యతలు స్వీకరించిన డా.సురేష్‌కుమార్ ప్రస్తుతం వైద్యశాలలో నేత్ర వైద్యనిపుణులుగా విధులు నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తామని ఆయన తెలిపారు. ఆయనకు వైద్యశాల అభివృద్ధి కమిటి ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డితో పాటు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



# 30లోగా ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపుపై 5 శాతం రాయితీ

**-కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరుకార్పొరేషన్, ఏప్రిల్4, ప్రభాతవార్త :** ఆస్తి పన్నుదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపిందని, 202526 ఆర్థిక సంవత్సరానికి సంబందించి మొత్తం ఆస్తి పన్నును ఏప్రిల్ నెలాఖరులోపు చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 202526 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆస్తి పన్నును ఏప్రిల్ 30 నాటికి చెల్లించిన వారికి ఆస్తి పన్నులో 5 రాయితీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జిఓ.ఆర్టీ నం.267 జారీ చేసిందన్నారు. 202526 డిమాండ్ ని మున్సిపల్ శాఖ ఆన్ లైన్ అప్ లోడ్ చేస్తున్నందున,ఈ నెల 7వ తేదీ నుండి 5శాతం రాయితీని వినియోగించుకోవచ్చాన్నారు. కావున ఆస్తి, ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు.



గుంటూరు వార్త

## నరసరావుపేటలో బర్డ్‌ఫ్లూ మృతి పై

# కేంద్ర వైద్య బృందం పర్యటన

**-క్షేత్రస్దాయిలో పర్యటించి వివరాలు సేకరణ**
**-జిల్లా కలెక్టర్‌తో భేటీ**

**నరసరావుపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో శుక్రవారం కేంద్ర వైద్యబృందం పర్యటించింది.దేశంలో బర్డ్‌ఫ్లూ మృతి రెండవది స్దానికంగా నమోదు కావటంతో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో వైద్య బృందం పట్టణానికి చేరుకుంది. బాలయ్యనగర్‌లో చిన్నారి ఆరాధ్య ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా బృందం సభ్యులు మాట్లాడారు. చిన్నారి మృతి చెందటానికి దారి తీసిన పరిస్దితులు అడిగి తెలుసుకున్నారు.



కొన్ని రోజుల ముందు కుటుంబ సభ్యులు తీసుకున్న ఆహారంతో పాటు ఇంటి పరిసరాలకు సంబంధించి వివిధ అంశాలను వారు తీసుకున్నారు. చికెన్ తినటం వలన ఆరోగ్య సమస్యలు ప్రారంభం కావటం జరిగిందా లేదా, ఎలుకలు వంటివి,జబ్బున పడిన కోళ్ళతో చిన్నారి ఇంటి పరిసరాలలో ఆడుకోవటం ఎమైన జరిగిందా అనే విషయాలను వైద్య బృందం అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆ వీధిలో ఉన్న వారితో స్దానిక పరిస్దితుల పై ఆరా తీసారు. దీంతో పాటు ఆరాధ్య కుటుంబ సభ్యులు వినియోగించే చికెన్ షాపుల వివరాలు తెలుసుకుని నేరుగా అక్కడికి వెళ్లారు. చికెన్ షాపులలో ఉన్న మాంసం పరిశీలించారు. కొంత నమూనను సేకరించిల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించేందుకు తమతో తీసుకుని వెళ్లారు. చికెన్ షాపులలో కోళ్ళకు సంబంధించి కొన్ని పరీక్షలు నిర్వహించారు. స్దానికంగా ఉన్న వైద్యుల నుండి మరికొంత సమాచారం తీసుకున్నారు. అన్ని వివరాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిస్తామని బృందంసభ్యులు తెలియచేసారు. వారి వెంట జిల్లా వైద్యధికారి డాక్టర్ బి.రవి, ఆ శాఖధికారులు ఉన్నారు.

**జిల్లా కలెక్టర్‌తో కేంద్ర వైద్య బృందం భేటీ ....**

జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబుతో శుక్రవారం కేంద్రం నుండి బర్డ్‌ఫ్లూ మృతి పై విచారణ చేసేందుకు వచ్చిన వైద్య బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. తమ పర్యటన వివరాలను వారు



కలెక్టర్‌కు తెలిపారు. స్దానికంగా సేకరించిన పలు అంశాలను వారు చర్చించారు. తమజిల్లా అధికారులు తగిన వివరాలు అందించటంతో పాటు విచారణకు పూర్తి స్దాయిలో సహకారం అందిస్తారని కలెక్టర్ వారికి తెలిపారు.వైద్యబృందంతో పాటు జిల్లా వైద్యశాఖధికారులు జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మల్లేశ్వరి, వైద్యులు డాక్టర్ హనుమాకుమార్, రాష్ట్ర ఎపిడమిక్‌విభాగం సభ్యులు బృందంలో ఉన్నారు. కేంద్రం బృందం స్దానిక విచారణ అనంతరం ఎయిమ్స్ ఆసుపత్రిని సందర్శించి అక్కడ చిన్నారిఆరాధ్యకు జరిగిన వైద్య చికిత్స సేవల వివరాలను తీసుకుంటారని అధికారులు తెలిపారు.

# పర్సన్ ఇన్‌చార్జీగా జెసి భార్గవ్ తేజ

**గుంటూరు కలెక్టరేట్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా గ్రంధాలయ సంస్థ గుంటూరుకు పర్సన్ ఇన్‌చార్జీ గా జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ ను నియమించడమైంది తదనుసారంగా ఏప్రిల్ 4వ తేదిన పదవి బాధ్యతలు స్వీకరించారు.




# విద్యుత్తు ఘాతుకానికి ఇద్దరు బలి

**కొల్లూరు, ఏప్రియల్ 4 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని ఈపూరు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో వాతావరణంలో మార్పుల వల్ల బలముగా ఈదురు గాలులు





ఈయడంతో చిలుమూరు శ్రీరామా రూరల్ కళాశాల వెనకవైపు డొంకరోడ్డులో 33కెవి లైన్‌పై తాడిచెట్టు ఇరిగి పడటంతో ఆ గ్రామాలకు కరెంటు పోవడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న కరెంటు సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని ఎల్‌సి తీసుకుని తెల్లవారు ఝాముున 5గంటల సమయంలో విద్యుత్ లైన్లు బాగు చేయడం జరుగుతుంది. రెండు స్దంబాలపై ఇద్దరు చొప్పున బాగు చేస్తుండగా ఒక స్దంభంపై ఉన్న ఇద్దరు బాగు చేసి దిగి రావడం జరిగింది. రెండో స్దంభంపై ఉన్న వారు పోతార్లంక లీల శంకర్ ఇతను దోనేపూడి లైన్‌మెన్ స్వగృహం తెనాలి ఇతనికి భార్య ఒక పాప ఉన్నారు. రెండో వ్యక్తి ఆకుల మహేష్ ఇతను ఈపూరు గ్రామ జూనియర్ లైన్మెన్ స్వగృహం చిలుమూరు ఇతనికి భార్య ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. వారిద్దరూ స్దంభంపై బాగు చేస్తున్న సమయంలో హఠాత్తుగా కరెంటు రావడంతో స్దంభంపై నుంచి క్రింద పడి చనిపోవడం జరిగింది. కొల్లూరు పోలీస్‌లు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు కొల్లూరు ఎస్సై తెలిపారు.

# ఎక్కడైనా కలుషిత నీటి సరఫరాని గుర్తిస్తే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలి : కమిషనరు

**గుంటూరుకార్పొరేషన్, ఏప్రిల్4, ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి రిజర్వాయర్‌ను నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



ఐఏఎస్ ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ నాజ్ సెంటర్ లోని ఎల్ఎల్ఆర్ రిజర్వాయర్, ఎల్ఆర్ కాలనీ, నల్ల చెరువు, చంద్రమౌళి నగర్, రాజేంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి రిజర్వాయర్ ని నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా త్రాగునీటి సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరాని గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే పైప్ లైన్ లీకులను ఎప్పటికప్పుడు మరమత్తు చేయించాలని, త్రాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, కార్మికులు మధ్యాహ్నం సమయంలో డ్రైన్లు శుభ్రం చేయడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ మధ్యాహ్నం సమయంలో కార్మికుల పనితీరుని మెరుగ్గా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, కమర్షియల్ సంస్థలు వ్యర్థాలను రోడ్ల మీద వేయకుండా నోటీసులు ఇవ్వాలన్నారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, డిఈఈ రమేష్ బాబు, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 10న అరుణాచలంకు ప్రత్యేక బస్సు సర్వీసులు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** సత్తెనపల్లి డిపో నుండి అరుణాచలంకు ఈ నెల 10వతేదీ రాత్రి 9 గంటలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ (2+2 పుష్ బ్యాక్) బస్సు బయలుదేరుతుందని డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ బస్సు 11వతేదీన శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ చేరుకొని అదే రోజు రాత్రికి అరుణాచలంకు చేరి దర్శనం అనంతరం తిరిగి 12వతేదీ న కంచికి చేరి కంచి దర్శనం అనంతరం రాత్రికి బస్సు బయలుదేరి 13వతేదీ ఉదయం సత్తెనపల్లికి చేరుతుందన్నారు.

# ఆటో బోల్తాపడి ఒకరు మృతి,13 మందికి గాయాలు

**వినుకొండ,ఏప్రిల్4,ప్రభాతవార్త:** ఆటో అదుపు తప్పి బోల్తాపడటంతో ఒకరు మృతి చెందగా, 13 మందికి గాయాలైన సంఘటన ఏనుగుపాలెం సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. సంఘటన వివరాల మేరకు మండలంలోని ఉమ్మడివరం గ్రామం ఎస్సీ కాలనీ వాసులు కూలీ పనుల నిమిత్తం ఆటోలో ఏనుగుపాలెం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన, ఉమ్మడివరం సర్పంచ్ వీరగంధం ఆనంద్, మండల తెదేపా సీనియర్ నాయకులు పరామర్శించారు.



# బర్డ్‌ఫ్లూ పై ఆందోళన అవసరం లేదు

**- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనూ, పల్నాడు జిల్లాలోనూ బర్డ్ ఫ్లూ పై ఆందోళన అవసరం లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. నరసరావుపేటలో బర్డ్‌ఫ్లూ వైరస్ లక్షణాలతో ఇటీవల బాలిక మృతిచెందిన ఘటనపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రతినిధుల బృందం తాము సేకరించిన వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తెలియజేశారు. సిఎం చంద్రబాబునాయుడు వైద్య బృందం సభ్యులతో బాలిక మృతికి గల కారణాలను చర్చించారు. బర్డ్‌ఫ్లూ వైరస్ లక్షణాలతో పాటు ఇతర అనారోగ్య కారణాలు కూడా బాలిక మృతికి కారణమని స్పష్టం చేశారు. చిన్నారి ఉడికించని మాంసం తినడం, వ్యాధి నిరోధక శక్తి లేకపోవడం, ఎలుకల విసర్జన వలన వ్యాపించే వ్యాధి, అపరిశుభ్రత వాతావరణం వంటి అంశాలను తాము గుర్తించామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వారు వివరించారు. అదే విధంగా చిన్నారి తల్లిదండ్రులతో పాటు స్థానికులకు బర్డ్‌ఫ్లూ లక్షణాలు లేవని బృందం సభ్యులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో యాంటీ వైరల్ డ్రగ్స్‌ను సిద్ధం చేసినట్లు తెలిపారు.

**ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ** ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. చిన్నారి కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజలలో బర్డ్‌ఫ్లూ వ్యాధిపై అనవసర ప్రచారాలను చేయవద్దన్నారు. ఇప్పటికే అనేక పుకార్లతో కోళ్ళ పరిశ్రమ దెబ్బతిన్నట్లు తెలిపారు. చిన్నారి మృతి బాధాకరమని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. జిల్లా వైద్యాధికారులు, కేంద్రం నుండి వచ్చిన ప్రత్యేక వైద్య బృందం ముఖ్యమంత్రికి నివేదిక అందించిన అనంతరం కుటుంబాన్ని ఆదుకునే కార్య క్రమం చేస్తామని, వ్యాధి వ్యాప్తిచెందకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



# కుటుంబ కలహాల నేపథ్యంలో వృద్ధుని హత్య

**విజయపురిసౌత్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** కుటుంబ కలహాల నేపథ్యంలలో పండ్ల హరిచంద్ర (60) అనే వృద్ధుడిని ఆయన కుటుంబ సభ్యులే హత్య చేసిన సంఘటన మాచర్ల మండలం కొత్తూరు గ్రామం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గత నాలుగు నెలల క్రితం పండ్ల హరిచంద్ర తన అల్లుడు బెజవాడ రమేష్‌ను గొడ్డలితో నరికాడు. తలకు తీవ్ర గాయం కావడంతో రమేష్ అప్పటి నుంచి కోమాలోకి వెళ్లిపోయాడు. అతను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అనంతరం హరిచంద్ర ప్రాణభయంతో తెలంగాణ ప్రాంతానికి వెళ్లిపోయి అక్కడే నివాసం ఉంటున్నాడు. కుమారుడు బెజవాడ రమేష్ నాలుగు నెలలుగా కోమాలో ఉండటంతో ఆయన తల్లి కోటేశ్వరమ్మ, తన కుటుంబ సభ్యులతో కలిసి హరచంద్రను హత్య చేసేందుకు పథకం పన్నారు. ఈ నెల 2న తెలంగాణ ప్రాంతంలోని హిల్‌కాలనీ ప్రాంతంలో పండ్ల హరిచంద్రను కిడ్నాప్ చేసి హత్య చేశారు. అనంతరం శవాన్ని మాచర్ల మండలం కొత్తూరు సమీపంలోని పొంలో పడేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# తండాలకు రక్షిత మంచినీరు అందించాలి : ఎమ్మెల్యే

**- అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్ష**


**వెల్దుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గ పరిధిలోని ఎలాంటి తాగునీటి ఎద్దడి లేకుండా మారుమూల తండాలకు సైతం



రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో అయిదు మండలాల ఎస్‌డబ్ల్యూఓలతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్ష నిర్వహించారు. వేసవి దృష్ట్యా ప్రతి గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని నీటి మోటార్లకు ఎలాంటి విద్యుత్తు అంతరాయం, మరమ్మతులు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తాగునీటి విషయంలో ఎలాంటి అడ్డంకులు ఉన్నా నేరుగా ఫోన్ చేసి తనకు తెలియజేయాలన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.1200 కోట్ల నిధులను కేటాయించారన్నారు. త్వరలో మారుమూల గ్రామాలు, తండాల్లో సైతం కుళాయిల ద్వారా రక్షిత మంచినీటిని అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు.

# నాటుసారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బాపట్ల,ఏప్రిల్04,ప్రభాతవార్త:** నాటుసారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అధికారులకు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో నాటు సారా నిర్మూలన జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాటుసారా తయారు చేసే గ్రామాలను గుర్తించాలన్నారు. జిల్లాలో నాటుసారా నిర్మూలనకు గ్రామస్థాయి,



మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ముందుగా గ్రామాలలో నాటుసారా నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నాటు సారా తయారు చేయడంలో మార్పులు రానట్లయితే గ్రామాలలో తయారీ దారులపై దాడులు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పోలీస్, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ అధికారులు సమన్వయముతో పనిచేసి నాటుసారా నిర్మూలనకు కృషి చేయాలని ఆయన అన్నారు. నాటు సారా తయారీదారులు మానుకున్నట్లయితే వారి జీవనోపాధులు మెరుగుపరచడానికి గిరిజన సంక్షేమశాఖ ద్వారా బ్యాంకు రుణాలు అందించ దానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లాఅటవీ శాఖ అధికారి భీమా నాయక్, ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర విద్యావ్యవస్థను దేశానికే రోల్ మోడల్‌గా నిలపాలన్నదే లోకేష్ ధ్యేయం : ప్రత్తిపాటి

**యడ్లపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్ని కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చి దిద్దేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషిచేస్తున్నారని, కొండవీడు ఎంపీయూపి పాఠశాలను హైస్కూల్ గా అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని మాజీ మంత్రి మరియు స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన కొండవీడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. జాతీయ స్థాయి రంగోత్సవ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం గ్రామస్తులు, విద్యార్థులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా విద్యార్థులు రాణించాలని, విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ఉండటం విద్యార్థుల అదృష్టమని అన్నారు. రాష్ట్ర విద్యారంగంలో గతంలో ఎన్నడూ లేని నూతన సంస్కరణల్ని లోకేశ్ అమలుచేస్తున్నారని, వాటి ఫలితాలు భవిష్యత్‌లో అందరూ చూస్తారన్నారు. రాష్ట్ర విద్యావ్యవస్థను దేశానికే రోల్ మోడల్‌గా నిలపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాడని తెలిపారు.



పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ కోసం సొంతడబ్బులు 15లక్షలు వరకు ఖర్చుపెట్టిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయన సేవలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాష్ట్ర గర్వించేలా కొండవీడు ఉత్సవాలు నిర్వహించాలనే అలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం కొండవీడు అభివృద్ధిని పూర్తిగా విస్మరించి పేరు ప్రఖ్యాతులున్న ప్రాంతానికి చెడ్డపేరు వచ్చేలా చేసిందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ తోట రాజా రమేష్ టిడిపి నాయకులు కామినేని సాయిబాబు, నెల్లూరి సదాశివరావు, జువ్వాజి మధన్ మోహన్, శ్రీనివాసరెడ్డి, సిలార్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్లినిక్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కన్నా

రాజుపాలెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్‌ను శుక్రవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సందర్శించారు. అక్కడ అందుతున్న ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అదే



విధంగా హెల్త్ క్లినిక్‌కు వచ్చినటువంటి చిన్నారులతో, గర్భిణీలు, బాలింతలతో మాట్లాడారు. వైద్యశాలలో చికిత్స, సేవల గురించి ఆరా తీశారు. అక్కడకు వచ్చేవారి పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ల్యాబ్ పరీక్షలను సకాలంలో అందించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. టిడిపి నాయకులు పల్లపాటి పెద్దిరాజు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్యోష్టట్న, మహిళా ఆరోగ్య కార్యకర్త ప్రమీల, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహా కుంభాభిషేకం

### -దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**పొన్నూరు, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** పట్టణంలోని తెలగపాలెంలో వేంచేసియున్న శ్రీ కోంద రామాలయంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో మహాకుంభాభిషేకం జరిగింది. గత ఐదు రోజుల నుంచి కుంభాభిషేకానికి అవసరమైన అన్ని



పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. శ్రీనివాసుల శ్రీనివాస దీక్షిత అయ్యంగార్ యాజీకత్వంలో, దేవాలయం అర్చకస్వామి చిలకపాటి లక్ష్మణ్‌రామాచార్యులు నేతృత్వంలో శుక్రవారం సరిగ్గా నిర్ణయించిన ముహూర్తము ఉదయం 7గంటలకు విష్వక్సేనపూజ, పుణ్యాహము, ఉక్తహోమాలు నిర్వహించారు. సుమూహూర్త మునకు అష్టబంధనము, విమాన శిఖర కుంభాభిషేకము నిర్వహించారు. ధేను దర్శనము, పూర్ణాహుతి కార్యక్రమంతోపాటు మహదాశీర్వచనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్చకస్వాముల వేద మంత్రోచ్చారణలతో తెలగపాలెం మార్మోగిపోయింది. పూర్ణాహుతి కార్యక్రమంలో దేవాలయం శాశ్వత ధర్మకర్త ఆకుల వెంకటేశ్వరరావు దంపతులు,ఉభయదాతలుగా,



పోషకులుగా, రాజపోషకులుగా ముందుగా పేర్లు నమోదు చేసుకొన్నవారు పూజాధికార్యక్రమాల్లో పాల్గొన్నారు.మహాకుంభాభిషేకానికి శుభసూచకంగా వరుణదేవుడు కూడా కరుణించి వర్షంతో పుణ్యాహచనం చేశారు. మహాకుంభాభిషేకాన్ని తిలకించేందుకు పొన్నూరు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం అధ్యక్షుడు అల్లం సాంబశివరావు, ఉపాధ్యక్షుడు అప్పికట్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి శింగంశెట్టి శివ శంకర్, కార్యవర్గ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అర్బన్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఎమ్మెల్సీ ఆలపాటి నేటితరానికి ఆదర్శం

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్

**గుంటూరుతూర్పు, ఏప్రిల్4, ప్రభాతవారత :** ఎమ్మెల్సీ ఆలపాటికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌రాజకీయాల్లో విలువలు, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా



నిలిచిన మనసున్న మారాజు ఎమ్మెల్సీ ఆలపాటి రాజా అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజా పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం గుంటూరులోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యాప్రదాతగా ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆలపాటి నేటితరానికి ఆదర్శ రాజకీయ నాయకులని కొనియాడారు. కూటమి ఏర్పాటులో భాగంగా పదవులు ముఖ్యం కాదని, విలువలే ముఖ్యమని చాటిచెప్పిన త్యాగమూర్తి అని చెప్పారు. ఏ పదవి చేపట్టినా ఆ పదవులకు వన్నె తీసుకొస్తూ తనకంటూ ప్రత్యేక ప్రజాభిమానాన్ని పొందిన గొప్ప నేత అని కొనియాడారు. ప్రజా సేవను ఒక బాధ్యతగా గుర్తించి జీవితాన్ని మలుచుకున్నారని తెలిపారు. అలాంటి ఆలపాటి రాజా నేటి తరం రాజకీయ నేతలను ఆదర్శ ప్రాయులని పేర్కొన్నారు. పుట్టిన రోజు సందర్భంగా మరిన్ని కాలాలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

## గ్రామదేవత ముత్యాలమ్మతల్లి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**రెంటచింతల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మండలంలోని తుమ్మకోట శివారు గ్రామం కొత్త గంగరాజుపల్లెలోని ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి గ్రామస్థులు ఎదురేగి ఘనస్వాగతం పలుకుతూ ట్రాక్టర్లో ఊరేగించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ



మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ పూజారి సతీష్‌శర్మ వేదమంత్రాలతో గ్రామ దేవతల ఆశీర్వచనాలు అందజేశారు. నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరుతూ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు అన్నదానం నిర్వహించారు. అనంతరం మల్లవరం గ్రామంలో కనకదుర్గ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

## గ్రామ సభలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన ఆర్డీవో

**యడ్లపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** మండలంలో పరిధిలోని తిమ్మాపురం, తుర్లపాడు గ్రామాలలో నర్సరావుపేట అర్డీవో మధులత పర్యటించారు. తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని స్థానిక వసంత నూలుమిల్లు యాజమాన్యం సర్కారు డొంకను సొంత అవసరాలకు తీసుకుని మరోచోట స్థలాన్ని డొంకగా



ఇవ్వటానికి రెవెన్యూ శాఖకు ప్రతిపాదించారు. దీనిపై అర్డీవో గ్రామసభలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. తదుపరి తుర్లపాడులో 35ఏళ్ల క్రితం అర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణంలో అదే గ్రామానికి చెందిన తల్లపునేని పద్మలతకు చెందిన పొలం కోల్పోయింది. అప్పట్లో అమెకు నష్టపరిహారం ఇవ్వలేదు. నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ ఇటీవల బాదితురాలు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. సదరు భూమిన అర్డీవో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో తహాశీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలతాదేవి, అర్ఐ సుబ్బారావు, సర్వేయర్ సురే ంద్ర, విఅర్వోలు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి

**కారంపూడి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** కారంపూడి మండలం రెడ్డిపాలెం గ్రామంలో కోదండరామస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల మాజీ ఎమ్మెల్యే, వైకాపా పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు



పిన్నెల్లికి స్వాగతం పలికి, సత్కరించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో వైకాపా నేతలు యనమల మురళీధరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, అల్లు వెంకటేశ్వరరెడ్డి, మందాళ అంజిరెడ్డి, మేకల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**వెల్దుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో నాటుసారా అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు శుక్రవారం తెలిపారు. మాచర్ల ఎక్సైజ్ అధికారులు, గుంటూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉమ్మడిగా జరిపిన దాడుల్లో గుండ్లపాడు గ్రామానికి చెందిన మరిపూడి కాశయ్య



అనే వ్యక్తి నుంచి 27 ప్లాస్టిక్ ప్లాస్టిక్ బాటిల్స్ సుమారు 70 లీటర్ల నాటూసారాని సీజ్ చేశారు. నిందితుడిని అరెస్టు చేసి మాచర్ల కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రమ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం అమ్మినా, తరలించినా చట్టరీత్యా నేరమన్నారు. నాటుసారా తయారీ, అమ్మకం నిషేధమన్నారు. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**యడ్లపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** విశ్వతేజ స్పిన్నింగ్ మిల్స్ చైర్మన్ దాసరి శేషగిరిరావు 90వ జనదినం పురస్కరించుకొని మిల్లు అవరణలో శుక్రవారం రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మిల్లు ఉద్యోగులు స్వచ్ఛందగా రక్తదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో చైర్మన్ దాసరి శేషగిరిరావు, మేనేజింగ్ డైరెక్టర్ డి చంద్రశేఖర్‌రావు, జెఎండి కె రమేష్,



ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్స్ నాగ శివకుమార్, భార్గవ్, టెక్నికల్ డైరెక్టర్ జి సీతయ్య, మేనేజర్ హెచ్‌అర్‌సిహెచ్ రమణ మూర్తి మరియు రెడ్ క్రాస్ సొసైటి కోఆర్డినేటర్ పల్నాడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా అక్షర స్కూల్ వార్షికోత్సవం

**కారంపూడి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని అక్షర ఇంగ్లీషు మీడియం స్కూల్ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా కారంపూడిలోని పాఠశాలను కొనసాగిస్తూ చిన్న, మధ్య తరగతి కుటుంబాలకు తక్కువ ఫీజులతో విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యార్థుల ఆటపాటలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జౌకు ప్రసాద్, జయకృష్ణ, రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మే 10న జాతీయ లోక్ అదాలత్

**గురజాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన మే 10వ తేదీన పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు నాలుగో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శరత్‌బాబు శుక్రవారం తెలిపారు. ఈ అదాలత్‌లో రాజీపడదగిన సివిల్, క్రిమినల్, చెక్‌బౌన్స్, మోటారు ఆహన ప్రమాదం, ముందస్తు వాజ్యం కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలు

**యడ్లపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :**



మండలంలోని బోయపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామాలయం దేవస్థానంలో శ్రీరామ నవమి వేడుకలు అదివారం నిర్వహించుతున్నట్లు అలయ వంశపారంపర్య ధర్మకర్త వడ్డేపల్లి నరసింహారావు శుక్రవారం తెలిపారు. అదేరోజు అలయ 11వ వార్షికోత్సవ వేడుకలు జరుగనున్నాయని, శ్రీరామ పర్వదినాన వాల్మీకి నగర్‌లోని రామాలయంలో తెల్లవారు జామునుంచే పలు అధ్యాత్మిక కార్యక్రమాలు మొదలవుతాయన్నారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు ఉంటాయన్నారు. ఉదయం 11గంటలకు సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా జరుగుతాయన్నారు. వేడుకలకు హాజరైన భక్తులకు భారీ అన్నసంతర్పణ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. వార్షిక వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై సీతారాముల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపుపై 5 శాతం రాయితీ

### -మునిసిపల్ కమిషనర్ శివన్నారాయణ

**గురజాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీలోపు ముందస్తు ఆస్థి పన్ను చెల్లింపుపై 5 శాతం రాయితీ వర్తిస్తుందని మున్సిపల్ కమిషనర్ శివన్నారాయణ శుక్రవారం తెలిపారు. 2025-2026 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆస్థి పన్నును ఈనెల 30వ తేదీ నాటికి చెల్లించిన వారికి ఆస్థి పన్నులో 5 శాతం రాయితీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. ఈనెల 7వ తేదీ నుంచి రాయితీని వినియోగించుకోవచ్చున్నారు. ఆస్థి, ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో మురళీకృష్ణ సమావేశం

**గురజాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో మురళీకృష్ణ సమావేశమయ్యారు. ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, పోలింగ్ కేంద్రాల్లో



వసతులు, 800 నుంచి 1200 మంది ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలు ఓటర్ల నివాస ప్రాంతానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించడంపై వివరించి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ స్వరూపరాణిని కలిసిన వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు

**నాదెండ్ల,ఏప్రిల్4,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం నాయకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీలో బాగంగా శుక్రవారం మండలంలోని నాదెండ్ల గ్రామంలో ఎంపిడిఓ స్వరూపరాణిని బృందం సభ్యులు ఆమె కార్యాలయంలో కలిసి మాట్లాడారు. జాతీయ ఉపాధిహామీ పథకం, కూలీల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ బృందంలో సంఘం రాష్ట్ర



ఉపాధ్యక్షులు వి శివనాగమణి, జిల్లా అధ్యక్షులు కె రోశయ్య, జిల్లా కార్యదర్శి జి రవిబాబు, జిల్లా నాయకులు జె భగత్, ఏపూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రుణ అర్హత మేళ

**గురజాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గురజాల నగర పంచాయతీ పరిధిలోని బీసీ, కాపు, ఈబీసీ తదితర కార్పొరేషన్లకు సంబంధించి అర్జీదారులకు రుణ అర్హత మేళ నిర్వహించారు. స్టేట్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు, కెనరా బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు. 135



మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించగా 48 మందిని ఎంపిక చేసినట్లు నగర పంచాయతీ

## ఐగ్రో పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

**నరసరావుపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** అంతర్జాతీయ ఐగ్రో పాఠశాలలో విద్యార్థులతో పాటు వారి తల్లి దండ్రులకు ప్రత్యేకమైన అవగాహనకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ శుక్రవారం తెలిపారు. స్థానిక పాఠశాలలో వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం అనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఏడాది హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ మోటివేషన్‌ల్ స్పీకర్



డాక్టర్ అకెళ్ళ రాఘవేంద్రరావు శనివారం తమ పాఠశాలకు రావటం జరుగుతుందన్నారు. కరోనా తర్వాత చిన్నారులతో పాటు పెద్దలు సోషల్ మీడియాకు పూర్తిగా బానిసలుగా మారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. అదే విధంగా చిన్నారులు సెల్‌ఫోన్ వినియోగంతో మానసికంగా సమస్యలు, చదువులో వెనుకబాటుతనం కనిపిస్తుందన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి డా.రాఘవేంద్రరావు సరైన మార్గం చూపుతారని తెలిపారు. శనివారం సాయంత్రం జరిగే అవగాహన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని చైర్మన్ పల్లబోతుల వెంకట్ కోరారు.

## విద్యాశాఖ వెబ్‌సైట్‌లో టీచర్ల సీనియార్టీ జాబితా

### -ఈనెల 11వరకు అభ్యంతరాల స్వీకరణ

**గుంటూరు విద్య,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ,జెడ్పి,మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాను డీఈవోజీఎన్‌టి.బ్లాగ్‌స్పాట్.కామ్‌లో ఉంచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక తెలిపారు.విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు అర్హత కలిగిన ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లు గా ఉద్యోగోన్నతులు కల్పించేందుకు వెబ్‌సైట్లో ఉంచిన సీనియార్టి జాబితాపై అభ్యంతరాలు ఉన్న పక్షంలో ఈనెల 11వ తేది లోపు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో లిఖిత పూర్వకంగా సమర్పించాని సూచించారు.గడువు ముగిసిన తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ముస్లింల రాజ్యాంగపరమైన హక్కులను కాలరాయడమే : ముస్లిం జెఎసి నాయకులు

**చిలకలూరిపేట,ఏప్రిల్4,ప్రభాతవార్త:** వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ముస్లిం మైనారాటీలకు రాజ్యాంగం



కల్పించిన హక్కులను కాలరాయట మేనని ముస్లిం జెఎసి నాయకులు మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలోని కళామందిర్ సెంటర్ వద్ద నున్న మసీదు వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చట్టసవరణ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్26 మైనారిటీలకు కల్పించిన విద్యా,సాంస్కృతిక, వారసత్వపు హక్కులకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. పార్లమెంట్‌లో చేసిన ఈ చట్టసవరణను రద్దుచేయాలని జెఎసి నాయకులు డిమాండ్ చేశారు.రానున్న రోజులలో ముస్లిం మైనారిటీలు ,లౌకికవాదులు, అభ్యుదయ వాదులు, ప్రజాస్వామ్య వాదులతో కలసి పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జెఎసి నాయకులు జబ్బార్, ఫైరోజ్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, జల్లెడ రాజశేఖర్, ముస్లిం సంక్షేమసంఘ నాయకులు షేక్ బాజీ, దరియాహుస్సేన్, గౌస్, అల్లాభక్ష, నసిరుద్దిన్, నాజ్‌సిరాజ్, కారుచోల స్వప్నకుమార్, పల్లెపోగు రాజు, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## మంచినీటి చలివేంద్రం ఏర్పాటు

**వినుకొండ,ఏప్రిల్4,ప్రభాతవార్త:** పట్టణంలోని తారక రామానగర్‌లోని రాయల్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు నివశిస్తున్న లక్ష్మీ గణపతి స్వామి పేరు మీదుగా స్థానిక కారంపూడి రోడ్డు కాలువ కట్ట వద్ద మంచినీటి చలివేంద్రం శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి




కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జల వితరణ కమిటీ ఏరువ, వెంకటనారాయణ, సభ్యులు పరుచూరి దీలీప్‌కుమార్, జాస్తి వెంకటరావు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిసీల సామాజిక సాంఘీక రాజకీయ సమాజాభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి

### -ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** బిసీ ప్రజల సామాజిక సాంఘీక రాజకీయ సమాజాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పేర్కొన్నారు.స్థానిక రాజాగారి తోటలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో శుక్రవారం బిసి సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరిగింది.కేశన అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై తీర్మానాలు చేశారు.అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ విజయవాడలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్మృతికి గుర్తుగా ఏర్పాటుచేసిన స్మృతి వనం మాదిరిగానే జ్యోతిభాపూలే స్మృతివనాన్ని కూడా ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని




కోరారు.కుల గణన చేయాలని,సివిల్ సర్వీసెస్ పరీక్షలకు కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేయాలని,26జిల్లాల్లో డిఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదరి ్శ కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల గెలుపుకు బిసి సంక్షేమ సంఘం చిత్తశుద్ధితో అంకితభావంతో ఇటు నాయకులు అటు కార్యకర్తలు బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు నేతృత్వంలో ఎంతగానో కృషిచేశామన్నారు.కూటమీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత బిసీల సంక్షేమాన్ని మరచిపోయిందని ఆరోపించారు.బిసి సంక్షేమ సంఘం బిసి జాతీ ప్రజల కోసం రాష్ట్ర కార్యచరణ ప్రణాళికను అమలు చేయనుందని కుమ్మర క్రాంతికుమార్ వెల్లడించారు.కన్నామాస్టారు మాట్లాడుతూ బిసీలకు అధికారమున్న సమర్థవంతమైన పదవులను అప్పగించాలని కోరారు.విలేకరుల సమావేశంలో వివిధ విభాగాల బిసీ సంక్షేమ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా ప్రజ్ఞ స్కూల్ డే సెలబ్రేషన్స్ 2025

**గుంటూరు విద్య,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యాసంస్థల స్కూల్ డే సెలబ్రేషన్స్ 2025ఘనంగా జరిపారు.తెల్లటి యూనిఫామ్ ధరించిన విద్యార్థిని విద్యార్థులు అత్యంత క్రమశిక్షణతో సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు కార్యదర్శి నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా పేద వెనుకబడిన ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి అతి తక్కువ ఫీజులో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు.విద్యార్థుల శారీరక,మానసిక ఎదుగుదల కోసం క్రీడలు కూడా తగిన ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు.ఇంగ్లీషు భాషపై విద్యార్థులకు పట్టు కలిగే విధంగా బెస్ట్ ఇన్ స్పెల్ ది, బెస్ట్ ఇన్ లుసీడా ,బోలో ఇంగ్లీష్,నాలెడ్జ్ వెస్ట్ విన్నర్,బెస్ట్ ఇన్ యూనిఫామ్ అప్పిరెన్స్,బెస్ట్ ఇన్ అటెండెన్స్,వేమన పద్యాల పోటీలు నిర్వహించి అమౌంట్ వాళ్ళు అందించారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాయుడు చక్రనాగ్,ప్రిన్సిపాల్ అరుణ సుధ,ఉపాధ్యాయిని,ఉపాద్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోన ప్రీమియర్ లీగ్‌లో పేరలి దూకుడు

**బాపట్ల,ఏప్రిల్04,ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో జరుగుతున్న కోన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో పేరలి గ్రామం జట్లు దూకుడు ప్రదర్శిస్తున్నాయి. శుక్రవారం జరిగిన రెండు మ్యాచ్ ల్లో పేరలి రెండు జట్లు విజయం సాధించాయి. ఉదయం



జరిగిన మొదటి పేరలి దుండివారిపాలెం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో పేరలి ఏ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్లో కేశవులు ఉత్తమ ప్రదర్శన కనపర్చి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. సాయింత్రం పేరలి బి నర్రావారిపాలెం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో పేరలి బి జట్టు విజయం సాధించింది. ఉత్తమ ప్రదర్శన కనపర్చిన దబ్బకుటి యలమంద 54 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. నర్రావారిపాలెం జట్టులో పిట్టు లోకేష్, యల్లావుల వంశీ, యల్లావుల అంకమ్మరావు ఉత్తమ ప్రదర్శన చేశారు.

## దూరదర్శన్ బి హైగ్రేడ్ కళాకారునిగా కాశయ్య

**గుంటూరు,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** ఢిల్లీలోని దూరదర్శన్ కేంద్రం బి.హైగ్రేడ్ కళాకారునిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నృత్య విభాగంలోని కూచిపూడి అతిధి అధ్యాపకుడు మట్టుపల్లి కాశయ్య ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ విసి అచార్య కె.గంగాధరరావు కాశయ్యను అభినందించారు.భవిష్యత్తులో ఇలాంటి హోదాలను అధిరోహించి



యూనివర్సిటీ ప్రతిష్టను పెంచాలని కోరారు.తద్వారా ఉన్నత శిఖరాల వైపు పయనించాలని ఆకాంక్షించారు.

## వేసవిలో మార్కెట్ విస్తరణకు క్వాలిటీవాల్ వ్యూహం

**విజయవాడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ఈ వేసవిలో తమ మార్కెట్‌ను విస్తరించేందుకు క్వాలిటీ వాల గోల్డెన్ స్వూన్‌ను ప్రారంభించినట్లు హెచ్‌యుఎల్ బిజినెస్ హెడ్ టోలోయ్ టాన్రిడాగ్లీ పేర్కొన్నారు. టైంలెస్ వనిల్లా, మిథాయ్ మ్యాజిక్, టుఇన్‌వన్ చాక్లెట్ వనిల్లా, మామిడి వనిల్లా ఫ్లేవర్లతో అలరించే ఈ ఐస్‌క్రీంకు బాలివుడ్ ఐకాన్ కాజోల్ తో టివిసి రూపొందించామన్నారు.

# వినుకొండ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా మీసాల మురళీకృష్ణయాదవ్



**వినుకొండ,ఏప్రిల్4,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నూజెండ్ల మండల తెదేపా అధ్యక్షులు మీసాల మురళీకృష్ణయాదవ్‌కు వినుకొండ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవి దక్కింది. నూజెండ్ల మండలానికి చెందిన మురళీకృష్ణయాదవ్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ మండలంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశాడు. మంచి నేతగా గుర్తింపు పొందారు. బీసీ సామాజిక వర్గం (యాదవ)కు చెందిన వ్యక్తికి యార్డు ఛైర్మన్ పదవి లభించడం పట్ల నియోజకవర్గ బీసీ సామాజిక వర్గం నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి అని మరోసారి రుజువైందని సంతోషం వ్యక్తం చేశారు. వివాదరహితునిగా, మృదుస్వభావిగా, కష్టపడే తత్వం కలిగిన మురళీకృష్ణయాదవ్ కృషికి యార్డు ఛైర్మన్ పదవి లభించడం జరిగిందని నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణయాదవ్ మాట్లాడుతూ తనపై పార్టీ అధిష్ఠానం ఉంచిన బాధ్యతను, నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నిలబెట్టుకుంటానన్నారు. వినుకొండ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా తనను నియమించడం ఆనందంగా ఉందని అందుకు కృషి చేసిన ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులుకు, పార్టీ అధినేత, రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్‌కు, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు

**మాచర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దుర్గి మండల పరిధిలోని నెహ్రూనగర్ తండా, ఓబులేశునిపల్లె గ్రామాల్లో నాటుసారా దుష్ఫలితాలపై నవోదయం-2లో భాగంగా శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కె.మణికంఠ మాట్లాడుతూ సారా తాగడం ఆరోగ్యానికి హానికరమని, ప్రజలు సారాయికి దూరంగా ఉండాలన్నారు. సారాయి తయారీ, విక్రయించడం, తరలించడం చట్టరీత్యా నేరమన్నారు. సారాయి సేవించడం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. యువత భవిష్యత్తును పాడుచేసుకోకుండా మంచి మార్గంలో నడవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో దుర్గి ఎంపీపీ శంకర్, తహశీల్దారు ఫణీంద్రకుమార్, మాచర్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.వెంకటరమణ, పోలీసు, అటవీశాఖ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## తక్షణ పోలీసు సహాయం కోసం మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలి

**బాపట్ల,ఏప్రిల్04,ప్రభాతవార్త:** తక్షణ పోలీస్ సహాయం కోసం మహిళలు శక్తి యాప్ వినియోగించుకుకోవాలని బాపట్ల పట్టణ ఎసై చంద్రావతి అన్నారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు



బాపట్ల పట్టణ ఎసై చంద్రావతి ఆధ్వర్యంలోని శక్తి బృందం శుక్రవారం బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సుమారు 200 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. కొందరు విద్యార్థినీలను ఎంపిక చేసి వారితో శక్తి వారియర్ గ్రూప్ లను ఏర్పాటు చేసి గ్రూప్ యొక్క ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా మహిళా ఎస్ఐ మాట్లాడుతూ శక్తి యాప్ మహిళల భద్రత కొరకు రూపొందించబడిందన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శక్తి యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే క్షణాల్లో సమీపంలోని పోలీసులకు సమాచారం చేరుతుందన్నారు. ఫోన్ లొకేషన్ ఆధారంగా 10 నిమిషాలలో పోలీసులు బాధితుల వద్దకు చేరుకొని వారికి భద్రత కల్పిస్తారన్నారు. దీనిలోని హ్యాండ్ షేక్ ఆప్షన్ ను ఇనేబుల్ చేసుకుంటే ఆపద సమయంలో ఫోన్ ను షేక్ చేస్తే చాలు దగ్గరలోని పోలీసులకు సమాచారం వెళుతుందన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ అను ఆప్షన్ ఎంచుకొని దానిలో ఎక్కడ నుండి ఎక్కడికి వెళుతున్నారు అను వివరాలు నమోదు చేస్తే వెళుతున్న మార్గాన్ని కంట్రోల్ రూమ్ నుండి ట్రాక్ చెయ్యబడుతుందన్నారు. వెళ్లవలిసిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో వాహనం వెళుతుంటే వెంటనే దగ్గరలోని పోలీసులకు సందేశం వెళుతుందని క్షణాల్లో పోలీసులు బాధితురాలు ఉన్న ప్రదేశానికి చేరుకొని రక్షణ కల్పిస్తారని తెలిపారు. ప్రతీ మహిళా శక్తి యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలో మహిళల రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు. మన భద్రత మన చేతుల్లోనే ఉందని తెలిపారు.

## జీవనోపాధి కోసం రుణాలు తీసుకోండి..ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకోండి

### -డీఆర్‌డీఏ ఎపిఎం రమాదేవి

**కొల్లిపర,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** డ్వాక్రా గ్రూపు సభ్యులు జీవనోపాధి కోసం రుణాలు తీసుకుని



వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకోవాలని డీఆర్‌డీఏ ఎపిఎం రమాదేవి అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో స్వయం సహాయక సంఘాల వారికి జీవనోపాధి ప్రణాళిక తయారీపై ఎమ్యునరేటర్లకు..బీఎమ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఏ ఏడాది డ్వాక్రా సంఘాలకు విధిమైన జీవనోపాధి కావాలంటు న్యూలో వాటి వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు.కార్యక్రమంలో సీసీలు విజయ కుమార్,మధు,పూర్ణయ్య,విజయ,ఎమ్ఎస్ఏ సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన ఉత్పత్తులు

### -జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు

**కొల్లిపర,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను సాధించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవాం మండల కేంద్రం



కొల్లిపర గ్రామ శివారు గుడిబండివారిపాలెం కళ్యాణ మండపంలో ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా ప్రాజెక్టుమేనేజర్ రాజకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేసి ఖర్చులు తగ్గించుకోవాలన్నారు.తెనాలి ఏడిఏ ఉషారాణి మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి ఘన జీవామృతాలను వాడు కోవటం మంచిదన్నారు.సమావేశంలో ఎంపీడీఓ విజయలక్ష్మి,డీఆర్‌డీఏ ఎపిఎం రమాదేవి, డీఎల్ఎంటీ సత్యనారాయణ,ఎంటీఎల్ మాధవి, వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు

**కర్లపాలెం,ఏప్రిల్04,ప్రభాతవార్త:** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పాతూరు లో 10 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథులు రైల్వే బోర్డ్ మెంబర్ పఠాన్ రాజేష్, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి పాల్గొని మహిళలకి చీరలు అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రియాజ్ బేగ్, షేక్ గఫూర్,ఛందోలు ఖాజా ,షేక్ బాజి( ఆర్మీ సుబేదార్),షేక్ నగూరా తదితరులు పాల్గొన్నారు.

## ఇదేనా మీరు యాదవ సామాజికవర్గం పై చూపించే ప్రేమ.?

### -కోర్టు పరిధిలో ఉన్న అంశంలో బీసీ వ్యక్తిని రోడ్డున పడేసిన తీరు అత్యంత దారుణం

### -మండల కన్వీనర్ ఎల్లావుల ఏడుకొండలు

**కర్లపాలెం,ఏప్రిల్4,ప్రభాతవార్త:** కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ఒక యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి బాపట్ల ప్రభుత్వ వైద్యశాలలో సైకిల్ స్టాండ్ నడుపుకొని బ్రతుకుతుంటే అధికారపక్షం అండతో బీసీలపై అత్యంత కర్కశంగా వ్యవహరించిన తీరు ఎంతో దారుణమని కర్లపాలెం మండల వైసిపి పార్టీ కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు ధ్వజమెత్తారు.



శుక్రవారం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సైకిల్ స్టాండ్ కాంట్రాక్టర్ వెంకటరావు కు చెందిన షెడ్డును జెసిబి లతో దారుణంగా తొలగించి అతని జీవనోపాధిపై దెబ్బ కొట్టిన అధికార పార్టీపై ఏడుకొండలు మండిపడ్డారు. ఇదేనా మీరు బీసీల పట్ల చూపించే ప్రేమ అని బీసీలకు ఎప్పుడు తెలుగుదేశం పార్టీ ద్రోహం చేస్తూనే ఉన్నది అనేదానికి ఇదే ఉదాహరణ అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంకట్రావు సైకిల్ స్టాండ్ నిర్వహిస్తూ దాని గడువును పొడిగించాలని కోర్టును ఆశ్రయించిన కూడా ఆ అంశం మీద ఇంకా కోర్టు ఎటువంటి తీర్పు వెలువరించక ముందే దౌర్జన్యంగా జెసిబిలు తీసుకొని వెళ్లి తన జీవనోపాధిపై దెబ్బతీశారని దీనిని బీసీ సామాజిక వర్గం ఎట్టి పరిస్థితుల్లో సహించదన్నారు. కోర్టు తీర్పు వచ్చేవరకు తన జోలికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని లేదంటే బీసీ సామాజిక వర్గం ఉద్యమిస్తుంది అన్నారు. వెంటనే ఇటువంటి కక్షపూరిత చర్యలు ఆపకపోతే బీసీ సామాజిక వర్గం తగిన విధంగా బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

## న్యూటన్స్ క్యాంపస్ డ్రైవ్‌లో 12 మందికి ఉద్యోగాలు

**విజయపురిసౌత్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మాచర్ల మండలంలోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన క్యాంపస్ డ్రైవ్‌లో 12 మంది ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైదరాబాదుకు చెందిన టెక్ మహీంద్ర కంపెనీ నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 12 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచి ఉద్యోగాలకు ఎంపికైనట్లు




పేర్కొన్నారు. వారికి వార్షిక వేతనం ఒక్కొక్కరికి రూ.3.5 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ జగదీశ్వర్‌రెడ్డి, టీపీఓ రామమోహన్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

## ఎత్తిపోతలలో విద్యార్థులకు పర్యావరణ అవగాహన సదస్సు

**విజయపురిసౌత్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ క్రాప్స్, పర్యావరణ విద్యలో భాగంగా 13 ప్రభుత్వ, 3 ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 50 మందితో ఎత్తిపోతలతో పర్యావరణ అవగాహన శిబిరం శుక్రవారం ఎంఈఓ అల్లి సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. నేచర్ వాక్‌లో అక్కడి చెట్లు, కొండలు, గుట్టలు, పర్యావరణం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.



ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల జడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం సకీనా, టీచర్లు కేశవరావు, ప్రసన్నలక్ష్మి, ఆయేషా సుల్తానా, విద్యార్థులు పాల్గొన్నారు.

## తురకా కిషోర్‌పై పీడీ యాక్టు నమోదు

**మాచర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** పలు కేసులకు సంబంధించి నెల్లూరు జైలులో 90 రోజులుగా రిమాండ్ ఖైదీగా ఉన్న తురకా కిషోర్‌పై పీడీ యాక్టు నమోదైంది. పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం తగులబెట్టడం, ప్రస్తుత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రచారం సమయంలో దాడికి పాల్పడటం, బుద్ధా వెంకన్నపై దాడి ఘటన, ఎన్నికల సమయంలో దాడుల నేపథ్యంలో అనేక కేసుల్లో ఇప్పటికే నిందితుడిగా ఉన్న తురకా కిషోర్ నెల్లూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో పీడీ యాక్టు నమోదు కావడంతో నెల్లూరు జైలు నుంచి రాజమండ్రి పోలీసులు తరలిస్తున్నట్లు పట్టణ సీఐ ప్రభాకరరావు తెలిపారు.

# విధుల్లో నిరక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు

### -గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి


**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్4,ప్రభాతవారత్త:** ప్రజారోగ్య రక్షణలో పారిశుధ్యం కీలక పాత్ర పోషిస్తుందని, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు ప్రణాలికాబద్ధంగా విధులు నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఎ.యస్ ఆదేశించారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో పారిశుధ్యం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, నగరంలో మెరుగైన పారిశుధ్య పర్యవేక్షణ కోసం శానిటరీ డివిజన్లను 32కు పెంచటంతో పాటు అవసరమైన పుష్ కాట్స్, ప్లాస్టిక్ బిన్స్, ఆటోలు, ట్రాక్టర్లు, అదనపు కార్మికులను కేటాయించామన్నారు. ప్రతి ఇంటి గేటుకి ఆర్.యఫ్.ఐడి ట్యాగ్ లు ఏర్పాటు చేసి, కార్మికులు చేత సేకరణకు వచ్చినప్పుడు తప్పనిసరిగా స్కాన్ చేసేలా చర్యలు తీసుకుంటా మని, త్వరలో ఏర్పాటు చేసే కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేస్తామ న్నారు. అలాగే నగరాన్ని ఐదు జోన్లుగా కమర్షియల్ వ్యర్థాల సేకరణకు ఐదు స్వయం సహాయక సంఘాలకు అప్పగించడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రధానమైన జంక్షన్ లలో రాత్రిపూట పారిశుధ్య పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. మైక్రో పాకెట్ ల వారీగా పారిశుధ్య నిర్వహణ బాధ్యత పూర్తిగా శానిటేషన్ సెక్రటరీలదేనని, ఇన్స్పెక్టర్లు, యస్.యస్ లు క్షేత్ర స్థాయిలో మెరుగ్గా పర్యవేక్షణ చేయాలన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి



మాట్లాడుతూ, విజయవాడ బుడమేరు వరదల సమయంలో పారిశుధ్య కార్మికులు, అధికారులు ఎంతో అంకిత భావంతో విధులు నిర్వహించారని, కాని గుంటూరు నగరంలో ఆశించిన స్థాయిలో పారిశుధ్య పనులు జరుగుటలేదన్నారు. జి.య.సి నుండి కమీషనర్ పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగుదలకు తోడ్పాటునందిస్తున్న ప్పటికి, క్షేత్ర స్థాయిలో ఆవిధంగా జరుగుట లేదన్నారు. ఇక నుండి ఎమ్మెల్యే కార్యాలయం నుండి కూడా పారిశుధ్య పనుల్లో మెరుగుదల చూపిన వారికి ర్యాంకింగ్స్ ఇస్తా మన్నారు. గుంటూరుని క్లీన్ నగరంగా మార్చుకొనుట అందరి బాధ్యత అని అందుకు మావైపు నుండి పూర్తి స్థాయిలో సహకరిస్తామని, విధుల్లో నిరక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమీషనర్ ని కోరుతున్నామన్నారు. సమావేశంలో సి.యం.హెచ్.ఓ డాక్టర్ అమృతం, యస్.ఈ నాగమల్లేస్వర రావు, ఈ.ఈ సుందర రామి రెడ్డి, వెహికల్ షెడ్ డి.ఈ.ఈ సతీష, యస్. యస్‌లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## బర్డ్‌ఫ్లూ తో మృతి చెందిన చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే

నరసరావుపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : దేశంలో 2వ బర్డ్‌ఫ్లూ మృతిగా నమోదైన చిన్నారి ఆరాధ్య తల్లిదండ్రులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుతా వ్నని కోరారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని ఆయన జిల్లా వైకాపా వైద్య విభాగం



అధ్యక్షులు డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులతో వెళ్లి పరామర్శించారు. అనంతరం డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ బర్డ్‌ఫ్లూ మృతి పై ప్రభుత్వ తీరు పై మండిపడ్డారు. రాష్ట్ర వైద్యశాఖమంత్రి కనీసం చిన్నారి కుటుంబాన్ని పరామర్శించేందుకరాక పోవటందారుణమన్నారు. అదే విధంగా తూర్పు, పశ్చిమ గోదవరి, కర్నూలు, ఎన్టీఆర్, కాకినాడ, ఏలూరు వంటి జిల్లాలో కోళ్ళు చనిపోతే వెంటనేఇన్ఫెక్షన్ జిల్లాలుగా ప్రకటించారని గుర్తు చేసారు. పల్నాడు జిల్లాలో చిన్నారి బర్డ్‌ఫ్లూతో కనుమూస్తే కనీసం స్పందన లేక పోవటం దారుణంగా ఉందన్నారు. వారి కుటుంబ సభ్యులు వైద్య చికిత్స కొరకు ఆర్థికంగా ఎంతో ఖర్చు పెట్టారని వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాధిని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని రావలన్నారు. అదే విధంగా వాలంటీర్ వ్యవస్థ లేక పోవటం, వైద్యశాఖలో ఖాళీలు, ఆరోగ్యశ్రీని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయటం వలన ఇటువంటి పరిస్థితులు వచ్చాయన్నారు. తక్షణమే జరిగిన సంఘటనపై ప్రభుత్వం స్పందించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేసారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యన్నం రాధాకృష్ణారెడ్డి,జెడ్‌పిటీసి పదముత్తం చిట్టిబాబు, మూరబోయిన శ్రీనివాసరావు, డాక్టర్ పల్లకి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## అన్నీ సౌకర్యాలతో 10వ తరగతి సమాధాన పత్రాల మూల్యంకనం : డిఈవో చంద్రకళ

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాలలో అన్నీ సౌకర్యాలతో 10వ తరగతి పరీక్షల సమాధాన పత్రాల మూల్యంకనం జరుగుతుందని జిల్లా విద్యాశాఖధికారిని చంద్రకళ శుక్రవారం తెలిపారు. తొలిరోజున పేపర్ మూల్యంకనకు సంబంధించి విద్యాశాఖ చేసిన ఏర్పాట్లను వారు వివరించారు. ఉదయం 9గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అధికారులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మూల్యాంకనం నిర్వహించే గదులలో పూర్తి స్థాయిలో గాలి, వెలుతూరు, మంచినీరు, మజ్జిగ అందుబాటులో ఉంచామన్నారు. మూల్యాంకనం చేసే వారి వద్ద సెల్‌ఫోన్లకు



ఎటువంటి అనుమతులు లేవన్నారు. అదే విధంగా ఉదయం సెషన్‌లో 20 ప్రశ్నా పత్రాలు, మధ్యాహ్నం మరో 20 ప్రశ్నా పత్రాలను వాల్యూషన్ చేయాల్సి ఉంటుందన్నారు. వారం రోజుల్లో కార్యక్రమం ముగుస్తుందని డిఈవో చంద్రకళ తెలియజేశారు.

## ఆర్టీసీ వెహికల్ డ్రైవింగ్ స్కూల్‌ను సందర్శించిన జిల్లా రవాణాశాఖ అధికారి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** ఆర్టీసీ డిపో ఆవరణలో నిర్వహిస్తున్న హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్‌ను జిల్లా రవాణాశాఖ అధికారి సంజీవ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ స్కూల్స్‌లో తనిఖీలు నిర్వహించి సూచనలు చేయడం జరిగిందన్నారు. డ్రైవర్లకు అవసంమైన అవగాహన కల్పించామన్నారు. శిక్షణ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రమాద రహిత డ్రైవర్లుగా నిలవాలన్నారు. ఇంధన పొదుపును




పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా రవాణాశాఖ అధికారి ఎం.మధు, ఎంవిఐ శివనాగేశ్వరరావు, వంశీకృష్ణ పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**బాపట్ల,ఏప్రిల్04,ప్రభాతవార్త:** ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.శుక్రవారం బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో కర్లపాలెం మండలంలో అర్హులైన 5 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి నుండి వచ్చిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్లపాలెం మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన నక్కల గోపిచంద్‌కి రూ. 3,24,082లు,తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మల్లారపు



వాసుదేవరావుకి రూ.1,38,243లు, పేరలి గ్రామానికి చెందిన దబ్బకూటి నాగయ్యకి రూ.60,000లు,కర్లపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన గూడూరి శేషగిరిరావుకి రూ.50,524లు,కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామానికి చెందిన షేక్ జమిల్లా బేగంకి రూ.47,567లను లబ్ధిదారులకు అందజేయటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టి.డి.పి మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు,నక్కల వెంకటస్వామి,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై టిడిపి స్పష్టమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది

### -తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా

**చిలకలూరిపేట,ఏప్రిల్4,ప్రభాతవార్త:** వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆలోచనతో ఉన్నారని, రాష్ట్రంలో ముస్లింల రక్షణ వారి అభ్యున్నతికి టిడిపి కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా అన్నారు.



శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో టిడిపి ఒక్కటే కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణబిల్లులోని అభ్యంతరాలను నిర్మోహమాటంగా జాయింట్ పార్లమెంట్ యాక్షన్‌కమిటికి సిఫారసు చేసిందని తెలిపారు. ఈ విషయంలో టిడిపి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న అంశాన్ని ముస్లిం సమాజం గమనిస్తుందని కరిముల్లా అన్నారు. కీలకమైన వక్ఫ్ బిల్లుపై చర్చ జరుగుతుంటే వైసిపికి చెందిన ఒక్క యంపి కూడా నోరుమెదపలేదని, నిజంగా జగన్‌కు ముస్లింలపై చిత్తశుద్ధి ఉంటే వైసిపి యంపిలు ఎందుకు మాట్లాడలేదని కరిముల్లా ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను నియమించవద్దని, వక్ఫ్ బిల్లుకు సంబందించి అంశాలను పరిష్కరించే అధికారాన్ని కలెక్టర్‌స్థాయి కన్నా ఉన్నతస్థాయి అధికారికి కట్టబెట్టాలని, వక్ఫ్‌కు సంబందించి ఆస్తులను పరిరక్షించే పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలన్న మూడు సవరణలను టిడిపి ప్రతిపాదించిందని వివరించారు. ముస్లిం,మైనారిటి వర్గాల రక్షణ, హక్కులను కాపాడేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని కరిముల్లా స్పష్టం చేశారు.

## మాచర్ల నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**మాచర్లటౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని నారాయణ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ అల్లి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ చిన్నారుల విద్యాయాత్రలో మరో మైలురాయి వంటిది గ్రాడ్యుయేషన్ అని పేర్కొన్నారు. అనంతరం యూకెజీ, పదో తరగతి చదువుతున్న



విద్యార్థులందరికీ పై తరగతులకు వెళ్లేలా పట్టాలను అందజేశారు. ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి, కోఆర్డినేటర్ భద్రారెడ్డి, గౌసియా, మారియా, రిహానీలు ప్రసంగించార. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి, స్కూల్ ఇన్‌ఛార్జిలు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, సునీత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివకిరణ్‌రాజు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

మాచర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: దుర్గి మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో జూనియర్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ బాలస్వామి శుక్రవారం తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ఎంపీపీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ ఇంగ్లీష్ మీడియంలో చేరడానికి ఈ నెల 22 వరకు గడువు ఉందన్నారు. దరఖాస్తులను మీ సేవ, ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సినీనటుల సందడి

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సినీనటులు శుక్రవారం సందడి చేశారు. 23 మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను తమ కళాశాలలో నిర్వహించడం పట్ల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. సినిమా హీరో రాయపాటి తేజ, దర్శకులు రాజా రమేష్, సునీత, యాంకర్ దీప్తి పాల్గొన్నారు. సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



మంచి సందేశం కథతో ఉన్నటువంటి ఇటువంటి సినిమాలను ప్రజలు ఆదరించాలన్నారు. యువతకు నచ్చిన అనేక అంశాలు సినిమాలో ఉన్నాయని హీరో, దర్శకులు తెలియజేశారు.

## 6న శ్రీరామనవమి శోభాయాత్ర

**గుంటూరు విద్య,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** నగరంలో ఈనెల 6వ తేది ఆదివారం ఉదయం 9గంటలకు నిర్వహించబోయే శ్రీరామ నవమి శోభయాత్ర మీడియా సమావేశం శుక్రవారం జరిగింది.ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులు కారంశెట్టి లోకేష్ గుప్తా మాట్లాడుతూ గత 7ఏళ్ళుగా గుంటూరు నగరంలో శ్రీరాములు వారి శోభయాత్ర కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని,ఈ ఏడాది కూడా శోభయాత్ర నిర్వహించేందుకు శ్రీరామ ఉత్సవ సమితి సిద్దంగా ఉందన్నారు.నగరంలోని అన్ని హిందూ దేవాలయాలను కలుపుకుంటూ ఆదివరా ఉదయం 9.11గంటలకు బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం నుండి మొదలయ్యేఈ రథయాత్ర నగరంలోని ప్రధాన దేవాలయాల గుండా సాగుతుందని చివరిగా రామనామ క్షేత్రంలో ముగుస్తుందన్నారు.రామభక్తులందరూ ఈ యాత్రలో పెద్దఎత్తున పాల్గొనలన్నారు.కార్యక్రమానికి ఉత్సవ సమితి సభ్యులు తియ్యా వేణుగోపాల్,చల్లా బ్రహ్మారెడ్డి,అడపా ఫణీంద్ర,సాయి, ప్రవీణ్,శ్రీవివాస్,లక్ష్మి,రామానుజదాసి, జానకీరామ్,రామరాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా బ్రీత్‌ఫ్రీ యాత్ర

**విజయవాడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** వాయునాళాల ఆరోగ్యం, ప్రతిభావంతమైన థెరపి పరిష్కారం అందించే అవగాహన కలిగించడానికి సిప్లా లిమిటెడ్ రోగికి సపోర్టు అందించే ఇనీషియేటివ్ బ్రీత్‌ఫ్రీ అని పల్మనాలజిస్ట్ డా కె అనిల్ కుమార్ వెల్లడించారు. ఇది ప్రభావం చూపే ప్రయాణం, దేశమంతటా బ్రీత్‌ఫ్రీ కార్యక్రమాని 335 పట్టణాల్లో 6600 పైగా క్యాంపులు నిర్వహించామన్నారు.

# ప్రజల అవసరాలు, ప్రభుత్వ పథకాల అమలుకు ఇబ్బంది లేకుండా సచివాలయ సిబ్బందిని వినియోగించండి : మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఏప్రిల్4,ప్రభాతవార్త: గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందిని ప్రజల అవసరాలు, ప్రభుత్వ పథకాల కార్యకలాపాల నిర్వహణకు తగినట్లుగా వినియోగించుకోవాలని, వారి సేవలు ఎక్కడ



అవసరమో గుర్తించి సిబ్బంది విలీన,బదిలి ప్రక్రియను అధికారులు సమర్ధవంతంగా చేపట్టాలని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారులకు సూచించారు. శుక్రవారం ప్రత్తిపాటి నివాసంలో మున్సిపల్ కమీషనర్,ఎంపిడిఓలతో సచివాలయ సిబ్బంది విలీన,బదిలి ప్రక్రియలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పన,ప్రభుత్వ పథకాల అమలులో ఎంపిడిఓలు భాధ్యతతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాల కార్యక్రమాల అమలులో ఎలాంటి తప్పులు జరగటానికి వీల్లేదని, ప్రజల సంతృప్తిస్ధాయి పెంచేలా క్షేత్రస్ధాయి సిబ్బంది పనితీరు ఉండాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.ప్రజలకు ఇబ్బందిలేకుండా పాలన ఉండాలని, అభివృద్ధి పనులలో వేగం పెంచాలని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను కేవలం కొన్ని కార్యక్రమాలకే మొక్కుబడిగా వినియోగించిందని,కూటమి ప్రభుత్వం ప్రజల మెచ్చేలా వారికి అందుబాటులో ఉండేలా సచివాలయ సిబ్బందితో పనిచేయిస్తుందని అన్నారు. జనాభా ప్రాతిపదికన సిబ్బంది వినియోగం, సచివాలయాల విలీనం ప్రక్రియ అంతా నిబంధనల ప్రకారమే జరగాలని, చిన్నతప్పుకి కూడా స్ధానం లేకుండా పారదర్శకంగా చేయాలని ప్రత్తిపాటి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, మూడు మండలాలల ఎంపిడిఓలు,టిడిపి పట్టణ, మూడుమండలాల అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, బండారుపల్లి సత్యనారాయణ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక శానిటేషన్, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని 25వ వార్డు పరిధిలో ఉన్న పెద్దచెరువులో పర్యటించారు. పలు ప్రాంతాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మురుగు కాలువలలో సిల్ట్‌ను తొలగించారు. వీధుల వెంట భారీగా పెరిగిన పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించారు. అదే విధంగా స్ధానికులతో మాట్లాడారు. త్రాగునీటి సరఫరా, సంక్షేమ పథకాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చడమే తమ



లక్ష్యమన్నారు. అదే విధంగా లింగంగుంట్ల గ్రామ పరిధిలోని వెంకటాద్రినగర్‌లో పర్యటించి కొత్తగా ఏర్పాటు చేయనున్న మున్సిపల్ త్రాగునీటి పైపులైన్లకు శంఖుస్థాపన చేశారు. స్వయంగా జేసిబిని నడిపి పైపులైన్లకు సంబంధించి పనులు ప్రారంభించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సుమారు 70 ఇళ్ళకు మంచినీటిని అందించే కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, స్ధానిక పెద్దలు ఉన్నారు.

## ఎమ్మెల్యే కన్నా చేతుల మీదుగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

సత్తెనపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : మండలంలోని గుడిపూడి గ్రామంలో శుక్రవారం కన్నా రంగయ్య ఛారిటబుల్ ట్రస్ట్, అపూర్వ హాస్పటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం ముఖ్యమన్నారు. రక్త పరీక్షలు చాలా అవసరం అన్నారు. శరీరంలో ఎప్పుడు ఎలా మార్పులు వస్తాయో తెలియదని, ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో ఈసిజి, గుండె స్కానింగ్, కిడ్నీ పరీక్ష, ఎకో, షుగర్, బిపి పరీక్షలను ఉచితంగా చేయడం సంతోషమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యరక్షణకు కాటూరి వైద్యకళాశాల కృషి వెలకట్టలేనిది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేటరూరల్,ఏప్రిల్4,ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్యరక్షణ కోసం కాటూరి వైద్యకళాశాల పనిచేస్తుందని, వైద్యసిబ్బంది నేరుగా మొబైల్



ల్యాబ్ ద్వారా తమ ఇళ్లవద్దకు వచ్చి అందిస్తున్న వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. శుక్రవారం మండలంలోని గోపాళంవారిపాలెం గ్రామంలో ప్రత్తిపాటి సహాయసహకారాలతో కాటూరి వైద్యకళాశాల వారు ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ అనారోగ్య సమస్యలకోసం ఎక్కడికో వెళ్లి ఇబ్బందులు పడే అవసరం లేకుండా,గ్రామాలలో ఇళ్లవద్దనే లభించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గోపాళంవారి పాలెం గ్రామంలో గ్రామస్తులు కోరినంతనే కాటూరి వైద్యకళాశాల వారితో మాట్లాడి గ్రామంలోనే వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్యశిబిరంలో అన్నిరకాల అనారోగ్య సమస్యల కారణాలను వైద్యసిబ్బంది వెంటనే గుర్తించి అవసరమైన చికిత్సలు చేయడంతోపాటు మందులు కూడా ఉచితంగా అందచేస్తారని ప్రత్తిపాటి తెలిపారు. గుండె,కిడ్నీ,లివర్,నంబంధిత వ్యాధుల సమస్యలను కూడా వైద్యసిబ్బంది వెంటనే గుర్తిస్తారని, ఇంత మంచి అవకాశాన్ని ప్రజలు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు జవ్వాజి మదన్‌మోహన్, నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, సాగర్‌బాబు, చిన్నం రవి, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల సంజీవని యాప్‌పై అంగన్‌వాడీలకు శిక్షణ

కొల్లూరు, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) : బాల సంజీవని నూతన యాప్‌పై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులను నిర్వహించినట్లు అమృతలూరు ప్రాజెక్టు ఐసిడిఎస్ అధికారిని గన్నవరం విజయలక్ష్మీ తెలిపారు. శుక్రవారం కొల్లూరు, అనంతవరం అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం నూతనంగా బాల సంజీవని యాప్‌ను విడుదల చేసిందని ఆ యాప్‌పై కార్యకర్తలకు వివరంగా సూచనలు అందించారు. ఈ నూతన యాప్‌లో ఉన్న



పిల్లల హాజరు శాతము, కేంద్రాల పని వేళలు, పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ విధానం తదితర విషయాలు ఖచ్చితంగా నమోదు అవుతాయని అన్నారు. కార్యకర్తలు కేంద్రాల నిర్వహణ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం పంపిణీలో ప్రజల నుండి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను తెరవడంలో సమయపాలన పాటించాలన్నారు. వేసవి కాల దృష్ట్యా ఆరోగ్య పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటిని పరిశుభ్రంగా గర్భవతులకు పిల్లలకు బాలింతలకు అందించాలన్నారు. కేంద్రాల రికార్డులను సక్రమంగా తయారు చేయాలన్నారు. పిల్లల ఎత్తులు బరువులు తేడాలు లేకుండా రికార్డులను తయారు చేయాలన్నారు. ప్రజల సహకారంతో అంగన్‌వాడీ వందనాలను నిర్వహించాలన్నారు. కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సమావేశంలో ఏసీ డీపీవో విజయరాణి, సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, డిటిసి యోగాలక్ష్మీ, కొల్లూరు, అనంతవరం సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన ఒంగోలు జాతి జాతీయ స్థాయి ఎడ్లబల ప్రదర్శన

తెనాలి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) : ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ట్రస్టు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో ఈనెల 29నుండి ఏప్రియల్ 4వరకు జరుగుతున్న ఒంగోలు జాతి జాతీయ స్థాయి ఎడ్లబల ప్రదర్శన మరియు పశుపాల ప్రదర్శన



ఆఖరి రోజు కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో పాటు పలువురు శాసన సభ్యులు తెనాలి ప్రవణకుమార్, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రకుమార్ వర్మ, పలువురు పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఎడ్లబల ప్రదర్శన వ్యవసాయ విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం ఈ ప్రాంత రైతులకు ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని ఆయన తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య నేతలు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఒంగోలు జాతి ఎడ్లబల ప్రదర్శన పోటీలు ఈ ప్రాంతానికే గర్వకారణమని ఆయన తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా ఒక ప్రణాళికతో ఈ ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించటం విశేషమని ఆయన తెలియజేశారు. ఇంకా పలువురు నేతలు ఎడ్లబల ప్రదర్శన పోటీల యొక్క విశిష్టతను వివరించారు. అనంతరం పోటీలో గెలుపొందిన ఎడ్ల జత యజమానులకు నేతలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పలువురు టిడిపి నేతలు కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

మాచర్లటౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న యాజమాన్యం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన దేవుని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ



కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరానికి గాను తమ పాఠశాలలో చదువుతున్న యూకేజీ, పదో తరగతి విద్యార్థులందరికీ గ్రాడ్యుయేషన్ నిర్వహించి వారికి ప్రమోషన్ పట్టాలు అందజేశారు. చిన్నారులను రంగురంగుల గ్రాడ్యుయేషన్ డ్రెస్సుల్లో చూసి విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తి చేశారు. చిన్నారుల నృత్యాలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హనుమంతరావు, యాజమన్యం డా॥ సదాశివరాజు, హరీష్ చంద్ర, పాఠశాల ఇన్‌ఛార్జిలు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్‌కు డ్రింకింగ్ వాటర్ కూలర్ అందజేత

తెనాలి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) : పాత గవర్నమెంట్ హాస్పిటల్‌లో గల అర్బన్ హెల్త్ సెంటర్‌కు వేసవి పురస్కరించుకుని డ్రింకింగ్ వాటర్ కూలర్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ జన్మదిన సందర్భంగా రోటరీ క్లబ్ తెనాలి బత్తుల వెంకటేశ్వరరావు, ఈదర వెంకట పూర్ణచంద్ సౌజన్యంతో ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు ఈదర శ్రీనివాసరావు, దేవయజనం మురళీకృష్ణ, మెడికల ఆఫీసర్ డాక్టర్ వి.ప్రియాంక, గుత్త వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ, ఈదర వెంకట పూర్ణచంద్, బత్తుల వెంకటేశ్వరరావు, పావులూరు రాంబాబు, గుమ్మడి ప్రసాద్,



హాస్పిటల్ సిబ్బంది, వి.సునీత, ఏ.శిరీష, పి.ధనలక్ష్మి, బి.హరికృష్ణ, పి.రాము తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై చిల్డ్రన్ కమిటీల ఏర్పాటుపై హర్షం

పెదకూరపాడు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : బాల్య వివాహాలపై చిల్డ్రన్ కమిటీలు ఏర్పాటు చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని జలాలపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సర్పంచ్‌లకు చిల్డ్రన్



కమిటీ అవగాహన సదస్సులను నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి రాజు మాట్లాడుతూ చిన్నారులు మానసిక వికాసం కలిగి ఉండేందుకు కృషి చేయాలన్నారు. సచివాలయం డిజిటల్ అధికారి సాగర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదం డ్రులకు, చిన్నారులకు చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ విజయదుర్గ, అంగన్‌వాడీ కార్యకర్త అనిత, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరరెడ్డి, జోసఫ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సందేశాత్మక చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలి : రత్నాకర్ కనపర్తి దర్శకుడు

తెనాలి, ఏఫ్రియల్ 4 (ప్రభాతవార్త) : సందేశాత్మక చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలి అని దర్శకుడు కనపర్తి రత్నాకర్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర విశేషాలను విలేఖరులకు చిత్ర యూనిట్ వివరించారు. ఈ



సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ మహోన్నతుల చరిత్రను భావితరాలకు చాటి చెప్పేందుకు సినిమా మాధ్యమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళా విద్య కోసం విధవ రాళ్ళ పునర్వివాహాల కోసం సమసమాజ స్థాపన కోసం జ్యోతిరావు పూలే పాటుపడ్డారన్నారు. ఇలాంటి మహనీయుల చరిత్రను వెండి తెరపై దృశ్య కావ్యంగా మలచిన దర్శక, నిర్మాతలకు, చిత్రటీంకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో జ్యోతిరావుపూలే సినిమా ప్రదర్శన కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు.

## తెలుగుదేశం కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే కన్నా పరామర్శ

రాజుపాలెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం పర్యటించారు. తెలుగుదేశంపార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తల ఇళ్ళకు వెళ్ళి వారితో మాట్లాడారు. గ్రామంలో అల్లాభక్షు అనే కార్యకర్త తండ్రి చనిపోవడంతో సమాచారం తెలుసుకొని



వారి ఇంటికి వెళ్ళారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతిపట్ల సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా వెంట వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## కెఎల్‌యులో ఘనంగా అంతర్జాతీయ మహిళా సమ్మిట్

తాడేపల్లి,ఏప్రిల్ 4,ప్రభాతవార్త : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో శుక్రవారం అంతరా జతీయ మహిళా సమ్మిట్ కెఎల్ ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా హాజరైన పలువురు మహిళలతో కలసి ప్రొఫెసర్ డాక్టర్ కె.ఎస్.జగన్నాధరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ లు జ్యోతి



ప్రజ్వలనచేసి ఉత్సవాలను ప్రారంభించారు .కార్యక్రమంలో మహిళల ఆరోగ్యం మరియు వారి శ్రేయస్సు,నూతన ఆవిష్కరణల్లో మహిళ పాత్ర మరియు టెక్నాలజీ,మహిళా సాదికారత మరియు రాబోయే తరానికి మహిళా నాయకత్వం, వ్యవస్థాపక మరియు వ్యాపారాల్లో మహిళల పాత్ర,విద్య మరియు నైపుణ్యాభివృద్ధిలో మహిళలు,లింగ సమానత్వం,చేరిక, మహిళల హక్కులు మరియు సామాజిక న్యాయం వంటి ఏడు అంశాలపై విస్తృతస్థాయి బృందాలుగా చర్చలు జరిపారు.సదస్సుకు చెందిన సమగ్ర ఆస్పత్రిలోని కన్సల్టెంట్ న్యూరాలజిస్టు డాక్టర్ కె.నీరజ.యుఎస్ఏ సాన్‌డ డియాగో యూనివర్సిటీ డీన్ డాక్టర్ మహాశ్వేత సర్కార్,కాసా ఎలైట్ డైరెక్టర్ ప్రీతి కొరటాల,రాష్ట్ర విపత్తుల శాఖ మేనేజర్ యశశ్విని పెద్ది,చినోయ్ డిజైన్ మేనేజింగ్ డైరెక్టర్ సాందీపని వజ్జి,అఖిల భారత సైకాలజికల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కె.లక్ష్మీ తులసీభాయి,.వాసవ్య మహిళా మండలి ఆద్యక్షురాలు బొల్లినేని కీర్తి,హోప్‌విన్ ఆస్ప త్రులు వ్యవస్థాపక సీఈవో ఎండి షమ సుల్తానా,ది స్టెమ్ మేకర్ వ్యవస్థాక సీఈఓ ఆషా క్రాంతి నందిగం,ఏపి హైకోర్టు న్యాయవాది అనుపమ దార్ల,కెఆర్ఆర్ ఇన్నోవేషన్ డైరెక్టర్ సీఈఓ రష్మితరావు,లిటిల్ బ్లాక్ స్టార్ కో ఫౌండర్ తిరుమల శెట్టి మేఘన,సేఫ్ మరియు ఫన్ టైమ్ ఉపాధ్యక్షురాలు సుమ అట్లూరి లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగించారు. అంతర్జాతీయ మహిళా సమ్మిట్ చైర్ పర్సన్ డాక్టర్ రూత్ రమ్య మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరగాలన్నారు.రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ అంతర్జాతీయ ఎమహిళా సమ్మిట్ కు హాజరైన మహిళలందరికీ అభినందనలు తెలిపారు. వర్సిటి విసి ఆచార్య కె.ఎస్.జగన్నాధరావు మాట్లాడుతూ నేటి మహిళలు విజా ్ఞనానికి నాంది అన్నారు.తల్లిగా,చెల్లిగా భార్యగా మహిళ పలురకాల పాత్రలు ఏకకాలంలో పోషిస్తూ అటు కుటుంబాన్ని ఇటు విద్యావ్యాపార సామాజిక రంగాల్లో దూసుకుపోవడం అభినందనీయ మన్నారు .కార్యక్రమంలో వర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత,కెఎల్ఈఎఫ్ బోర్డు సభ్యులు కోనేరు నిఖిల,దివ్య,వైస్‌చాన్సలర్ డాక్టర్ జి.పార్ధ సారధివర్మ,డాక్టర్ కె.ఎస్.జగన్నాధరావు ,వి.సి డాక్టర్ ఎవిఎస్‌ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖర్‌రావు, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,చైర్ పర్సన్స్ డాక్ టర్ రూత్ రమ్య,డాక్టర్ ఐ.గోవర్ధిని,డాక్టర్ సిహెచ్ శ్రీకావ్య,కన్వీనర్లు డాక్టర్ కె.సోని,డాక్ టర్ హరిత,డాక్టర్ ఏ.ప్రియా,డాక్ టర్ పి.లక్ష్మీప్రసన్న, డాక్టర్ వి.శైలజ,డాక్టర్ పి.రాజరాజేశ్వరీ, డాక్టర్ శాంతిశ్రీ,డాక్టర్ కోనేరు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వేలు: తహశీల్దార్ నెహ్రుబాబు

అమృతలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: రైతులు భూ సమస్యలు ఉంటే వాటిని గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది నిర్వహిస్తున్న రీ సర్వేలో పరిష్కరించు కోవాలని తహశీల్థార్ కె.నెహ్రుబాబు తెలిపారు. మండల పరిధిలోని పాంచాళవరం, పెదపూడి గ్రామాల్లో శుక్రవారం తహశీల్థార్ నెహ్రుబాబు ఆధ్వర్యంలో రైతులకు రీ సర్వేపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్థార్ నెహ్రుబాబు మాట్లాడుతూ భూ



సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కలి ్పస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పావులూరి హేమచంద్, డిటి శివయ్య, మండల సర్వేయర్, విఆర్ఓలు, రైతులు పాల్గొన్నారు.

## నూతన ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : పట్టణంలోని పిడుగురాళ్ళ రోడ్డులో వెన్నాదేవి గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన గార్డెన్ ఫంక్షన్‌హాల్‌ను శుక్రవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. బత్తుల ఆదినారాయణ ఆధ్వర్యంలో నారాయణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా వెంట వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే

సత్తెనపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం వరల్డ్ ఓరల్ హెల్త్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడారు. మార్చి 20వ తేదీ నుండి ఏప్రిల్ 20వ తేదీ వరకు వరల్డ్ ఓరల్ హెల్త్ డే ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



అర్బన్ షాదీఖానా స్కూల్, వడ్డవల్లిలోని ఉర్దూ స్కూల్, లక్ష్మీథియేటర్ వద్ద ఉన్న ఉర్దూ స్కూల్‌లో విద్యార్థులకు నోటి శుభ్రత గురించి అవగాహన కల్పించామన్నారు. అదే విధంగా 40 సంవత్సరాలు పైబడిన పురుషులకు, స్త్రీలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు ఉన్నాయన్నారు. డెంటల్ డాక్టర్ జాఫ్రిన్‌ఇమాంబి, ఆర్ఎంఓ శోభారాణి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, కమల తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందంచిన ఉపాధ్యాయులు

అమృతలూరు, ఏప్రిల్ 4, ప్రభాత వార్త: జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో పెదపూడి జడ్‌పి



హైస్కూల్ విద్యార్థులు తెనాలి తేజశ్విని (9వ తరగతి), పులివర్తి భాగ్యరాజు(9వ తరగతి), రావుల వందన(8వ తరగతి)ను శుక్రవారం హైస్కూల్ హెచ్ఎం రంగారావు, ఉపాధ్యాయులు సుధారాణి, జానకీరావు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ మార్చి 25వ తేది తెనాలి ఎన్‌టిఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన త్రోబాల్ అసోషియేషన్ సెలక్షన్‌లో తమ హైస్కూల్ విద్యార్థులు ముగ్గురు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. మార్చి 28 నుండి 30వ తేది వరకు పాండిచేరిలోని శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలో జరిగిన 32వ జూనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని తమ హైస్కూల్‌కు ఎంతో పేరు తీసుకువచ్చారని తెలిపారు. గతంలో కూడా తమ హైస్కూల్ విద్యార్థులు నేషనల్ స్థాయిలో జరిగిన వివిధ క్రీడల పోటీల్లో పాల్గొని విజయం సాధించారని కొనియాడారు. కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధా ్యయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరుదైన ప్రజాప్రతినిధిగా అందరి మన్ననలు పొందిన కెఎస్ లక్ష్మణరావు

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 4,ప్రభాతవార్త : ఈనాటి ప్రజాప్రతినిధులకు భిన్నంగా అనునిత్యం ప్రజాసమస్యలపై పోరాడి అన్ని వర్గాల ప్రజల మన ్ననలు పొందిన కె.ఎస్.లక్ష్మణరావు అరుదైన ప్రజాప్రతినిధిగా నిలిచిపోయారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో పాల్గొన వివిధ రంగాల ప్రముఖులు ప్రశంసించారు. కె.ఎస్.లక్ష్మణరావు ఎమె ్మల్సీగా పదవీ విరమణ చేసిన సందర




్భంగా సుదీర్ఘకాలం ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేసూ ్త అవగాహన సంస్థ అభినందన కార్యక్రమం ఏర్పాటుచేసింది.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఒక మేధావి,విశ్లేషకుడిగా,బోదకుడిగాచ,రచయితగా,ఉద్యమకారుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా లక్ష్మణరావు అవిరళ కృషి ప్రజాప్రతినిధులందరికి ఆదర ్శప్రాయమన్నారు.రాజా ్యంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి,సాహితీవేత్త డాక్టర్ సిహెచ్ సుశీల,ప్రొగ్రెసివ్ ఫోరం రాష్ట్ర అధ్య క్షుడు ఎస్.హనుమంతరెడ్డి,వివిధ సంఘాల ప్రముఖులు,విద్యావేత్తలు,కె.ఎస్.లక్ష్మణరావును ఘనంగా సత్కరించారు.తనకు జరిగిన సన్మానానికి కె.ఎస్.లక్ష్మణరావు స్పందిస్తూ తాను గెలిచినా,ఓడినా ఎప్పుడు ప్రజలతోనే ఉంటానని,ఈ ఓటమిని సవాల్‌గా తీసుకొని రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తానని అభ్యుదయ,ప్రజాతంత్ర వాదులందర్ని ఒక వేదికపై తీసుకొచ్చి ప్రజా సమస్యల పరిషా ్కరానికి కృషిచేస్తానన్నారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ వేణుగోపాలరావు,రైతురంగ ప్రముఖులు జొన్నలగడ్డ రామారావు,రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి,విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,ఆడిటర్ శ్రీహరిరెడ్డి,సరసవల్లి కృష్ణారావు,తాండవకృష్ణ,తదితరులు లక్ష్మణరావును అభినందిస్తూ మాటా ్లడారు.

## జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన కెరిడ్జ్ విద్యార్థులు

నరసరావుపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా టెన్నీస్‌బాల్ క్రికెట్ జట్టుకు కెరిడ్జ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. గురువారం వివరాలను కళాశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. స్కూల్ పి.డి. కిషోర్‌బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ పాఠశాల విద్యార్థులు జశ్వంత్, రోహిత్, శ్రీనివాస్, ఆనంద్, విన్స్ జట్టుకు ఎంపికైన వారిలో ఉన్నట్లు ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ నెల 5,6 తేదీలలో పిడుగురాళ్ళలో జరిగే 12వ రాష్ట్రస్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొంటారని ఆయన వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డి.యోగేశ్వరరావు, పి.హేమంత్ పాల్గొన్నారు.

## గ్రామీణ పేదల ఉపాధి, వారి ప్రమాణాల మెరుగుదల ప్రభుత్వ లక్ష్యం : మాగులూరి హరిబాబు

పెదకూరపాడు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : ప్రజలు, ప్రభుత్వం, పరిపాలన, పెట్టుబడులు అనే అంశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకు ఉపాధి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారని రాష్ట్ర ఎస్.ఇ.ఆర్.పి. స్టాండింగ్ కౌన్సిల్ మాగులూరి హరిబాబు అన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి వివిధ అంశాలను ఆయనకు వివరించారు. విద్య, ఉపాధి, వృత్తి నైపుణ్యం, బలోపేతం చేయడం పి-4 పథకం ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రతి ఇంటి నుండి విద్యావంతులు రావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ తనపై ఉంచిన విశ్వాసంతో ఎస్.ఇ.ఆర్.పి.స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు హరిబాబు తెలియజేశారు.

## మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ

రొంపిచర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : మండలంలోని విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలో ఉన్న ఏపి ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీని శుక్రవారం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ రవినాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలు ఎంతో విలువైనవని తెలిపారు. నోట్ రాసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆకాంక్షలను, ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

5-4Pg5.qxd:5-4Pg5.qxd 01/01/01 7:16 AM Page 1



# నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి




## స్టాలిన్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

**చెన్నై, ఏప్రిల్ 4:** వైద్యవిద్యలో ప్రవేశాలకోసం నిర్వహించే నీట్ పరీక్షనుంచి తమిళనాడునుంచి మినహాయించాలని గత కొన్నేళ్లుగా రాష్ట్రం డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై కేంద్రం డిఎంకె ప్రభుత్వం మధ్య వివాదంకొనసాగుతోంది. ఈ పరిణామాలవేళ స్టాలిన్ సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమిళనాడు పంపిన నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు. ఈ అంశాన్ని సీఎం స్టాలిన్ రాష్ట్ర శాసనసభలోనే వెల్లడించారు. ప్రభుత్వం తరపున అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ నీట్‌నుంచి మన రాష్ట్రాన్ని మినహాయించేందుకు కేంద్రం తిరస్కరిస్తోందని, ఇది దక్షిణాది రాష్ట్రాన్ని అవమానించడమేనని అన్నారు. అయితే వారు మన అభ్యర్థనను తిరస్కరించినా మన పోరాటం ఆపలేరన్నారు. ఈనిర్ణయాన్ని సవాల్‌చేసేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తామని న్యాయనిపుణులను సంప్రదిస్తున్నట్లు చెప్పారు. దీనిపై సమగ్రంగా చర్చించేందుకు ఏప్రిల్ 9న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. నీట్‌పరీక్ష కారణంగా తమిళనాడులో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని సీఎం ఆందోళన వ్యక్తంచేసారు. ఎంబిబిఎస్, బిడిఎస్‌కోర్సుల్లోప్రవేశాలకోసం జాతీయ స్థాయిలో నిర్వహించే అర్హత పరీక్ష నీట్ పరిధినుంచి తమిళనాడును శాశ్వతంగా మినహాయించాలంటూ అక్కడి ప్రభుత్వం ఓ బిల్లును తీసుకొచ్చింది. దీని ప్రకారం 12వ తరగతి మార్కుల ఆధారంగా విద్యార్థులకు వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. ఈబిల్లు ఇప్పటికే 2021, 2022ల్లో రెండుసార్లు తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది. తర్వాత గవర్నర్‌కు పంపగా పలుమార్లు తిరస్కరించారు. దీనితో బిల్లులో కొన్ని మార్పులుచేసి రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. ఇప్పటికే హిందీ వివాదం, డీలిమిటేషన్ వంటి అంశాలపై కేంద్రం తమిళనాడు సర్కారుమధ్య వివాదం కొనసాగుతోంది. తాజాగా నీట్ బిల్లును తిరస్కరించడంతో ఇది మరింత ముదిరేలా కనిపిస్తోంది. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# నేనేమీ ఉగ్రవాదిని కాదు..

## ఏడుగురు ప్రధానులు నాతో చర్చించారు..

### వేర్పాటువాద నాయకుడు, జీవితఖైదు అనుభవిస్తున్న యాసిన్ మాలిక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** తాను రాజకీయ నాయకుడినని, ఉగ్రవాదిని కాదని వేర్పాటువాద నాయకుడు యాసిన్‌మాలిక్ వ్యాఖ్యలు చేసాడు. గతంలో తనతో ఏడుగురు ప్రధానమంత్రులు చర్చలు జరిపారని తెలిపాడు. ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చాడనే కేసులో జైలుశిక్ష అనుభవిస్తున్న మాలిక్ విడియోకాన్ఫరెన్స్ ద్వారా సుప్రీంకోర్టు విచారణకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఉగ్రవాది అంటూ సిబిఐ చేసిన ఆరోపణలను మాలిక్‌తోసిపుచ్చాడు. జమ్ముకాశ్మీర్ లిబరేషన్‌ఫ్రంట్‌ను కేంద్ర ప్రభుత్వం నిషేధించిందే తప్ప ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చలేదని అన్నాడు. 1994లో తనకు 32 కేసుల్లో బెయిల్ ఇచ్చారని, కేసులను కూడా కొనసాగించలేదని గుర్తు చేసాడు. గతంలో ప్రధానులుగా పనిచేసిన పివి నరసింహారావు, హెచ్‌డి దేవెగైడ, ఐకె గుజ్రాల్, వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్ హయాంలోనూ తన సంస్థపై ఎలాంటిచర్యలు తీసుకోలేదని అన్నాడు. ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన మొదటి ఐదేళ్లలోనూ మునుపటి విధానాన్నే అనుసరించారని కానీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అకస్మాత్తుగా 35 ఏళ్లనాటి ఉగ్రవాద కేసుల విచారణను తిరిగిప్రారంభించారని ఆవేదన వ్యక్తంచేసాడు.

1989లో జమ్ములో ఆతడిపై నమోదయిన రెండుకేసుల్లో విచారించడానికి మాలిక్‌ను అక్కడి కోర్టులో హాజరుపరచాలని అధికారులుచేసిన ప్రతిపాదనకు అనుమతి ఇవ్వవద్దని సిబిఐ సుప్రీంకు విజ్ఞప్తి చేసింది. ఆ కేసులకు సంబంధించిన విచారణను జమ్ముకోర్టునుంచి ఢిల్లీకోర్టుకు బదిలీచేయాలని కోరింది. మాలిక్‌కు ఉగ్రవాదులతో సంబంధాలు న్నందున అక్కడికి వెళితే ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని సిబిఐ తరపున వాదిస్తున్న సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా సుప్రీంకు విన్నవించారు. ఈ క్రమంలో మాలిక్ మాట్లాడుతూ తానేమి ఉగ్రవాదిని కాదంటూ చెప్పు కొచ్చారు. 1990 జనవరి 25న పాత శ్రీనగర్ ఎయిర్‌ఫీల్డ్‌లో విధుల నిర్వహణకు సిద్ధమైన వాయుసేన సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డారు. మాలిక్ నాయకత్వంలోనే ఈఘాతుకం జరిగిందన్న అభియోగాలున్నాయి. తర్వాత అరెస్టు అయిన ఆతడిపై సిబిఐ ఛార్జిషీట్ దాఖలుచేసింది.

1994లో మాలిక్‌జైలునుంచి విడుదలయ్యారు. అనంతరం ఉగ్రవాద కార్య కలాపాలకు నిధులు సమకూర్చాడనే ఆరోపణలు రుజువుకావడంతో ఆతడికి శిక్షపడింది. ప్రస్తుతం తీహార్‌జైలులో జీవితఖైదు అనుభవిస్తున్నాడు.





# హసీనా అప్పగింతపై బంగ్లా అభ్యర్థన మాత్రమే చేసింది..

### విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ

**బ్యాంకాక్, ఏప్రిల్ 4:** బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొనేందుకు థాయిలాండ్‌లో పర్యటించిన భారత ప్రధాని నరేంద్రమోడీతో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు మహ్మద్‌యూనస్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అప్పగింత గురించి ప్రస్తావనకు వచ్చిందా అన్న ప్రశ్నలపై విదేశాంగశాఖ కార్యదర్శి మిస్రీ స్పందించారు. భారత్‌కు బంగ్లాదేశ్ అధికారికంగా అభ్యర్థన చేసింది. అయితే ఇప్పటికిప్పుడు అంతకుమించి మాట్లాడటం సరైందికాదన్నారు. అక్రమ వలసలు, మైనార్టీలపై దాడులు అంశం వారిద్దరిమధ్య చర్చకు వచ్చింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రతపై ఆందోళనను ప్రధాని మోడీ యూనస్ దృష్టికి తీసుకెళ్లారని మిస్త్రీ చెప్పారు. గత ఏడాది ఆగస్టులో బంగ్లా తాత్కాలిక కేర్‌టేకర్ బాధ్యతలను యూనస్ తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇరుదేశాలమధ్య సంబంధాలు ఒత్తిడికి గురవుతున్నాయి. మరోపక్క చైనా, పాకిస్థాన్‌తో ఢాకా దగ్గరవుతోంది. ఈ తరుణంలో ఇరువురునేతలమధ్యభేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. పదహారేళ్లపాటు కొనసాగిన షేక్ హసీనా ప్రభుత్వం గత ఏడాది ఆగస్టులోజరిగిన ఉద్యమం కారణంగా పతనం అయింది. దీనితో పదవీచ్యుతురాలైన ఆమె స్వదేశం వీడి భారత్‌కు వచ్చి రహస్యప్రాంతంలో ఉన్నారు. ఆతర్వాత స్వదేశంలో ఆమెపై అనేక కేసులునమోదయ్యాయి. అరెస్టు వారంట్లుకూడా జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే హసీనాను తమకు అప్పగించాలంటూ దౌత్యకార్యాలయం నుంచి లేఖ అందింది. అభ్యర్థనపై భారత్‌నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఇటీవలే యూనస్ అన్నారు. ఆమెను తిరిగి రప్పించేందుకు అవసరమైతే అంతర్జాతీయ మద్దతుకోరతామని కూడా యూనస్ గతంలో వ్యాఖ్యలు చేసారు.

# బావిలో విషవాయువు పీల్చి 8 మంది మృతి



**భోపాల్, ఏప్రిల్ 4:** మధ్యప్రదేశ్‌లో విషాం చోటు చేసుకుంది. బావిలోని విషవాయువు పీల్చి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఖాండ్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చైగావ్ మఖాన్‌ప్రాంతంలో గంగౌర్ పండుగ వేడుకల్లో భాగంగా విగ్రహాల నిమజ్జనంకోసం గ్రామస్తులు బావిని సిద్ధం చేస్తుండగా ఈఘటన చోటు చేసుకున్నట్లు ఖాండ్వా కలెక్టర్ రిషవ్ గుప్తా తెలిపారు. బావిలో పేరుకుపోయిన బురదను తొలగించడానికి ముందు ఐదుగురు వ్యక్తులు బావిలోకి దిగారు. వారు అందులోని విషవాయువుల కారణంగా స్పృహకోల్పోయి బురదలో మునిగిపోయారు. వారిని రక్షించేందుకు మరో ముగ్గురు బావిలోకి వెళ్లారు. విషవాయువు ప్రభావంతో వారుకూడా అందులోనే చిక్కుకు పోయి ప్రాణాలు వదిలారని కలెక్టర్ వివరించారు. సమాచారం అందుకున్న జిల్లా యంత్రాం గం, పోలీసులు, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. సుమారు నాలుగుగంటల పాటుశ్రమించి ఎనిమిది మృతదేహాలను ఒక్కొక్కటిగా బావినుంచి వెలికితీసారు. మృతులు రాకేశ్‌పటేల్(23), అనిల్‌పటేల్(25), అజయ్‌పటేల్(24), శరణ్ పటేల్(35), వాసుదేవ్ పటేల్ (40), గజానన్ పటేల్ (35), అర్జున్‌పటేల్ (35), మోహన్ పటేల్ (53)గా గుర్తించారు.



# డ్రగ్స్‌రవాణాతో పట్టుబడిన కానిస్టేబుల్

### ఉద్యోగం నుంచి డిస్మస్ చేసిన హర్యానా సర్కార్

**చండీగఢ్, ఏప్రిల్ 4:** మహిళా పోలీస్ కానిస్టేబుల్ వ్యక్తిగత వాహనాన్ని పోలీసులు తనిఖీచేసారు. డ్రగ్స్‌తో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోవడంతో ఆమెను అరెస్టు చేసారు. ఈ నేపథ్యంలో సర్వీస్ నుంచి డిస్మిస్‌చేసారు. ఆమె కూడబెట్టిన ఆసులపై కూడా దర్యాప్తుచేస్తున్నారు. పంజాబ్‌లోని బటిండాలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా స్పెషల్‌డ్రైవ్ చేపడుతున్నారు. ఇందులోభాగంగా మహిళా పోలీస్ కానిస్టేబుల్ అమన్‌దీప్‌కౌర్ తన వాహనంలోడ్రగ్స్ స్మగ్లింగ్‌చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. పోలీసులు యాంటీ నార్కొటిక్స్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కలిసి కౌర్‌డ్రైవ్ చేస్తున్న వాహనాన్ని భటిండాలోని బాదల్ ఫ్లైఓవర్‌సమీపంలో అడ్డగించారు. తనిఖీచేయగా గేర్‌బాక్స్‌వద్ద దాచిన 17.71 గ్రాముల హెరాయిన్ లభించింది. ఈక్రమంలో మహిళా కానిస్టేబుల్‌ను అరెస్టు చేసారు. అలాగే నిబంధనల ప్రకారం పోలీస్ ఉద్యోగం నుంచి ఆమెను తొలగించారు. మరోవైపు అమన్‌దీప్ కౌర్‌కు మహేంద్ర థార్‌తోపాటు ఆడి, రెండు ఇన్నోవాకార్లు, బుల్లెట్‌బైక్, రెండుకోట్ల విలువైన లగ్జరీ ఇల్లు, ఖరీదైన వస్తువులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీనితో డ్రగ్స్‌స్మగ్లింగ్‌ద్వారా వాటిని కొనుగోలు చేసిందా అన్నది దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ఆమెకు ఎవరైనా అధికారులు సహకరించారా అన్నదానిపై కూడా దృష్టిపెట్టారు.

# ఉభయసభల్లో వక్ఫ్ సవరణబిల్లు ఆమోదం

## ఇక రాష్ట్రపతి సంతకానికి ఉమీద్ బిల్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** పార్లమెంటులో రెండు రోజులపాటు ఏకధాటిగా చర్చలుజరిగిన తర్వాత వక్ఫ్‌సవరణల బిల్లు ఉభయసభల్లోను ఆమోదం పొందింది. ఈ బిల్లును ఇక కేంద్రం రాష్ట్రపతి ఆమోదానికి పంపించనున్నది. రాష్ట్రపతి సంతకం తర్వాత ఈ బిల్లుచట్టరూపంలోకి వస్తుంది. ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించిన బిజెపి, ఎన్డీయే మిత్రపక్షాలతోపాటు తటస్థంగా ఉన్న ఎంపీలను సైతం దారికితెచ్చుకుని ఉభయసభల్లో మెజార్టీని కూడగట్టింది. లోక్‌సభలో 288 ఓట్లతో ఆమోదం పొందింది. 232 మంది ఈ బిల్లును వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. అంటే ఇండియా కూటమి పార్టీలు మాత్రమే వ్యతిరేకించాయి. ఇక రాజ్యసభలో చర్చ జరుగుతున్న క్రమంలోనే జెడియు ఈ బిల్లుకు మద్దతు ప్రకటించడంతో ఇద్దరుఎంపిలు రాజీనామా చేసారు కూడా గురువారంరాత్రి పొద్దుపోయేంతవరకూ జరిగినచర్చల తర్వాత రాజ్యసభలో 128మంది సభ్యులు ఈబిల్లుకు ఆమోదం తెలిపారు. 95 ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి. లోక్‌సభలో ఈ బిల్లుపై ఎనిమిది గంటల కుపైగానే చర్చజరిగితే రాజ్య సభలో అంతకుమించి 13 గంటలపాటు చర్చకొనసాగిం చారు. రాత్రి రెండు గంటలు దాటినతర్వాత ఓటింగ్‌నిర్వహించి ఆమోదం తెలిపారు. దీనితో సభలో వక్ఫ్ సవరణలబిల్లు 2025ను ఆమోదిం చినట్లు ప్రకటించారు. ప్రతి సవరణపైనా ప్రతిపక్షాలు ఓటింగ్‌కు పట్టుబట్టినా వాటన్నింటినీ అటు స్పీకర్ ఓంబిర్లా, ఇటు రాజ్యసభఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌లు తిరస్కరించడంతో వీగిపోయాయి. ఇదిలాఉంటే బెంగాల్, తమిళనాడుల్లో భారీ ఎత్తున ముస్లింలు నిరసనకు దిగారు. వక్ఫ్ సవరణ బిల్లును మేం వ్యతిరేకిస్తున్నామంటూ పలు ముస్లిం సంఘాలు ఆందోళనకు దిగాయి. బెంగాల్ లోనికోల్‌కత్తా, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లలో భారీ ప్రద ర్శనలు జరిగాయి. తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూరు, తిరుచిరాపల్లి వంటి నగరాల్లో టివికె కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.

# బాలివుడ్ సీనియర్ నటుడు మనోజ్‌కుమార్ కన్నుమూత



మనోజ్ కుమార్ (ఫైల్)

**ముంబయి, ఏప్రిల్ 4:** బాలివుడ్ సీనియర్ నటుడు మనోజ్‌కుమార్ 87వ ఏట కన్నుమూసారు. వృద్ధాప్యసమస్యలపై ఆయన ముంబయిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీర్ఘకాలికంగా ఆయన వయోసమస్యలతో చికిత్సలు పొందుతుననట్లు ఆయన కుమారుడు కునాల్‌గోస్వామి తెలిపారు. దేశభక్తి సినిమాల్లో ఎక్కువగా నటించిన మనోజ్‌కుమార్ 1960 నుంచి 1970వరకూ బాలివుడ్‌లో ప్రముఖ నటుడిగా వెలు గొందారు. ప్రధాని నరేంద్రమోడీ తనసంతాప సందేశంలో ఆయన్ను ఇండియన్‌సినిమా ఐకాన్‌గా పేర్కొన్నారు. మనోజ్ కుమార్ అసలుపేరు హరికృష్ణన్ గోస్వామి. 1937లో ఆయన పంజాబ్‌లోని ఉత్తర రాష్ట్రంలో జన్మించారు. తనంతతానుగానే అంచలంచెలుగా ఎదిగారు.

షహీద్, రోటీ కపడా ఔర్‌మకాన్, క్రాంతి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. మాతృభూమిపై ఉన్న మమకారంతో ఆయన ఎక్కువ దేశభక్తి సినిమాల్లోనే నటిం చారు. రైతు పోరా టాలు, భారత స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల చరిత్ర ఉన్న సినిమాల్లో ఆయన ఎక్కువ కనిపించారు. 200 ఏళ్ల బ్రిటిష్ సామ్రాజ్య వాదుల పాలన తర్వాత కూడా ఆయన తీసిన చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టు కున్నాయి. మనోజ్‌కుమార్‌కు బదులుగా ఆయన్ను భారత్‌కుమార్ అని కూడా పిలిచేవారు. నటనలో ఆయనకు అనేక పురస్కారాలు లభించాయి. పద్మశ్రీ పురస్కారం కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకున్నారు. దాదాసాహెబ్ పాల్కే అవార్డుతో కూడా ఆయన్ను సత్కరించారు.

# అమెరికా అధ్యక్షుడికి లండన్‌కోర్టు షాక్

## 7.41 లక్షల డాలర్లు జరిమానా

**లండన్, ఏప్రిల్ 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు బ్రిటన్ కోర్టులో చుక్కెదురయింది. యుకెకు చెందిన ఒక మాజీ గూఢచారిపై దావా వేసేందుకు ప్రయత్నించిన ఆయనకు లండన్ హైకోర్టుజరిమానా విధించింది ఆరోపణలు నిరూపించడంలో విఫలం అయినందుకుగాను న్యాయఖర్చులకింద ట్రంప్ 7.41 లక్షల డాలర్లు అంటే భారత కరెన్సీలోసుమారు ఆరుకోట్లు చెల్లించాల్సిందేనని న్యాయస్థానం తీర్పు వెలువరించింది. యుకె సీక్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ ఎంఐ సంస్థ మాజీ అధికారి అయిన క్రిస్టోఫర్‌స్టీల్ 2017లో ట్రంప్‌పై ఓ సంచలన పత్రం విడుదలచేసారు. స్టీల్ డోజియర్‌పేరుతో రూపొందించిన ఆడాక్యుమెంట్‌లో ట్రంప్‌పై సంచలన ఆరోపణలుచేసారు. రష్యా ఏజెంట్లతో ఆయన రాజీపడ్డారని క్రిస్టోఫర్ ఆరోపించారు. 2016లో ఆయన తొలిసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేయడానికి ముందు మాస్కో ఐదేళ్లపాటు ఆయనకు సాయం చేసిందని పేర్కొన్నారు. ఆ ఆపరేషన్‌ను రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా పర్యవేక్షించారని ఆరోపించారు. అంతేకాకుండా 2013లో ట్రంప్ మాస్కో పర్యటనకు సంబంధించి కొన్ని అభ్యంతర కథనాలురాసారు. 2017లో ట్రంప్ తొలిసారి అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారంచేయడానికి ముందు ఈ డాక్యుమెంట్స్ ప్రచురించారు. అప్పట్లో అమెరికా రాజకీయాలను ఈకథనం కుదిపేసింది. దీనిపై ట్రంప్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. లండన్ కోర్టులో క్రిస్టఫర్‌పై పరువునష్టం దావావేసారు. అయితే ఈ ఆరోపణలను రుజువుచేయడంలో అమెరికా అధినేత విఫలం కావడంతో లండన్‌కోర్టు తాజాగా ఆయనకు జరిమానా విధించింది.

న్యాయఖర్చులకింద 6.25 లక్షల యూరోలు అంటే 7.41 లక్షల డాలర్లు భారత కరెన్సీలో సుమారు ఆరు కోట్లు చెల్లించాలని ఆదేశించింది. క్రిస్టొఫర్ చేసిన ఆరోపణలపై యుఎస్ స్పెషల్ ప్రాసిక్యూటర్ రాబట్ట్ ముల్లర్ అప్పట్లో దర్యాప్తు చేసారు. 2016 అమెరికా ఎన్నికల్లో రష్యా ప్రభుత్వ జోక్యం ఉందని తేల్చారు. అయితే ఈకేసు ఇప్పటికీ కొనసాగు తుండటం గమనార్హం.

# కేరళ సిఎం కుమార్తెపై విచారణకు కేంద్రం అనుమతి



**తిరువనంతపురం, ఏప్రిల్ 4:** కేరళ అధికార కూటమి లెఫ్ట్ డెమొక్రటిక్‌ఫ్రంట్(ఎల్డీఎఫ్)కు షాక్ తగిలింది. అవినీతి ఆరోపణలపై సీఎం పినరయి విజయన్ కుమార్తె టి.వీణను విచారించేందుకు కేంద్రం అనుమతినిచ్చింది. కొచ్చిన్ మినరల్స్ అండ్‌రూటిల్ లిమిటెడ్ అక్రమ లావాదేవీల్లో ఆమె ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు రావడంతో కంపెనీల చట్టం ఉల్లంఘన కింద అభియోగాలు నమోదయ్యాయి. సీరియస్‌ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కొచ్చిన్‌లోని ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జిషీట్ సమర్పించిన నేపథ్యంలో ఈ అనుమతి లభించింది. కొచ్చిన్ మినరల్స్ అండ్‌రూటిల్ లిమిటెడ్‌నుంచి వీణ, ఆమె సంస్థ ఎక్స్‌లాజిక్ సొల్యూషన్స్‌కు రూ.2.73 కోట్లు వచానచయి. దానికి బదులుగా ఎలాంటి ఐటి సేవలు అందించలేదు. రెండుసంస్థలమధ్య అధికారిక ఒప్పందం ఉన్నప్పటికీ అవి మోసపూరితంగా ఉన్నాయని ఎస్ఎఫ్ఐఒ తన అభియోగాల్లో వివరించింది. 2023 ఆగస్టులో వెలుగులోకి రాగా 2017 నుంచి 2020 మధ్యలో సిఎంఆర్ఎల్‌నుంచి రూ.1.72 కోట్లు పొందినట్లు ఈ ఆరోపణల్లో పొందుపరిచారు. ఈక్రమంలోనే పూర్తిస్థాయిలో వీణపై ఈడీ మనీ లాండరింగ్ కేసునమోదు చేసింది. ఇదిలా ఉంటే గతంలో సీఎం ఆయన కుటుంబంపై బంగారం స్మగ్లింగ్ కేసులో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో అవి రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే.

# బిజెపి రాష్ట్ర చీఫ్ రేసులో లేను: అన్నామలై



**కోయంబత్తూరు, ఏప్రిల్ 4:** రాష్ట్రాల్లో కొత్త అధ్యక్షుల నియామకాలపై బిజెపి హైకమాండ్ ముమ్మరకసరత్తులుచేస్తున్న వేళ తమిళనాడు పార్టీ అధ్యక్షుడు అన్నామలై తాను బిజెపి రాష్ట్ర అధ్యక్షరేసులో లేనని ప్రకటించేసారు. కోయం బత్తూరులో ఆయన మీడియాతోమాట్లాడుతూ తమిళనాడు బిజెపిలో నాయకత్వం కోసం నాయకులు పోటీపడరు. మేమంతా ఏకగ్రీవంగా నాయకుడిని ఎన్నుకుంటాం. కానీ నేనుకూడా ఈ రేసులో లేను అని అన్నారు. పార్టీకి ఉజ్వల భవిష్యత్తును కోరుకుంటున్నానని, ఈ పార్టీప్రగతి కోసం ఎంతోమంది తమ ప్రాణాలర్పించారని ఎప్పటికీ పార్టీ బాగుండా లనే పరితపించే వ్యక్తిని నేను అన్నారు. ఎలాంటి రాజకీయ ఊహాగానాల పైనా స్పందించబోన్న అన్నామలై తాను ఏరేసులోనూ లేనన్నారు. ఇతర పార్టీలమాదిరిగా బిజెపిలో అధ్యక్షపదవికోసం 50 మంది నేతలు నామినేషన్లు దాఖలుచేసే పరిస్థితి ఉండదని స్పష్టంచేసారు. మరోవైపు అన్నామలై ఈనెల 7వ తేదీ ఢిల్లీకి వెళతారని, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాతో భేటీ అయి పలు కీలక అంశాలను చర్చిస్తారంటూ వార్తలు గుప్పుమన్నాయి.

# డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టాక తొలిసారిగా చైనా-యుఎస్ సైనిక చర్చలు



**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** రెండోసారి అధ్యక్షుడి హోదాలో ట్రంప్ శ్వేతసౌధంలో అడుగుపెట్టిన తర్వాత తొలిసారి చైనా-అమెరికా మిలిటరీ చర్చలు జరిగాయి. ఈ విషయాన్ని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇరు దేశాలు సైనిక భద్రతపై చర్చలు జరిపాయి. చైనాలోని షాంఘై నగరం వీటికి వేదికగా నిలిచింది. మరోవైపు అమెరికా సైనిక ప్రధాన కార్యాలయమైన పెంటగాన్ కూడా దీనిని ధ్రువీకరించింది. ఇవి వర్కింగ్ లెవల్‌లో జరిగిన చర్చలుగా పేర్కొంది. వీటిని అమెరికా ఇండో-పసిఫిక్ కమాండ్, కోస్ట్‌గార్డ్ నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైనా దళాల దుందుడుకు చర్యలపై దృష్టి పెట్టారు. అమెరికా-చైనా మధ్య సెమీ కండక్టర్, పెట్టుబడులు, టారిఫ్‌లపై తీవ్ర స్థాయిలో విభేదాలున్న విషయం తెలిసిందే. అయినా, ఇరుదేశాలు మిలిటరీ అధికారులు భేటీ కావడం, పరిస్థితి స్థిరంగా ఉందనడానికి చిహ్నంగా నిలిచాయి. ఓవైపు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తొలిసారి ఆసియా పర్యటనకు వెళ్లి ఇండో-పసిఫిక్‌లో చైనా బలపడకుండా మిత్ర దేశాలతో చర్చలు జరిపారు. అదే సమయంలో చైనా ఈ సమావేశం నిర్వహించడం గమనార్హం. ట్రంప్ వాణిజ్యయుద్ధం మొదలుపట్టిన నేపథ్యంలో హెగ్సే పర్యటన ఆసియాలో అమెరికా సైనిక మోహరింపులకు సంకేతంగా నిలిచింది. తైవాన్ జలసంధి సహా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో దూకుడును కట్టడి చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని జపాన్ పర్యటనలో ఆయన పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో చైనాకు చెందిన నౌకాదళం ఇండో-పసిఫిక్‌లో యుద్ధ విన్యాసాలు నిర్వహించింది. ఇక ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా తీరం సమీపంలో అంతర్జాతీయ జలాల్లో లైవ్‌ఫైర్ డ్రిల్స్ చేపట్టింది. ఈ చర్యలతో ఇండో-పసిఫిక్‌లో రక్షణపై ట్రంప్ కార్యవర్గం ఏమేరకు కట్టుబడి ఉందో పరీక్షించినట్టయింది. ఇక రెండు రోజుల క్రితమే తైవాన్ జలసంధిలో చైనా యుద్ధ విన్యాసాలను ముగించింది.

# గోల్డ్‌కార్డు ఫస్ట్ లుక్ విడుదల చేసిన ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా పౌరసత్వం కావాలని కోరుకునే సంపన్నులకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల 'గోల్డ్ కార్డు' ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ గోల్డు కార్డ్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను ఆయన విడుదల చేశారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో ఆయన దీన్ని చూపించారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లతో ఎవరైనా సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. దీని తానే మొదట కొనుగోలు చేసినట్లు ప్రకటించారు. అయితే, రెండోది ఎవరు కొంటారనేది తెలియదన్నారు. ఈ గోల్డ్‌కార్డు రెండు వారాల్లో అమ్ముడుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇబి-5 వీసా విధానాన్ని రద్దు చేసి రూ.43.5కోట్లు (50 లక్షల డాలర్లు) వెచ్చించేవారికి ఈ గోల్డ్‌కార్డు అందిస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని కొనుగోలు చేసిన వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని అందజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా సంపన్నులను ఆకర్షించేందుకే దీనిని ప్రవేశపెట్టామి, వారు అమెరికాకు వచ్చి భారీగా ఖర్చు పెడితే స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఈ కార్డుకు భారీగా గిరాకీ వచ్చిందని, ఒక్కరోజే 1000 కార్డులను విక్రయిం చినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీవల తెలిపారు. వీటి ద్వారా 5 బిలియన్ డాలర్లు సేకరించామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 3.7 కోట్ల మందికి ఈ కార్డు కొనే సామర్థ్యం ఉందన్నారు. ఇబి-5 ప్రోగ్రామ్ వల్ల జరుగుతున్న మోసాలు, ఇతర అక్రమాలను అరికట్టేందుకు వీటిని తీసుకొస్తున్నట్లు తెలిపారు. చట్టబద్ధ ఇన్వెస్టర్లకు పౌరసత్వం, శాశ్వత నివాసం కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ఇబి-5 వీసా విధానాన్ని 1990లో తీసుకొచ్చింది. వేలాదిమంది ఈ ఇన్వెస్టర్ వీసాలను పొందారు. అయితే, ఈ విధానంతో మోసాలు జరుగుతున్నాయని, కొందరు అక్రమంగా నిధులు పొందుతున్నారని ఇటీవల జరిపిన అధ్యయనంలో తేలింది. దీంతో 2022లో కొన్ని సవరణలు చేశారు. తాజా గా దీనిస్థానంలో గోల్డ్‌కార్డును ట్రంప్ ప్రకటించారు.

# లీకయిన యెమెన్ యుద్ధ ప్రణాళికలు

## సిగ్నల్ యాప్ వినియోగంపై పెంటగాన్ విచారణ



**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా బలగాలు ఇటీవల యెమెన్‌పై భీకర దాడులు చేయడానికి సంబంధించిన ప్రణాళికలు ముందుగానే ఓ పాత్రికేయుడికి లీక్ అయినట్లు బయటికొచ్చిన సంగతి తెలిసిందే. సమాచారం లీక్ విషయంలో యుఎస్ రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తాజాగా ప్రణాళికలపై చర్చించేందుకు వినియోగించిన సిగ్నల్ యాప్‌పై విచారణ జరుపుతున్నట్లు పెంటగాన్ పేర్కొంది. పెంటగాన్ క్రియాశీల ఇన్‌స్పెక్టర్ జనరల్ స్టెవెన్ స్టెబిన్స్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. హెగ్సెత్ చాట్ కోసం వినియోగించిన సిగ్నల్ యాప్ రహస్య సమాచారం భద్రత, రక్షణ శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో, లేదో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక అధికార సంభాషణల కోసం ఇలాంటి కమర్షియల్ యాప్‌ల వినియోగం శ్రేయస్కరమేనా అనేది తమ విచారణ లక్ష్యమని వెల్లడించారు.

యెమెన్‌లోని హూతీ రెబల్స్‌కు బలమైన సంకేతాలు పంపాలని అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించిన తర్వాత దాడులకు ప్రణాళిక సిద్ధమైంది. ఈ క్రమంలో వీటిని పర్యవేక్షించేందుకు జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ 'సిగ్నల్‌యాప్'లో రక్షణ మంత్రి పీట్ హెగ్సే, ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో సహా 19 మందికి యాడ్ చేశారు. ఈ క్రమంలో పొరబాటున అట్లాంటిక్ ఎడిటర్ జెఫ్రీ గోల్డ్‌బెర్గ్ కూడా యాడ్ అయిన వారిలో ఉన్నారు. ఈ గ్రూప్‌లో మెసేజ్‌లు వారం తర్వాత ఆటోమేటిక్‌గా అదృశ్యమై పోయేటట్లు సెట్టింగ్స్‌ను మార్చారు.

ఇటీవల ఈ గ్రూప్ చాటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్లను ఆ పత్రిక బహిర్గతం చేసింది. వీటిల్లో యెమెన్‌పై దాడులకు సంబంధించిన ప్లాన్లు చాలా స్పష్టంగా ఉన్నాయి. యుద్ధ విమానాలు బయల్దేరిన దగ్గర నుంచి అవి దాడులు చేసేవరకు అప్‌డేట్లు పోస్టు అయ్యాయి. హెగ్సెత్ గ్రూప్ చాట్‌లో టార్గెట్స్, అమెరికా ఆయుధాల మోహరింపు, దాడులు చేసే దిశ వంటి అంశాలపై చర్చించారు. ఆవిధంగానే దాడులు సైతం జరిగాయి. అయితే, వాన్స్‌గా గుర్తించిన వ్యక్తి ఈ దాడులను వ్యతిరేకించినట్లు వెల్లడైంది.

5 - 4pg6exHMNWJQE.qxd:5 - 4pg6exHMNWJQE.qxd 01/01/01 9:35 AM Page 1





## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీరాజ్‌కు చంద్రబాబు అభినందన

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీ రాజ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఆమెను స్వయంగా సత్కరించి, భవిష్యత్తులో రాష్ట్రానికి మంచి గుర్తింపును తీసుకుని రావాలని ఆమెను ప్రోత్సహించారు. ప్రభుత్వం తరపున ఆమెకు అన్ని విధాలుగా సహకరిస్తామని వాగ్దానం చేసారు. రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీ రాజ్ సీఎం చంద్రబాబును సచివాలయంలో కలిశారు. ఇటీవల తైవాన్‌లో జరిగిన అంతర్జాతీయ తైవాన్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రెండు గోల్డ్, ఒక సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్‌ను జెస్సీ రాజ్ సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో జెస్సీ రాజ్ సీఎంను కలవగా అభినందించారు.

## అనంతపురం కోర్టుకు బోరుగడ్డ అనిల్

### హాజరు పరిచిన పోలీసులు

### - పదో తేదీ వరకు రిమాండ్ విధింపు

**అనంతపురం, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త బ్యూరో)**

ఫేక్ ఫోన్ కాల్స్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపణపై అనంతపురం పోలీసులు వైసీపీ నాయకుడు బోరుగడ్డ అనిల్ ను శుక్రవారం అనంతపురం కోర్టుకు హాజరు పరిచారు. కోర్టు లో విచారణ ముగిసిన తర్వాత పదో తేదీ వరకు రిమాండ్ రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పడంతో బోరుగడ్డ అనిల్ ను రాజమండ్రి జైలుకు తరలించారు.. వివరాల్లోకెళ్తే...అధికారం ఉన్నప్పుడు ఇష్టమొచ్చినట్టుగా చెలరేగిపోయిన వైసీపీ నేత బోరుగడ్డ అనిల్ కు పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. ఓ కేసు విషయంలో ఇవాళ తెల్లవారుజామున 3గంటలకు రాజమండ్రి నుంచి అనంతపురం కోర్టుకు పోలీసులు తీసుకొచ్చి కోర్టు ఎదుట హాజరు పరచగా.. ఈ 10న మొబైల్ కోర్టుకు హాజరు కావాలని సూచించింది. అనంతపురం నగరంలోని రామచంద్రనగర్‌లో ఉన్న చర్చికి సంబంధించి హుండీ లెక్కింపు, ఇతర ఆస్తుల విషయంలో చర్చి సభ్యులు రెండు వర్గాలుగా విడిపోయారు. అదే సమయంలో బందోబస్తుకు వెళ్లిన అప్పటి త్రీటౌన్ సిఐ మురళీకృష్ణ ను తాను ఐఏఎస్ ఆఫీసర్ ని అంటూ బోరుగడ్డ అనిల్ ఫోన్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వ ఫైనాన్స్ అడ్వైజర్, ఐఏఎస్ రాజశేఖర్ పేర్లతో సీఐకి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఒక వర్గానికి సపోర్ట్ చేస్తూ బందోబస్తు చేయాలని బోరుగడ్డ అని సిఐను దూషిస్తూ బెదిరించాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో కోర్టుకు హాజరు కాకపోవడంతో.. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. దీంతో రాజమండ్రి నుంచి బోరుగడ్డను తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచగా.. ఈనెల 10వ తేదీన మొబైల్ కోర్టు హాజరు కావాలని ఆదేశించినట్టు బోరుగడ్డ అనిల్ కి సంబందించిన లాయర్ నారాయణరెడ్డి విలేకరులకు తెలిపారు.

## జగనన్న కాలనీలలో కోట్ల రూపాయలు అవినీతి - మంత్రి పార్థసారథి

**తోటపల్లిగూడూరు (నెల్లూరు), ఏప్రిల్ 4, ప్రభాతవార్త** గత వైసీపీ ప్రభుత్వం జగనన్న లేఅవుట్ పేరుతో పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మించింది, ఆ గృహాలలో కోట్ల రూపాయలలో అవినీతి జరిగిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారధి శుక్రవారం తోటపల్లిగూడూరు మండలంలో ఉన్న వరిగొండ గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఏ పథకం తీసుకున్న అవినీతి అక్రమాలతో నిండిపోయిందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఏర్పాటు చేసిన పక్కా గృహాలలో అంతులేని అవినీతికి పాల్పడి వందల కోట్లు సంపాదించుకున్నారని ఆ గ్రహం వ్యక్తం చేశారు. అయితే ఏ ప్రభుత్వం అయినా పేదలకు చెందాల్సిన సంక్షేమ పథకాలు కావచ్చు, పక్కా గృహాలు కావచ్చు, ఎందులోనైనా అవినీతికి పాల్పడితే అధికారులను గాని, రాజకీయ నాయకులను గాని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పేదలకు న్యాయం జరిగే వరకు కూటమి ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని ఆయన తెలిపారు. విలేకర్ల సమావేశంలో టిడ్కో ఇళ్లపై జగన్‌మోహన్‌రెడ్డి లోన్లు తెచ్చుకున్నాడని, అవి తిరిగి కట్టమని లబ్దిదారులను బ్యాంకర్స్ వేధిస్తున్నారని విలేకర్లు ప్రశించారు. అందుకు మంత్రి కొల్లు పార్థసారధి సమాధానం ఇస్తూ 2014-2019 మధ్యలో టీడీపీ ప్రభుత్వం ఆ టిడ్కో గృహాలను నిర్మించిందని, అప్పుడు ఒక్క ఇంటిపై కూబా బ్యాంకులో లోన్ లేదని, 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ ఇళ్లపై కూడా లబ్దిదారుల పేరుతో లోన్లు తెచ్చి వాటిని ఎక్కడ ఖర్చు పెట్టాడో ఎవరికి తెలియదని సమాధానం ఇచ్చారు.

# నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కందుకూరి పురస్కారాలు



### -రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతి సందర్భంగా 16వ తేదీన తెలుగు నాటక రంగ దినోత్సవం నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులకు కందుకూరి ప్రతిష్టాత్మక, విశిష్ట పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరి అవార్డుల అంశాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ నేపథ్యంలో సంబంధిత పురస్కారాలను కళాకారులకు అందించేలా పునరుద్ధరించామని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల పురస్కారం, జిల్లా స్థాయిలో కందుకూరి విశిష్ట పురస్కారాలు ప్రదానం చేయనున్నామన్నారు. ఈ నేపథ్యంలో కందుకూరి పురస్కారాలకు అర్హులైన రచయితలు, దర్శకులు, కళాకారులు, సాంకేతిక నిపుణులు ఏప్రిల్ 7వ తేదీ సోమవారం లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న వారు రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించ బోమన్నారు. దరఖాస్తులను విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలో ఎన్టీఆర్ పరిపాలన భవనం నాలుగో అంతస్థులో నేరుగా అందజేయవచ్చన్నారు. దరఖాస్తు ఫారమ్ లను నెట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చని వివరించారు. కందుకూరి పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో కళలు, నాటక రంగాలని పట్టించుకోలేదని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గుర్తుచేశారు. ఈ క్రమంలో కనుమరుగైన కళలను,చేయూతకు నోచుకోని కళాకారులకు అండగా నిలిచి నాటక రంగానికి పునరుజ్జీవం తెస్తామన్నారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఇప్పటికే ఉగాది పురస్కారాలను ప్రదానం చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గుర్తుచేశారు. ఆ వెంటనే కందుకూరి పురస్కారాలను ప్రదానం చేస్తున్నామని ప్రతి ఒక్క కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేగాక త్వరలోనే నందినాటకోత్సవాల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలను ఖరారుచేస్తూ ప్రకటన చేస్తామన్నారు. భూత, భవిష్యత్, వర్తమానాలకు వారధిగా నిలిచే ఏకైక కళారూపం నాటకమని, ఒకప్పుడు సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప సాధనమని అలాంటి కళలను ప్రదర్శించే ప్రతిభ గల కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రంగస్థలంపై హావభావాలతో, సంభాషణా చాతుర్యంతో, పాత్రోచితమైన వేషధారణతో, నవరసాలకు ప్రతినిధులై ప్రేక్షకుల మనోఫలకంపై చిత్రించేవే నాటకంలోని పాత్రలు అని తెలిపిన మంత్రి దుర్గేష్ ఇటీవల తాను ప్రదర్శించిన బాలచంద్రుడి ఏకపాత్రాభినయ పాత్రను గుర్తుచేసుకున్నారు.

# రాష్ట్రానికి రూ. 8.5 లక్షల కోట్లు పెట్టుబడులు మంత్రులు టిజి భరత్,కొండపల్లి శ్రీనివాస్



ఆర్థికాభివృద్ధి ప్రగతిశీల విధానాల కోసం కార్యాచరణ మార్గదర్శకాల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మన రాష్ట్రానికి రూ. 8.5 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి. భరత్, ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్ మెంట్, రిలేషన్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంలో రాష్ట్రంలో యువ, నూతన పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పాలసీని తీసుకువచ్చామన్నారు., రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి. ఆర్థికాభివృద్ధి ప్రగతిశీల విధానాల కోసం కార్యాచరణ మార్గదర్శకాల బ్రోచర్‌ను మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్ లు విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు మరియు వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖామాత్యులు టి.జి. భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం నుంచి పారిశ్రామిక వేత్తలు పారిపోయారన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తున్నామని, వారికి అవసరమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పాలసీ తీసుకువచ్చింది కాని గైడ్ లైన్స్ రూపొందించలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో బకాయి ఉన్న సబ్సిడీలను కూడా అతి త్వరలోనే విడుదల చేయనున్నామని మంత్రి హామి ఇచ్చారు. దేశంలోనే బెస్ట్ ఇన్సెంటివ్ లను అందించే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నూతన పారిశ్రామిక విధానం తీసుకురావడంతో పాటు గత ప్రభుత్వం విడుదల చేసిన పాలసీకి సైతం గైడ్ లైన్స్ రూపొందించడం జరిగిందని మంత్రి టి.జి. భరత్ తెలిపారు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో రెండు నెలల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తామని, అలాగే మరో రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 175 ఇండస్ట్రీయల్ పార్క్ ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. కనీసం మండలానికో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగ కల్పనలో భాగంగా ఇప్పటి నుంచే పారిశ్రామిక అనుకూల విధానాలు అవలంభిస్తున్నామన్నారు. దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా ఇండస్ట్రీయల్ పాలసీ రూపొందించి అమలు చేయనున్నామని తెలిపారు. ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా సీఎం ఆధ్వర్యంలో ముందుకు వెళుతున్నామని వివరించారు. పి3, పి4 విధానంలో ఇండస్ట్రీయల్ పార్క్ లను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. పారిశ్రామికంగా ప్రైవేటు పార్కులు ఏర్పాటు చేయాలన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కూడా ప్రభుత్వం అవసరమైన ప్రోత్సహకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి 12 నెలల వేతనాలు ఇవ్వాలి

### తాడేపల్లిలో డైరెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**విజయవాడ.ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న వంట మనుషులు, సర్వెంట్లు, కాపలాదారులు కూడా ప్రభుత్వం 12 నెలల వేతనం ఇవ్వాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం వేణు, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల ఔట్సోర్సింగ్ నాల్గవ తరగతి సిబ్బంది పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం తాడేపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసింది. సంక్షేమ వసతి గృహాల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు చిన్నం సుశీల (నాని), ప్రధాన కార్యదర్శి సిరిగం జ్ఞాన శేఖర్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు డైరెక్టర్ ని కలిసి సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పాణ్యం వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సంక్షేమ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం 12 నెలల వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం 10 నెలలకు మాత్రమే వేతనాలు చెల్లించడం బాధాకరమన్నారు. ఇతర సంక్షేమ శాఖలో అదే తరహా పనిచేస్తున్న వారందరికీ ఆయా శాఖలు 12 నెలలు వేతనాలు అందిస్తున్నప్పటికీ సాంఘిక సంక్షేమ శాఖ మాత్రం వారికి వేసవి సెలవుల్లో విధులు కేటాయించకుండా 50 రోజులు పాటు వీరిని తాత్కాలికంగా తొలగించడం జరుగుతుందన్నారు. 50 రోజులు పాటు వేతనం అందక సాంఘిక సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారి కుటుంబాలు పోషణ కష్టతరంగా మారిందని తెలిపారు. రోజువారీ ఖర్చులు, ఇంటి అద్దెలు, కరెంటు చార్జీలు, తదితర వాటికి తాత్కాలికంగా ఉపాధి కోల్పోయి జీతం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి కుటుంబాలను కాపాడుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. అన్ని సంక్షేమ శాఖలో వసతి గృహాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బందికి వేసవి సెలవుల్లో విధులు కేటాయిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖలో మాత్రం ఇందుకు భిన్నంగా రాష్ట్ర అధికారులు వ్యవహరిస్తున్నారని ఈ విషయంపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు ద్వారా త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతుంది.

## నేటి నుంచి సీమ మీదుగా మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 4,ప్రభాతవార్త** రాయలసీమ మీదుగా హుబ్లీ-బనారస్-హుబ్లీ, బెంగళూరు-గుల్బర్గా-బెంగళూరు మధ్య వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి బెనారస్ వెళ్లే నెంబర్ 07323ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 5,12,19, 26, మే 3,10వ తేదీల్లో ప్రతి శనివారం ఉదయం 9గంటలకు హుబ్లీ నుంచి సోమవారం మధ్యాహ్నం 1-15గంటలకు బెనారస్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెనారస్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07324ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 8,15,22,29, మే 6,13వ తేదీల్లో ప్రతి మంగళవారం ఉదయం 9గంటలకు బెనారస్ నుంచి బయలుదేరి గురువారం 10గంటలకు హుబ్లీ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో హావేరీ, రాణిబెన్నూరు, హరిహార్, దావణగేరి, చిక్ బజార్, కడూర్, అరసికెర, తుంకూరు.

## జగన్మాత దుర్గమ్మకు వేదోక్తంగా పుష్పార్చన

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 4, ప్రభాత'వార్త'** ఆదిపరాశక్తి, జగన్మాత దుర్గమ్మవారికి శుక్రవారం కాగడా మల్లెలు, జాజులు, మరువములతో ప్రత్యేక పుష్పార్చన నిర్వహించారు. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ దుర్గమ్మవారికి నిర్వహించే పుష్పార్చనకు సంబంధించిన పుష్పాలను నూతనంగా నిర్మించిన పూజామండపంకుమేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనోచ్చారణల నడుమ తీసుకొచ్చారు. అక్కడ దుర్గమ్మ వారు పుష్పార్చనలందుకుని భక్తులను అనుగ్రహించారు. దుర్గమ్మవారికి శుక్రవారం నాడు పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ గంగా భవానీ సమేత దుర్గమ్మవార్లను ప్రత్యేక పల్లకీలో వేంచేపు చేసి ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షణచేసి అనంతరం శ్రీ అమ్మవారికి దర్బార్ సేవ జరిపించి ప్రత్యేక పూజాదికాలు జరిపారు. శ్రీ అమ్మవారికి ఆలయ జమా ఖర్చుల వివరాలను ఆలయ పండితులు నివేదించారు. దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం సాయంత్రం కొండపల్లికి చెందిన ఆచార్యులు దాము చరిష్మాదేవి నేతృత్వంలో మూషికవాహన, అయిగిరి నందిని, ఆనందతాండవం, ముద్దుగారే యశోద, కొండలలో నెలకొన్న కీర్తనలకనుగుణంగా కూచిపూడి నృత్య ప్రదర్శనను శిష్యబృందం అభినయించి భక్తుల మన్ననలందుకున్నారు. ప్రదర్శన అనంతరం కళాకారులకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, మెమొంటోలను అందించారు. పూర్వపు కృష్ణాజిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం దంపతులు 2కిలోల 10 గ్రాముల బరువైన 5 వెండి గిన్నెలను శుక్రవారం ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## అమెరికా నాసా ఎన్‌ఎస్‌ఎస్‌స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టులో వరుసగా 13వ సారి వరల్డ్ ఛాంపియన్‌గా శ్రీచైతన్య

**హైదరాబాద్, ఏప్రిల్ 04, ప్రభాతవార్తః** అమెరికా నాసా, ఎన్ఎస్ఎస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025లో శ్రీచైతన్య స్కూల్ వరుసగా 13వ సారి విజయ దుందుభి మ్రోగించింది. ప్రపంచవ్యాప్తంగా 25 దేశాలు పాల్గొన్న ఈ పోటీలో ఇండియాకు మొత్తం 60 అవార్డులు రాగా అందులో 50 .. అంటే 30 అవార్డులు ఒక్క శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం ద్వారా ఇండియాను ప్రపంచ నం.1 గా నిలబెట్టారు. శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమ మాట్లాడుతూ వరుసగా మూడవసారి కూడా శ్రీచైతన్య స్కూలు క్యాష్ అవార్డులను గెలుచుకోవటం గర్వకారణమన్నారు. ఇంతవరకు ప్రపంచంలో ఏ విద్యాసంస్థ ఇటువంటి ఘనత సాధించలేదని ఆమె అన్నారు. సీమ మాట్లాడుతూ మొత్తంగా శ్రీచైతన్య స్కూలు, ఈ కాంటెస్టులో ప్రపంచస్థాయిలో ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజులతో సహా 30 అవార్డులను గెలుచుకుందని తెలిపారు. ఇండియా గెలుచుకున్న 60 అవార్డులలో సగానికి సగం 30 అవార్డులను శ్రీచైతన్య విద్యార్థులే కైవసం చేసుకున్నారని తెలిపారు. తమ స్కూలు నుండి 30 అవార్డ్ విన్నింగ్ ప్రాజెక్టులలో 369 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

సాధించిన మొత్తం అవార్డుల సంఖ్యలో కానీ, క్యాష్ అవార్డుల సంఖ్యలో కానీ, ప్రపంచంలో మరే ఇతర విద్యాసంస్థ కూడా శ్రీచైతన్య స్కూల్ దరిదాపుల్లో కూడా లేదని తెలిపారు. వరుసగా 13వ సంవత్సరం శ్రీచైతన్య స్కూల్ వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిందన్నారు. శ్రీచైతన్య విద్యా సంస్థలను ఇంతటి ఘన విజయంతో ప్రపంచ నం.1 గా నిలపటంలో భాగస్వాములైన విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బందిని సీమ అభినందించారు.

# తిరుమల సమాచారం

## చదువుతో బాటు ఉన్నత విలువలు బోధించాలి

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో స్వామివారిపేరున పాఠశాల నిర్వహించడం, ఇందులో చదువుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులు ఎంతో అదృష్టవంతులని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడం తల్లిదండ్రులతోబాటు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందన్నారు. దేశానికి మంచి పౌరులను అందించడానికి చదువుతోబాటు ఉన్నత విలువలను బోధించాలని అధ్యాపకులకు సూచించారు. తిరుమలలోని ఎస్వీ ఉన్నతపాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ పాఠశాలలో అంతర్జాతీయ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉండటం, అత్యుత్తమ విద్యాబోధన జరుగుతుండటం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి తన చిన్ననాటి జ్ఞాపకాలనుపంచుకున్నారు. చాలాకాలం తరువాత ఇలాంటి కార్యక్రమానికి హాజరవ్వడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాల ప్రాంగణంలోని ఖాళీస్థలాన్ని విద్యార్థులు నైపుణ్యం వెలికితీసే వివిధ కళలు, క్రీడల కోసం వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలను చౌదరి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, అకడమిక్ ఇన్‌ఛార్జి రంగలక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నేడు తిరుమలకు సిజెఐ జస్టిస్ సంజీవ్‌ఖన్నా

### -రేపు వేకువజామున శ్రీవారి దర్శనం



**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం శనివారం రాత్రికి తిరుమలకు వస్తున్నారు. ఆయనతో బాటు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్‌ఠాకూర్ కూడా తిరుమలకు చేరుకోనున్నారు. నేటి మధ్యాహ్నం 2గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకోనున్న జస్టిస్ ఖన్నా తిరుపతిలో కొద్దిసమయం విశ్రాంతి తీసుకుంటారు. రాత్రి 8గంటలకు తిరుమల పద్మావతి అతిథిగృహం చేరుకుంటారు. ఆదివారం వేకువజామున సుప్రభాతసేవలో శ్రీవారిని దర్శించుకోనున్నారు. దర్శనానంతరం ఆయన తిరుగుప్రయాణం కానున్నారు. ఇద్దరు ప్రధాన న్యాయమూర్తులు తిరుమల,తిరుపతి పర్యటనతో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ,ప్రోటోకాల్, భద్రత, ఇతర సౌకర్యాలు,ఏర్పాట్లపై స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## రద్దీ సమయంలో భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ సులభతరం

### - రెండు మొబైల్ ఫాస్ట్‌ఫుడ్ వాహనాలు విరాళం

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి పలురకాలుగా తమ స్థాయిలో విరాళాలిస్తున్న దాతలు రోజురోజుకూ ముందుకు వస్తున్నారు. తాజాగా తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వెలుపల క్యూలైన్లలో వేచివుండే వారికి అన్నప్రసాదాలు సులభతంగా వితరణ చేయడానికి టిటిడికి దాతలు సహకరించారు. 45లక్షలు రూపాయలు విలువైన రెండు మొబైల్ పాస్టుఫుడ్ వ్యాన్లను విరాళంగా అందించారు. బెంగుళూరు దాత ఎంఎస్ రామయ్య విద్యాసంస్థలకు చెందిన ఎంఎస్ సుందర్‌రామ్ రెండు మొబైల్ వ్యాన్ వాహనాలను విరాళమిచ్చాడు. ఈ అత్యాధునిక వాహనాలు భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఉపయోగపడతాయని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో క్యూలైన్ల వెంబడి ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేసేందుకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఈ వాహనాలతో ఒకేసారి 3వేలమందికి అన్నప్రసాదాలు పంపిణీ చేయవచ్చు. ఉదయం ఆలయం ముందు ఉంచి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శుక్రవారం నుండి ఈ వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చారు. దాత రెండు వాహనాలను అందించారని, మరో వాహనం త్వరలో అందివ్వనున్నట్లు అదనపు ఇఒ తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఇఒ వెంకయ్యచౌదరి అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల రవాణాశాఖ డిపో మేనేజర్ లక్ష్మీప్రసన్న, ఇన్‌ఛార్జి డిఐ హరిబాబు పాల్గొన్నారు.



## శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలరవి, శ్రీసిటీ ఎండి డాక్టర్ రవిసన్నారెడ్డి వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## అమెరికా ఎన్‌ఎస్‌ఎస్ కాంపిటేషన్‌లో 99 ప్రాజెక్టుల్లో అవార్డులు గెలిచిన నారాయణ

### వరల్డ్ గ్రాండ్ ప్రైజ్, వరల్డ్ నెం.1 స్థానంలో 12, వరల్డ్ నెం.2 స్థానంలో 17 సెలక్షన్స్, హానరబుల్ మెన్షన్స్‌లో 55 నారాయణ విద్యార్థులవే

**హైదరాబాద్, ఏప్రిల్ 04, ప్రభాతవార్తః** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన, నాసా ప్రోత్సహించిన నేషనల్ స్పేస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ కాంపిటేషన్ 2024-25 విద్యా సంవత్సరంలో నారాయణ విద్యార్థులు సత్తా చాటారు. వరల్డ్ గ్రాండ్ ప్రైజ్‌తోపాటు వరల్డ్ నెం.1 స్థానంలో 12 సెలక్షన్స్ నారాయణ విద్యార్థులు దక్కించుకున్నారు. ఇండియాలో మరి ఏ ఇతర విద్యాసంస్థ ఇలాంటి అరుదైన రికార్డ్ సాధించలేదు, వరల్డ్ నెం. 2 స్థానంలో 17, వరల్డ్ నెం.3 స్థానంలో 14 సెలక్షన్స్‌తోపాటు 55 హానరబుల్ ప్రైజ్‌లను నారాయణ విద్యార్థులు కైవశం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ సింధూర నారాయణ, శరణి నారాయణ పేర్కొన్నారు. మొత్తం 99 ప్రాజెక్టుల్లో విజయకేతనం ఎగురవేసినట్లు తెలిపారు. విజేతల్లో నారాయణ విద్యార్థుల సక్సెస్ శాతం అంతర్జాతీయ స్థాయిలో 34.1 శాతం ఉండగా, జాతీయస్థాయిలో 58.5 శాతంగా ఉందన్నారు. ఈ ఘనవిజయంతో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలోనూ, అంతర్జాతీయ స్థాయిలోనూ నారాయణ విద్యార్థుల విజయప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోందన్నారు. నేషనల్ స్పేస్ సొసైటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కాంటెస్టులో ప్రపంచవ్యాప్తంగా వందలాది విద్యాసంస్థల నుండి వేలాది ప్రాజెక్టులతో ఈ కాంపిటీషన్‌లో పాల్గొంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోటీ పరీక్షల కోసం ప్రత్యేకంగా ప్రోగ్రామ్స్‌ను అమలుపరుస్తున్న ఏకైక స్కూల్ నారాయణ మాత్రమే అన్నారు. అందుకోసం సిఓ స్పార్క్, ఒలింపియాడ్, ఈటెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్‌లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రోగ్రామ్స్ కోసం ప్రత్యేకంగా అత్యున్నత స్థాయి మెటీరియల్స్‌ను రూపొందించామన్నారు. వాటి ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో సింహభాగం నారాయణ విద్యార్థులు విజయం సాధించటం అనవాయితీగా కొనసాగుతోందన్నారు.

5-4P□g7exHMNWJQE.qxd:5-4P□g7exHMNWJQE.qxd 01/01/01 9:53 AM Page 1



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోలు, వీడియోల మార్ఫింగ్

### టీజీసీఎస్‌బీలో కేసు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోలుతోపాటు వీడియోలను కొందరు మార్ఫింగ్ చేసి ఫేస్‌బుక్‌లో పోస్టు చేసిన ఉదంతంపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) చర్యలకు ఉపక్రమించింది. దీనిపై తెలంగాణ మత్స్య సహకార సమాఖ్య ఛైర్మన్ మెట్టు సాయికుమార్ చేసిన ఫిర్యాదు మేరకు టీజీసీఎస్‌బీ కేసు నమోదు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి పోస్టు చేసిన సామాజిక మాధ్యమ ఖాతాను పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ ఖాతాకు సంబంధించిన సోషల్ మీడియా ప్రతినిధుల వివరాలను పోలీసులు తెలుసుకుని వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

## నెలాఖరులో ఎస్ఎస్‌సి ఫలితాలు!

### కొనసాగుతున్న మూల్యాంకనం

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చి 21 నుంచి ప్రారంభమైన ఎస్ఎస్‌సి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎస్ఎస్‌సి పరీక్షల ఫలితాలను నెలాఖరులో విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే జవాబు పత్రాల మూల్యాంకనం కొనసాగుతున్న నేపథ్యంలో.. ఈ నెల 13తో ముగించాలని అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. మార్చి 21 నుంచి జరుగుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం(ఏప్రిల్4)తో ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 2తో ప్రధాన పరీక్షలు ముగియగా.. ఒకేషనల్, ఓఎస్ఎస్‌సి పరీక్షలతో కలిపి శుక్రవారంతో మొత్తం పరీక్షలు పూర్తయ్యాయి. ఎస్ఎస్‌సి పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2650 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించారు. మార్చి 21 నుంచి ప్రారంభమైన 10వ తరగతి వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం మార్చి 26 నుంచే ప్రారంభమైంది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా.. లాంగ్వేజెస్ పరీక్షలు ముగియగానే జవాబుపత్రాల మూల్యాంకనాన్ని మార్చి 26నే ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 సెంటర్లలో స్పాట్ వాల్యుయేషన్ కొనసాగుతోంది. 10వ తరగతి పరీక్షలకు 5.05 లక్షల మంది విద్యార్థులు ఫీజు చెల్లించగా.. వారిలో 99 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎస్ఎస్‌సి మూల్యాంకనాన్ని ఏప్రిల్ 13 వరకు ముగించాలని అధికారులు భావిస్తున్నారు. మూల్యాంకనం పూర్తయిన తరువాత.. ఏప్రిల్ నెలాఖరులో ఎస్ఎస్‌సి ఫలితాలను విడుదల చేయడానికి పాఠశాల విద్య శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ఉద్యోగుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి

### డిప్యూటీ సిఎం భట్టిని కలిసిన రెవెన్యూ ఉద్యోగులు జెఏసి నాయకులు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్‌లో జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందించారు. ఈ అనంతరం ఆయన



మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఉద్యోగులు సమస్యలను పరిష్కరిస్తామని, త్వరలో పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు పెండింగ్ బిల్లులకు త్వరలో మోక్షం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటీ సిఎంను కలిసిన వారిలో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ కార్యదర్శి కె. రామకృష్ణ, టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఒల సేవలను పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయం

### టివిఆర్‌ఒ జెఏసి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రద్దయిన వీఆర్వోలు మరియు వీఆర్ఏలను గ్రామస్థాయి ఉద్యోగులుగా జిపిఓలుగా నియమించేందుకు ప్రభుత్వం ప్రక్రియను ప్రారంభించినా, ఈ నియామక ప్రక్రియలో విఆర్వో, విఆర్ఏల గత సేవలను పరిగణించకపోవడం, పరీక్ష నిర్వహణ విధానాన్ని ప్రవేశపెట్టడం అన్యాయమని టివిఆర్వో జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నాపంల్లిలోని టిఎన్జీవో భవన్‌లో టివిఆర్వో జేఏసీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వారు జీవో నెం 129పై పూర్తి స్థాయిలో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 129ను సవరించి, ఎలాంటి పరీక్షలు లేకుండా, గత సర్వీసును పూర్తిగా గుర్తించి, రెవెన్యూ శాఖలో నియామక ప్రక్రియను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జేఏసీ ఛైర్మన్ సతీష్, హరాలే సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు అందజేస్తున్న దరఖాస్తుదారులు

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 244

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 244 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 53 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 30 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 47 దరఖాస్తులు, హోంశాఖ సమస్యలకు సంబంధించి 21 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణి 1 దరఖాస్తు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం 199 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 47 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

### దేశంలోనే మొదటి రాష్ట్రం తెలంగాణ

### కాటారంలో సన్నబియ్యం పంపిణీలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌రాబు



సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు

**కాటారం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాలకు చెందిన రేషన్ బియ్యం లబ్ధిదారులకు జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కొండపర్తి పద్మకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలో మొదటి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పోరేషన్ ఛైర్మన్‌లు, జిల్లా కలెక్టర్‌లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1నుండి పిడిఎస్‌లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయిందని తెలిపారు. 3.10కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045మంది కార్డుదారులున్నారని, ఈపథకం అమలుతో 1,17,069మంది లబ్ధిదారులకు ప్రయోజనం చూకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లులేని నిరుపేదలకు 3,500ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాబితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధిని కల్పించనున్నట్లు తెలిపారు. ఈపథకానికి దరఖాస్తు చేయడానికి ఈనెల 14చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ రైతుల భూముల జోలికి వెళ్లొద్దు

### రైతు పోరాటాలకు సంపూర్ణ మద్దతు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ఫార్మాసిటీ రైతుల భూముల జోళికి వెళ్ళొద్దని.. రైతు పోరాటాలకు తమ పార్టీ సంపూర్ణ మద్ధతు ఉంటుందని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మేడిపల్లి తదితర గ్రామాల్లోని దాదాపు 800 మంది రైతులు 2000 ఎకరాల భూములను ఫార్మాసిటీకి ఇవ్వబోమని సుప్రీంకోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. కోర్టు కూడా రైతులకు అనుకూలంగానే తీర్పునిచ్చిందని.. అయినప్పటికీ గురువారం వందలాది మంది పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆ భూముల్లోకి ప్రవేశించి బలవంతంగా కంచె వేసి, అడ్డుకున్న రైతులను అరెస్టు చేస్తున్నారని జాన్‌వెస్లీ మండిపడ్డారు. పోలీసుల చర్యను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రైతులు చేస్తున్న పోరాటాలకు సంపూర్ణ మద్దతునిస్తుందని స్పష్టం చేశారు. ఫార్మాసిటీ కోసం భూమి కోల్పోయిన రైతులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని.. రైతుల సమస్యలు పరిష్కరించకుండా, రైతులతో చర్చించలేదన్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే ఈ భూములకు ఎకరాకు కేవలం రు. 8లక్షల నుండి రూ. 16 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. భూములను రైతుల నుంచి లాక్కుని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే పనికి పూనుకున్నదని.. ఎకరాకు 120 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని నమ్మించి కేవలం పట్టాలిచ్చారు తప్ప.. నేటికీ స్థలాలు చూపించలేదని జాన్‌వెస్లీ మండిపడ్డారు. రైతులకు పరిహారం పెంచాలని, ఇంటి స్థలాలు వెంటనే చూపాలని బాధితులు ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ఫార్మాసిటీని రద్దుచేసి, సేకరించిన భూములను కూడా తిరిగి రైతులకే ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీనిచ్చారని.. కానీ ఇప్పుడు ఆ భూములను మళ్ళీ లాక్కునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ భూములను గుంజుకోవడానికి రికార్డుల్లో రైతుల పేర్లు లేకుండా చేసి, వారికి ఎలాంటి రాయితీలు రాకుండా, వారి భూములను అమ్ముకోకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం ఇదే పద్ధతిలో నియంతృత్వ ధోరణికి పూనుకుంటే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని జాన్‌వెస్లీ హెచ్చరించారు.

# తూప్రాన్‌లో ట్రామా కేంద్రం ఏర్పాటు

### ప్రైవేటు దవాఖానకు దీటుగా ప్రభుత్వాస్పత్రులు ఉండాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



తూప్రాన్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** ప్రభుత్వ దవాఖానలు ప్రైవేటు దవాఖానకు ధీటుగా ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వైద్యం జరగాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం తూప్రాన్‌లోని ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం జిల్లా వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తూప్రాన్‌లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల రోగులకు మంచి జరుగుతుందన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైందన్నారు. ప్రభుత్వ ధవాఖనలు ప్రైవేటు ఆసుపత్రుల కంటే ధీటుగా ఉండాలన్నారు. ఆసుపత్రి వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వైద్యం జరగాలన్నారు. సీ సెక్షన్ ఆపరేషన్లు తగ్గించారని, ఇంకా కూడా తగ్గాలని వైద్యులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రీజినల్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని దృష్టి సారించమన్నారు. రోగులను డాక్టర్లు కష్టమర్లుగా ట్రీట్ చేయాలన్నారు. రోగులను ఏ సందర్భంలోనైనా ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించొద్దని అధికారులకు సూచించారు. ఇంకేదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. తూప్రాన్ ఆసుపత్రిలో 05 డయాలసిస్ యూనిట్స్ 80 లక్షల రూపాయల వ్యయంతో నెలకొల్పడం జరిగిందని, సిబ్బంది నియామక విషయంలో ముగ్గురు టెక్నీషియన్స్, స్టాఫ్ నర్స్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో ప్రతిరోజు 20 మందికి డయాలసిస్ సేవలు అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, వైద్య విధాన పరిషత్ కమాషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్‌ఓ శివ దయాల్, మెడికల్ సూపరింటిండెంట్ అమర్ సింగ్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట ఆసుపత్రుల సూపరింటిండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను కలిసిన ఎంపి ఈటల

### మల్కాజిగిరి సమస్యలను పరిష్కరించాలంటూ వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సుచిత్ర ఎంఎంటిఎస్ రైల్వే స్టేషన్‌కి మిలిటరీ ల్యాండ్ ఆనుకొని ఉన్నదని, అక్కడి ప్రజలకు రహదారి లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిఫెన్స్ స్థలానికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఎంపి ఈటల రాజేందర్ కోరారు. శుక్రవారం ఢిల్లీలో ఉన్న ఎంపి ఈటల రాజేందర్ నియోజకవర్గ సమస్యలపై పలువురు కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు అందించారు. రైల్వే మంత్రిని అశ్వినీవైష్ణవ్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఆర్‌యుబి, ఆర్‌ఒబిలు నిర్మాణాలు పూర్తికాకపోవడంతో గంటల తరపడి లక్షల మంది ఇబ్బందిపడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఒక్క చోట వందేభారత్ ట్రైన్ ఆగడం లేదని వివరించారు. దీంతో పాటు చర్లపల్లి రైల్వే టర్మినల్ పలు రైళ్లు ఆగడం లేదని,అన్ని రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మల్కాజగిరి పార్లమెంట్ పరిధిలో చెరువులన్నీ మంచి నీటితో ఉండేది, ఇప్పుడు దుర్గాంధపూరితంగా మారిపోయియని, రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని, జలశక్తి మిషన్ ద్వారా డ్రైనేజి, డ్రింకింగ్ వ్యవస్థ కోసం, చెరువులోకి వచ్చే డ్రైనేజి డైవర్ట్ చేసే దాని కోసం 133 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. దానిని సంపూర్ణంగ వినియోగించాలని జల శక్తి మంత్రిని కోరారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంబంధినటువంటి భూముల విషయంలో అప్పనంగా, అడ్డగోలుగా రియల్ ఎస్టేట్ బ్రోకర్ లాగా అమ్ముకునే ప్రయత్నం చేస్తే ఊరుకోమన్నారు.

# హెచ్‌సియు భూములపై ప్రభుత్వం పునరాలోచించాలి

### వక్ఫ్ బిల్లు ఆమోదంతో లౌకిక వ్యవస్థకు చీకటి రోజులు

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సియూ భూముల అంశంపై పునరాలోచన చేయాలన్నారు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ. పార్లమెంటులో వక్ఫ్ బిల్లు ఆమోదం పొందడంతో లౌకిక వ్యవస్థకు చీకటి రోజులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నారాయణ ఢిల్లీలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో పలు అంశాలను ప్రస్తావించారు.

సుప్రీంకోర్టు దాకా హెచ్‌సియూ భూముల అంశం వచ్చిందని.. కోర్ట్ దీనిపై ఎటువంటి తీర్పు ఇస్తుందో చూడాలన్నారు. మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ హయాంలో హెచ్‌సియూకి భూములు కేటాయించారని గుర్తు చేశారు. ప్రస్తుతం భూముల ధరలు పెరగడంతో అందరి కన్ను సెంట్రల్ యూనివర్సిటీ భూములపై పడిందన్నారు. దివంగత నేత వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేర్ ఆస్పత్రి యాజమాన్యం అక్కడ ఆసుపత్రి కోసం సహకరించాలని కోరిందని.. అయితే విద్య వ్యవస్థకే ఆ భూములని కొనసాగించాలని తాము అప్పట్లోనే స్పష్టం చేశామని నారాయణ గుర్తు చేశారు. ఎడ్యుకేషన్ కోసం కేటాయించిన భూములను అందుకోసమే ఉపయోగించాలన్నారు. విద్య వ్యవస్థ విస్తృతానికి ఈ భూములను ఉపయోగించాలన్నారు. జనం పెరుగుతారు కానీ.. భూమి పెరగదు కదా.. ప్రభుత్వ భూములు అమ్మకూడదని నారాయణ అన్నారు.

గత ప్రభుత్వాలు అమ్మారు అనినప్రస్తుత పాలకులు అంటున్నారని... వాళ్ళు ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నారని నారాయణ గుర్తు చేశారు. చట్ట ప్రకారం ప్రభుత్వానికి ఈ భూములు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి భూములు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం హెచ్‌సియూ భూముల విషయంలో పునరా లోచించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ భూముల జోలికి పోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూములను వ్యాపార వస్తువుగా చూడొద్దన్నారు. విద్యార్థులను కొడుతుంటే.. భూముల అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకుంటామా అని నారాయణ ప్రశ్నించారు. రాజకీయ మిత్ర బంధాలు వేరు.. ప్రస్తుత సమస్య వేరని స్పష్టం చేశారు. ఎవరికీ ఎవరు శాశ్వత మిత్రులు కాదని.. శాశ్వత శత్రువులు కాదని అన్నారు.

పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు ఆమోదం రావడంతో లౌకిక వ్యవస్థకు చీకటి రోజులు వచ్చాయని నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి రెండు సభలను బుల్డోజు చేశారని..రాజ్యాంగానికి ఏం విలువ ఉందని ప్రశ్నించారు. మతపర ఘర్షణలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ ఏనాడు స్వాతంత్రం కోసం కొట్లాడలేదని నారాయణ అన్నారు.



## ఎంఐఎంకు భయపడి పోటీ చేయని కాంగ్రెస్

### మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీకి భయపడి కాంగ్రెస్ పోటీ చేయడం లేదని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ఓట్ల సంతుష్టీకరణ రాజకీయాల నేపథ్యంలో మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేయడం లేదన్న భావన స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా డా.ఎన్.గౌతంరావును ప్రకటించిన నేపథ్యంలో పార్టీ నేతలతో సంప్రదింపులు జరిపారు. హైదరాబాద్ కలెక్టరేట్ పరిధిలోని 84 కార్పొరేటర్ అభ్యర్థులు, 15 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, నలుగురు పార్లమెంటు సభ్యులు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఇద్దరు ఎమ్మెల్సీలు కలుపుకొని సుమారు 117 మంది ఓటర్లు ఈ ఎన్నికలో పాల్గొంటారన్నారు. పార్టీ పేరులోనే మతాన్ని ఉంచుకున్న ఎంఐఎం పార్టీ ప్రజావ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా బిజెపి మొదటి నుంచి నిరంతర పోరాటం చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో వత్తాసు పలికి అంటకాగడం ఎంఐఎంకు పరిపాటే అన్నారు. సంతుష్టీకరణ రాజకీయాలకు తలవంచేలా కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు మద్దతు ఇస్తోందన్నారు. నిజాం పాలనలో ఫైర్ సర్వీస్ స్టేషన్‌గా ఉన్న భవనం, కాంగ్రెస్ హయాంలో ఎంఐఎంకు మద్దతు తెలిపే చర్యల కారణంగా, దారుస్సలాం కేంద్రంగా మారిందన్నారు. మతోన్మాద మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రజలందరూ ఒక్కటవ్వాలి. మతాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల కోసం రాజకీయాలు చేసే పార్టీలకు వ్యతిరేకంగా బిజెపి పోరాటం కొనసాగుతుంది. ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాలని కోరుతున్నామని, ఏప్రిల్ 23న జరగనున్న హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డా. ఎన్.గౌతమ్‌రావును గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## కృష్ణా వివాదాల పరిష్కారానికి కేంద్రం చొరవ తీసుకోవాలి

### కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** కృష్ణానది వివాదాలు పరిష్కారం కోసం కృష్ణాపరివాహక రాష్ట్రాలతో కేంద్రం వెంటనే ఒక సమావేశం నిర్వహించాలని కర్నాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికెశివకుమార్ డిమాండ్ చేశారు. కృష్ణానదిపై న్యాయబద్ధంగా నిర్మించే ప్రాజక్టులకు మాత్రమే ఫండ్స్ ఇవ్వాలని అదే విధంగా అన్ని క్లియరెన్సులు ఇవ్వాలని ఆయన కోరారు.

## మూల్యాంకనంలో ఇంటర్‌బోర్డు ముందస్తు రీవెరిఫికేషన్

### 4 శ్లాబుల్లో నిర్వహిస్తున్న బోర్డు

### సున్నా మార్కులతోపాటు 90కిపైగా మార్కుల పేపర్ల రీవెరిఫికేషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** సంస్కరణల పరంపరను కొనసాగిస్తున్న ఇంటర్ బోర్డు.. మూల్యాంకనంలోనూ అదే విధానాన్ని కొనసాగిస్తోంది. ఇంటర్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండాలని భావించిన ఇంటర్ బోర్డు.. ముందుగానే మూల్యాంకనంలో రీవెరిఫికేషన్‌ను ప్రారంభించింది. మొదటిసారిగా ఇంటర్ బోర్డు ఈ విధానాన్ని కొనసాగిస్తోంది. విద్యార్థులకు వచ్చిన మార్కులను నాలుగు స్లాబుల్లో పునః పరిశీలన చేస్తోంది. ఫలితాలు వెలువడిన తరువాత మార్కులు రాలేదని, అధ్యాపకులు చేసిన తప్పిదం వల్లే తాము ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ఆందోళన చెందకుండా.. ఇతర ప్రయత్నాలు చేసుకోకుండా ఉండాలనే ఉద్దేశంతో.. ముందుగానే రీవెరిఫికేషన్ చేస్తే విద్యార్థులు నష్టపోకుండా ఉండాలని ఈ విధానాన్ని ప్రారంభించినట్టు ఇంటర్ బోర్డు వర్గాలు తెలిపాయి. రీవెరిఫికేషన్‌లో సున్నా మార్కులు వచ్చిన వారివి.. 25 నుంచి 35 మార్కులు వచ్చిన వారివి.. అలాగే 50 నుంచి 60 మార్కులు వచ్చినవి దాంతోపాటు 90 నుంచి 99 మార్కులు వచ్చిన వారివి రాన్‌డమ్‌గా రీవెరిఫికేషన్ చేస్తున్నట్టు తెలిసింది. సున్నా మార్కులు వచ్చిన వారివి.. అలాగే 35 కంటే తక్కువ మార్కులు వచ్చిన వారి జవాబుపత్రాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి తుది మార్కులను ఇచ్చేలా చూస్తున్నారు. వారితోపాటు 90 నుంచి 99 మార్కులు వచ్చిన వారి జవాబు పత్రాలను కూడా రీవెరిఫికేషన్ చేస్తున్నారు. వారికి నిజంగానే అన్ని మార్కులు వచ్చాయా? లేదా? అనేది రీవెరిఫికేషన్‌ను చెక్ చేయనున్నారు. ఇలా నాలుగు స్లాబుల మార్కులను రీవెరిఫికేషన్‌ను చేస్తే.. తప్పులు ఏమైనా దొర్లితే ఫలితాల ప్రకటన కంటే ముందుగానే సరిచేసుకోవడానికి వీలుంటుందని ఇంటర్ బోర్డు భావిస్తోంది. అందుకే మొదటిసారిగా మూల్యాంకనంలో రీవెరిఫికేషన్‌ను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో మార్చి 5 నుంచి ప్రారంభమైన ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 25తో ముగిసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మార్చి 21 నుంచి ప్రారంభమైన మూల్యాంకనం ఈ నెల 10తో ముగియనుండటంతో ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాలను ఈ నెల 24లోపు విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని కొనసాగిస్తున్నారు. మూల్యాంక కేంద్రాల్లో సిబ్బందికి మొదటిసారి ఈ ఏడాది నుంచి ఆధార్ బయోమెట్రిక్‌ను అటెండెన్స్‌ను అమలు చేస్తున్నారు.

## భళా.. ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

### సమయస్ఫూర్తితో ఒకరి ప్రాణాలను కాపాడిన వైనం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సమయస్ఫూర్తితో పలువురు రాజకీయ నాయకులు, ప్రజలచే భళా అనిపించుకున్నారు. వివరాలలోకి వెళితే.. భద్రాచలం శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన సందర్భంగా అనేకమంది పార్టీ కార్యకర్తలు, ప్రజలు భద్రాద్రికి చేరుకుని పర్యటనలో పాల్గొన్నారు. ఈ తరుణంలో ఒక కార్యకర్త అసౌకర్యానికి గురై



ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలగా గమనించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వెంటనే స్పందించి సిపిఆర్ చేసి వ్యక్తి ప్రాణాలను కాపాడారు. అనంతరం సదరువ్యక్తికి పలు ఆరోగ్యసూచనలు చేశారు. ఈ ఘటన చిత్రీకరించి ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఈ సమాచారం వైరల్ కావడంతో నెటిజెన్లు భళా వెంకట్రావు అంటూ కొనియాడుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును అభినందించారు.

# సన్ రైజర్స్ 300 దమ్ము ఏమైంది?



## ఐపిఎల్‌లో ఆదుకోని విధ్వంసకర బ్యాటింగ్ లైనప్

### మూడు సార్లు మట్టికరిచిన టీమ్

**ఢిల్లీ:** ఐపిఎల్-2025 ఆరంభంలో మూడొందలు కొట్టే దమ్మున్న జట్టుగా గుర్తింపు పొందిన సన్ రైజర్స్ హైదరాబాద్ వరుసగా మూడు ఓటములను చవిచూసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో విధ్వంసకర బ్యాటింగ్ లైనప్ ఉన్న జట్లలో సన్ రైజర్స్ హైదరాబాద్ టాప్‌లో ఉంటుంది. క్లాసేన్ బ్యాట్ పడితే బంతి మైదానం అవతల పడాల్సిందే, భారీ షాట్లతో బౌలర్లకు హెడెక్ తెప్పించే హెడ్, అభిషేక్ శర్మ, మిడిల్ ఆర్డర్‌లో ఇరగదీసే ఇషాన్ కిషన్, నితీష్ రెడ్డి, కమిన్స్, ఈ సీజన్‌లో రెచ్చిపోతున్న యువకెరటం అనికేత్ వర్మ ఇలాంటి పటిష్ట బ్యాటింగ్ మిగతా ఏ జట్టులో లేదు. దీంతో ఐపిఎల్ 2025లో 'అబ్ కీ బార్... 300 పార్' (ఈసారి 300+ స్కోరు) ఖాయమని హైదరాబాద్ ఫ్యాన్స్ మాత్రమే కాదు దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రియులు భావించారు. సన్ రైజర్స్ ఆరంభం అదిరినా తర్వాత మ్యాచుల్లో ప్రదర్శనే ఆందోళన కలిగిస్తోంది. ఈ ఐపిఎల్‌ని 286 పరుగులతో ప్రారంభించింది సన్ రైజర్స్, దీంతో ఈసారి 300 పరుగుల రికార్డు ఈ టీంతోనే సాధ్యమని వాదనకు మరింత బలంపెరిగింది. అయితే ప్రస్తుతం హైదరాబాద్ టీం ఆటచూసి అందరూ అవాక్కవుతున్నారు. 300 కాదుకదా కనీసం 200 పరుగులు చేయడానికి ఆ టీం ఆపసోపాలు పడుతోంది. ఇలా మూడొందల స్కోరు చేస్తుందనుకున్న హైదరాబాద్ మూడుసార్లు మట్టికరిచింది. వచ్చాడు, కొట్టాడు, వెళ్లాడు యాటిట్యూడే సన్ రైజర్స్ కొంప ముంచుతోంది.

హిట్టింగ్ ఒక్కటి చాలు తమను గెలిపిస్తుందనే మైండ్‌సెట్‌ను సన్ రైజర్స్ మార్చుకోవాలి. సమయోచితంగా ఆడటం నేర్చుకోవాలి. ఇక ఎస్ఆర్‌హెచ్ ఓ ముగ్గురు నలుగురిపైనే ఆధార పడుతుంటుంది. మరీముఖ్యంగా ఓపెనర్ల హెడ్, అభిషేక్ శర్మ, మిడిల్ ఆర్డర్‌లో క్లాసేన్, కమిన్స్, నితీష్ కుమార్‌ల పైనే ఆ జట్టు ఆశలన్నీ. ఈ సీజన్‌లో ఇషాన్ కిషన్‌కూడా ఈ జాబితాలో చేరిపోయారు. వీరిలో ఎవరో ఒకరు బాగా ఆడితే చాలనుకుంటోంది ఎస్ఆర్‌హెచ్. కానీ అందరూ సమిష్టిగా ఆడితే విజయాలని, ఒకరిద్దరి వల్ల వచ్చే అరకొర విజయాలు తాత్కాలికమే తప్ప శాశ్వతం కాదనేది గుర్తెరగాలి. ఇక గతేడాది రికార్డులు కొల్లగొట్టిన ఓపెనర్లు ఈ ఏడాది ఆశించినస్థాయిలో ఆడటంలేదు. మొదటి మ్యాచ్‌లో బాగా ఆడారు కాబట్టే భారీస్కోరు సాధ్యమయ్యింది. కానీ తర్వాత వారు విఫలమవడంతో వరుస ఓటములు చవిచూస్తోంది. దీన్నిబట్టి ప్రత్యర్థులకు ఎస్ఆర్‌హెచ్ బలం ఓపెనర్లే అని అర్థమయ్యింది. అందువల్లే వారి వికెట్లు త్వరగా తీయడం ద్వారా జట్టును దెబ్బతీయవచ్చని తెలిసింది.

దీంతో ఓపెనర్లను టార్గెట్ చేసి హైదరాబాద్ టీంను మట్టికరిపిస్తున్నారు. ఇక వరల్డ్ క్లాస్ బౌలర్లు ఉన్నప్పటికీ సన్ రైజర్స్ బౌలింగ్ విభాగంలో ఇప్పటికీ బలహీనమే. టీమిండియా బౌలర్లు మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఆసిస్ బౌలర్లు పాట్ కమ్మిన్స్, ఆడమ్ జంపా వంటివారు ఉన్నా ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించేలా సత్తాచాటడం లేదు. అందువల్లే బౌలింగ్ కంటే ధనాధన్ బ్యాటింగ్ పైనే సన్ రైజర్స్ ఆధారపడుతోంది. ఈ తీరు మారకుంటే ఎస్ఆర్‌హెచ్ గెలవడం చాలా కష్టమనే చర్చ క్రికెట్ వర్గాల్లో సాగుతోంది.

## పాకిస్థాన్‌కు భారీ జరిమానా

### ఇప్పటికే వరుస ఓటములతో పరాభవం



**ఢిల్లీ:** వన్డే సిరీస్‌ను కోల్పోయిన బాధలో ఉన్న పాకిస్తాన్‌కు మరో భారీ షాక్ తగిలింది. పాకిస్తాన్ జట్టు ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో ఉంది. అయితే పాక్ జట్టుకు ఏదీ కలిసిరావడంలేదు. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను 41తో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆ తరువాత వన్డే సిరీస్‌లోనూ వరుసగా మ్యాచ్‌లు ఓడిపోతోంది. దీనికి సంబంధించి ఇప్పటికే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే పాక్ కోల్పోయింది. సిరీస్‌ను కోల్పోయిన బాధలో ఉన్న పాకిస్తాన్ ఐసిసి షాక్ తగిలింది. రెండో వన్డేలో పాకిస్తాన్ జట్టు స్లో ఓవర్‌రేటును కొనసాగించింది. నిర్ణీత సమయంలో ఓవర్ల కోటాను పూర్తి చేయనందుకు మ్యాచ్ రిఫరీ పాక్ జట్టుకు మ్యాచ్ ఫీజులో 5 శాతం ఫైన్ పడింది. పాకిస్తాన్ నిర్ణీత సమయానికి కన్నా ఓ ఓవర్ తక్కువగా వేసింది. పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ నేరాన్ని అంగీకరించాడు. శిక్షను అంగీకరించాడు. దీంతో అధికారిక విచారణ అవసరం లేదని ఐసిసి గురువారం ధృవీకరించింది.

## ఇంగ్లండ్‌కు వరుస షాక్‌లు

### టీమిండియాతో టెస్టు సిరీస్‌కు కష్టాలు



**న్యూఢిల్లీ:** నఇంగ్లండ్ జట్టుకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. టీమిండియాతో టెస్టు సిరీస్‌కు సన్నద్ధమవుతున్న ఇంగ్లీష్ జట్టును కష్టాలు వెంటాడుతున్నాయి. టీమిండియాతో స్వదేశంలో జరుగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ క్రికెట్ జట్టును గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే స్టార్ పేసర్ మార్క్ వుడ్, స్టోక్స్ సేవలకు దూరమైన ఇంగ్లండ్ తాజాగా మరో ఫాస్ట్ బౌలర్ ఈ జాబితాలో చేరాడు. ఓలీ స్టోన్ గాయం కారణంగా భారత్‌తో సిరీస్‌కు దూరం కానున్నాడు. ఈ విషయాన్ని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ధృవీకరించింది. స్టోన్ ఇంగ్లండ్ తరపున ఇప్పటి వరకూ ఐదు టెస్టులు ఆడాడు. గత వేసవిలో ఇంగ్లండ్ జట్టులో రెగ్యులర్‌గా స్టోన్ ఉన్నాడు. అయితే గత నెలలో అతడి కుడి మోకాలికి గాయమైంది. దీంతో రాబోయే 14 వారాల పాటు ఆటకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి తప్పడం లేదు. కానీ భారత్-ఇంగ్లండ్ మధ్య సిరీస్ అగస్టు 4తో ముగియనుంది. మరోవైపు కెప్టెన్ బెన్ స్టోక్స్ ఫిట్‌నెస్ కూడా ఇంగ్లండ్ జట్టును కలవరపెడుతోంది. స్టోక్స్ ప్రస్తుతం తొడకండరాల గాయంతో బాధపడుతున్నాడు. గత ఏడాది చివరిలో తన గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. దీంతో అతడు ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. ఈ పరిస్థితుల్లో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియాతో తలపడటంపై ఇంగ్లండ్ జట్టు కలవరపాటుకు గురవుతోంది.



## వరల్డ్ ర్యాంకింగ్స్‌లో.. 127కు దిగజారిన

# భారత్ ఫుట్‌బాల్ జట్టు

### ఫలితాల సాధనలో పురుషుల టీమ్ విఫలం

**న్యూఢిల్లీ:** భారత్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు పరిస్థితి నానాటికి దిగజారుతోంది. ఏడాది కాలంగా అంతర్జాతీయ స్థాయి మ్యాచ్‌ల్లో ఆశించిన ఫలితాలు సాధించడంలో భారత్ పరుషుల జట్టు విఫలమవుతోంది. ఈ నిరాశజనక ప్రదర్శన ప్రభావం ప్రపంచ ర్యాకింగ్స్‌లో భారత్ జట్టుపై చూపించింది. తాజాగా విడుదల చేసిన ప్రపంచ ఫుట్‌బాల్ ర్యాకింగింగ్స్‌లో భారత్ జట్టు 127వ స్థానానికి పడిపోయింది. క్రితం సారి భారత్ జట్టు 126వ స్థానంలో ఉంది. ఇటీవల షిల్లాంగ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన ఆసియా కప్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకుంది. తమ కంటే మెరుగైన స్థానంలో ఉన్న భారత్ జట్టుతో మ్యాచ్‌ను 0-0తో డ్రా చేసుకోవడం బంగ్లాదేశ్ జట్టుకు కలిసొచ్చింది. ర్యాంకింగ్స్‌లో బాంగ్లాదేశ్ రెండు స్థానాల పురోగతి సాధించి 183వ ర్యాంకులో నిలిచింది. అలాగే ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుత విశ్వవిజేత అర్జెంటీనా టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా, స్పెయిన్ ఒక స్థానం మెరుగుపరచుకుని 2వ ర్యాంక్‌కు చేరుకుంది. ఇక ఫ్రాన్ ఒక స్థానం పడిపోయి 2వ ర్యాంక్‌లో నిలిచింది. ఇప్పటికే 2026 ప్రంచ కప్ టోర్నీకి అర్హత సాధించిన ఆసియా దేశాలు జపాన్ 15వ స్థానంలో, ఇరాన్ 18వ స్థానంలో ఉన్నాయి. కాగా గత ఏడాది జూన్‌లో భారత్ స్టార్ ప్లేయర్ సునీల్ ఛెత్రి అంతర్జాతీయ ఫుట్‌బాల్ నుండి వీడ్కోలు తీసుకుంటున్నట్లు ప్రకటించాడు. ఫలితంగా సునీల్ జట్టుకు గుడ్ బై చెప్పిన తరువాత భారత్ ప్రదర్శన తీసికట్టుగా మారింది. దాంతో గత నెలలో సునీల్ రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుని మళ్లీ జాతీయ జట్టులోకి వచ్చాడు. బంగ్లాదేశ్ మ్యాచ్, అంతకు ముందు మాల్దీవులతో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత్ జట్టుకు సునీల్ నాయకత్వం వహించాడు. కొత్త కోచ్ మనోలో మార్క్వెజ్ వచ్చాక భారత్ జట్టు ఆడిన 13 మ్యాచ్‌ల్లో ఒక్క దాంట్లో మాత్రమే విజయం సాధించింది. భారత్ 1996లో తమ అత్యుత్తమ ర్యాంక్ 94ను సాధించింది. ఆ తర్వాత టీమిండియా తమ అత్యుత్తమ ర్యాంక్‌ను అధిగమించడంలో విఫలమవుతోంది.

## వరల్డ్ బాక్సింగ్ కప్..

# సెమీఫైనల్లోకి భారత్ బాక్సర్లు

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్-2025 భారత్ బాక్సర్లు దూసుకుపోతున్నారు. బ్రెజిల్‌లో జరిగిన వేర్వేరు బరువు విభాగాల్లో మనీష్ రాథోడ్, హితేష్, అభినాష్ జామ్వాల్ ప్రత్యర్థులను చిత్తు చేస్తూ ఆధిపత్య విజయాలతో సెమీఫైనల్లోకి చేరుకున్నారు. బ్రెజిల్ జరుగుతున్న ప్రపంచ బాక్సింగ్ కప్ పురుషుల 65 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ అభినాష్ జర్మనీకి చెందిన డేనిస్ బ్రిల్‌ను ఏకగ్రీవ నిర్ణయంతో అలవోక విజయాన్ని సొంతం చేసుకున్నాడు. అలాగే 70 కిలోల విభాగంలో మరో భారత్ బాక్సర్ హితేష్ ఇటలీకి చెందిన గాబ్రియెల్ గైడి రోంటానిని అదే స్కోరుతో ఓడించాడు. ఇక 55 కిలోల విభాగం ఆస్ట్రేలియాకు చెందిన పారిస్ ఒలింపియన్ యూసుఫ్ చోదియాపై భారత్ జాతీయ ఛాంపియన్ మనీష్ రాథోడ్ విజయం సాధించాడు. మూడు రౌండ్లలో ఈ ఇద్దరు బాక్సర్లు హోరా హోరీగా సాగిన ఈ పోటీలో ఉభయులూ సమాన పాయింట్లు సంపాదించారు. దీంతో ఇందులో చూపించిన ప్రతిభ ఆధారంగా ముగ్గురు న్యాయ నిర్ణేతలు మనీష్ గెలుపొందినట్లు ప్రకటించారు. సెమీ ఫైనల్‌లోలన రాథోడ్ కజకిస్తాన్‌కు చెందిన నూర్సుల్తాన్ అల్టిన్‌బెక్‌తోను, హితేష్ మకాన్ ట్రోర్‌తోను, జమ్వాల్ ఇటలీకి చెందిన జియాన్‌లుయిగి మలంగాతో తలపడనున్నారు.

# వాణిజ్యం

# ఇన్వెస్టర్లకు రూ.9.5 లక్షల కోట్లు లాస్

**ముంబై, ఏప్రిల్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి ప్రతికూల సంకేతాలతో భారీ నష్టాలను చవిచూశాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌ల కారణంగా వాణిజ్య యుద్ధ భయాలు గురువారం అమెరికా మార్కెట్లతో పాటు శుక్రవారం ఆసియా మార్కెట్లనూ కుదిపేశాయి. ముఖ్యంగా మెటల్, ఐటి, ఫార్మా స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లవెత్తాయి. దీంతో సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 23 వేల దిగువకు చేరింది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9.5 లక్షల కోట్లు క్షీణించి రూ.403 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు క్షీణించి 75,364.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 345.65 పాయింట్లు నష్టపోయి 22,904 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.22గా ఉంది. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, అదానీ పోర్ట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. వివిధ దేశాల నుంచి అమెరికా చేసుకునే దిగుమతులపై సుంకాలు విధించడం ద్వారా వాణిజ్య యుద్ధానికి తెరతీశారు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.



ఇప్పటికే కెనడా టారిఫ్‌లను ప్రకటించగా, చైనా, యూరోపియన్ యూనియన్ దేశాల ప్రతీకార సుంకాలకు సిద్ధమవుతున్నాయి. వాణిజ్య యుద్ధాలు ప్రపంచ ఆర్థికంగా ప్రభావం చూపుతాయని, దాని ప్రభావం భారత్‌పైనా ఉంటుందన్న ఆందోళనలు మన మార్కెట్‌లను పడేశాయి. ప్రతీకార సుంకాల మూలంగా అగ్రరాజ్యం మాంద్యంలోకి వెళుతుందన్న భయాలు నెలకొన్నాయి. ఫైనాన్షియల్, ఎఫ్ఎంసిజి షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్ 6శాతం, నిఫ్టీ ఫార్మా 4శాతంతో పాటు ఐటి, ఆటో, రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్అండ్‌టి, ఇన్ఫోసిస్, టాటా స్టీల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి.

## భారీగా పెరగనున్న ఐఫోన్ ధరలు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం దెబ్బకు ఆపిల్ సంస్థ విలవిల్లాడనుంది. ఐఫోన్ ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మోడల్‌ను బట్టి వీటి ధరలు 30-40శాతం వరకు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నా యి. ఐఫోన్లు చైనాలో తయారవుతాయి. దీంతో ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు వీటిపై పడతాయి. ఈ నేపథ్యంలో సంస్థ వీటిని భరించడమా, లేక వినియోగదారులపై మోపడమా అనేది యాపిల్ నిర్ణయించాల్సి ఉంది. చాలా మందికి అందుబాటులో ఉండే ఐఫోన్ 16 మోడల్ ధర 799 డాలర్లు అంటే రూ.68 వేలు. ఆపిల్ కనుక పన్నుల భారం వినియోగదారుల పైకి బదలాయిస్తే, ఇది 1,142 డాలర్లకు అంటే రూ.97వేలకు చేరవచ్చని అంచనా. ఇక ప్రీమియం మోడల్ ఐఫోన్ 16 ప్రోమ్యాక్స్ 2,300 డాలర్లకు అంటే రూ.2లక్షలకు చేరవచ్చు. గతంలో ఆపిల్ అదనపు పన్నులు తప్పించుకోనేందుకు ప్రత్యేక మినహాయింపులు పొందింది. కానీ ఈ సారి అనేవీ లభించేలా లేవు. అమెరికా వ్యాపారసంస్థలు చైనా నుంచి తమ ఫ్యాక్టరీలను తరలించేలా ఒత్తిడి పెంచేందుకు ట్రంప్ అదనపు పన్నులు విధించారు. ఇప్పటికే ఐఫోన్ల విక్రయాలు ప్రధాన మార్కెట్లలో అనుకున్న స్థాయిలో లేవు. దీనికి తోడు తాజా పన్నుల కారణంగా ధరలు పెరిగితే, వాటిపై మరింత ప్రతికూల ప్రభావం పడొచ్చు. దీంతో కస్టమర్లు ఇతర ఆప్షన్లపై దృష్టిపెట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆపిల్ ప్రధాన పోటీదారు శాంసంగ్ లబ్ధిపొందే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ఢంకా మోగించిన విషయం విదితమే. అమెరికాకు దిగుమతయ్యే ప్రతి వస్తువుపైనా కనిష్టంగా 10శాతం నుంచి గరిష్టంగా 49శాతం వరకు సుంకాలు విధించారు. మనదేశంపై 26శాతంతో విరుచుకుపడ్డారు. చైనాపై 34శాతం బాదేశారు. ఐరోపా దేశాలపై 20 శాతం విధించారు.




## ఫార్మా స్టాక్ డీలా

**ముంబై, ఏప్రిల్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగాయి. ఈ నేపథ్యంలో ఫార్మా స్టాక్స్ కూడా నష్టాల్లోకి జారుకున్నాయి. త్వరలో ఫార్మా ఉత్పత్తులపై సుంకాలు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతో నిఫీ ఫార్మా ఇండెక్స్ ఏకంగా 4.2శాతం పతనమైంది. ఇంట్రాడేలో 20,521.70 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై ఇప్పటికే సుంకాల్ని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ త్వరలో ఫార్మా ఉత్పత్తులు, సెమీ కండక్టర్లపై కూడా పన్ను విధిస్తానని వ్యాఖ్యానించారు. ఫార్మా ఒక ప్రత్యేక వర్గం అని పేర్కొన్న ట్రంప్ ఈ రంగంపై టారిఫ్ అంశం పరిశీలనలో ఉందని తెలిపారు. త్వరలో దీనిపై ప్రకటన వెలువడనుందని పేర్కొన్నారు. పరస్పర సుంకాల్లో ఫార్మాకు మినహాయింపు లభించిందన్నకారణంతో గురువారం ఔషధ రంగ స్టాక్స్ తాజా ప్రకటనతో కుదేలవుతున్నాయి. అరబిందోఫార్మా 6.25శాతం, ఐపిసిఎ లేబొరేటరీస్ 6.51శాతం, లూపిన్ 5.35శాతం, బయోకాన్ 5.05శాతం నష్టపోయాయి. సిప్లా, దివీస్ లేబొరేటరీస్, డాక్టర్‌రెడ్డీస్, సన్‌ఫార్మా షేర్లు దాదాపు 3శాతంమేర నష్టాల్లో ట్రేడయ్యాయి.



## బిలియనీర్లకు రూ.17 లక్షల కోట్ల నష్టం

**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల దెబ్బకు అంతర్జాతీయంగా అనేక ఎక్స్ఛేంజీ మార్కెట్లు కుదేలైన విషయం విదితమే. అటు అమెరికా మార్కెట్లు కూడా భారీగా పతనమయ్యాయి. ఈ ఎఫెక్ట్ బిలియనీర్లపైనా తీవ్రంగానే పడింది. ప్రపంచవ్యాప్తంగా 500 మంది కుబేరుల మొత్తం సంపద 208 బిలియన్ డాలర్లు కరిగిపోయింది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.17 లక్షల కోట్లకు పైమాటే. సంపన్నుల సంపద ఈ స్థాయిలో తరగడం గత దశాబ్ద కాలంలో ఇదే తొలిసారి. ట్రంప్‌నకు అత్యంత సన్నిహితుడైన ఎలాన్ మస్క్ ఆస్తి కూడా భారీగా తగ్గడం విశేషం. ఈ జాబితాలో అత్యధికంగా నష్టపోయింది మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్. ఆయన సంపద ఏకంగా 17.9 బిలియన్ డాలర్ల మేర ఆవిరైంది. జుకర్‌బర్గ్ మొత్తం సంపదలో ఈ నష్టం 9శాతానికి సమానం. ఇక అమెజాన్ షేర్లు 9శాతం మేర కుంగాయి. 2022 ఏప్రిల్ తర్వాత ఈ కంపెనీ షేర్లు ఇంత భారీగా తగ్గడం ఇదే తొలిసారి. దీంతో సంస్థ అధినేత జెఫ్ బెజోస్ వ్యక్తిగత నికర సంపద 15.9 బిలియన్ డాలర్లు తరిగి పోయింది. టెస్లా షేర్లు 5.5శాతం మేర తగ్గడంతో ఎలాన్ మస్క్ సంపద 11 బిలియన్ డాలర్లు మేర కరిగిపోయింది. డెల్ సిఇఒ మైఖేల్ డెల్ సంపద 9.53 బిలియన్ డాలర్లు, ఒరాకిల్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ల్యారీ ఎలిసన్ ఆస్తి 8.1 బిలియన్ డాలర్ల మేర తగ్గింది. ఎన్విడియా సిఇఒ జేసెన్ హువాంగ్‌కు 7.36 బిలియన్ డాలర్లు, గూగుల్ మాజీ సిఇఒ ల్యారీ పేజ్‌కు 4.79 బిలియన్ డాలర్లు, గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్‌కు 4.46 బిలియన్ డాలర్ల మేర నష్టం వాటి ల్లింది. ఫ్రాన్స్ సంపన్నుడు బెర్నార్డ్ ఆరాల్ట్ సంపద 6 బిలియన్ డాలర్లు తరిగిపోయిందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ సూచి వెల్లడించింది.



# బ్యాంకుల ఎఫ్‌డి రేట్లలో కోత

**ముంబై, ఏప్రిల్ 4:** గత కొన్ని నెలలుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీరేట్లను అందించిన బ్యాంకులు, ఇప్పుడు రేట్లు తగ్గించడం మొదలుపెట్టాయి. ప్రముఖ బ్యాంకులు ఇప్పటికే వడ్డీ రేట్లను సవరించాయి. ప్రైవేటు రంగ బ్యాంకింగ్ దిగ్గజంహెచ్‌డిఎఫ్‌సి సవరించిన వడ్డీరేట్లు అమల్లోకిరాగా, ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అమృత్ కలశ్ పేరిట అందిస్తున్న స్పెషల్ డిపా జిట్ స్కీమ్‌ను మార్చి 31తో నిలిపివేసింది. 2023 ఏప్రిల్‌లో 400 రోజుల కాలపరిమితితో ఈ డిపాజిట్ స్కీమ్‌ను అందిస్తున్న విషయం విదితమే. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ వచ్చే వారం భేటీ కాబోతోంది. 7వతేదీన ఈ భేటీ ప్రారంభమైన 9వ తేదీన నిర్ణయం వెలువడనుంది. రెండునెలల క్రితం జరిగిన ఎంపిసీ భేటీలో 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేట్లను తగ్గించిన ఆర్‌బిఐ, వృద్ధికి ఊతం ఇచ్చే ఉద్దేశంతో మరోమారు రెపో రేటును తగ్గించే అవకాశం ఉందనన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు రంగ బ్యాంకులైన హెచ్‌డిఎఫ్‌సి, ఎస్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింధ్, బంధన్ బ్యాంకులు ఎఫ్‌డి రేట్లను సవరించాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రెండు ఎంపిక చేసిన కాలవ్యవధులపై ఎఫ్‌డి రేట్లను తగ్గించింది. 35 నెలల కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డిపై 35 బేసిస్ పాయింట్లు, 55 నెలల ఎఫ్‌డిపై 40బేసిస్ పాయింట్లు మేర కోత పెట్టింది. ఇకపై ఈ రెండు కాల వ్యవధులపై రూ.3 కోట్లలోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్టంగా 7శాతం మాత్రమే వడ్డీ లభించనుంది. సీనియర్ సిటిజన్లకు 50బేసిస్ పాయింట్లు అదనం. 21 నెలల కాలవ్యవధిపై మాత్రం అత్యధికంగా 7.25 శాతం వడ్డీని అందిస్తోంది. ఎస్‌బ్యాంకు కూడా ఎంపిక చేసిన కాలవ్యవధులపై 0.25శాతం వడ్డీరేట్ల లో కోత పెట్టింది. 12 నుంచి 24 నెలల మధ్య ఇంతకుముందు 8శాతం వడ్డీని అందించగా, ఇకపై 7.75శాతం మాత్రమే ఆఫర్ చేయనుంది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు స్పెషల్ ఎఫ్‌డిలపై అందిస్తున్న వడ్డీరేట్లలో కోత పెట్టి వాటి గడువును ఈ యేడాది జూన్ 30 వరకు పొడిగించింది. సవరించినరేట్లు అమల్లోకి వచ్చాయి. 333, 555 రోజుల ఎఫ్‌డిలను నిలిపివేసింది. 444 రోజుల కాలవ్యవధిపై వడ్డీరేటును 7.30శాతం నుంచి 7.10శాతానికి, 777 రోజుల కాలవ్యవధిపై 0.75శాతం వడ్డీని తగ్గించి 6.50 శాతానికి, 999రోజుల కాలవ్యవధి డిపాజిట్లపై 30బేసిస్ పాయింట్లు కోతపెట్టి 6.35 శాతానికి పరిమితం చేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14